TELUGU

VOLUME FORTY ONE

# The Voice of Truth

# సత్యవాణి

## International


బైబిలును నీవు నమ్మవచ్చును .... పేజీ 33

ప్రత్యక్ష గుడారము .... పేజీ 53


పాపుల మిత్రుడు .... పేజీ 70

ద్రాక్షావల్లి - తీగలు .... పేజీ 95



వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

పోస్టుబాక్సు నెం.80, కాకినాడ-533001, తూ॥గో॥జిల్లా., ఆం.ప్ర



TELUGU

VOLUME FORTY ONE

# The Voice of Truth

# సత్యవాణి

## International


బైబిలును
నీవు నమ్మవచ్చును .... పేజీ 33

ప్రత్యక్ష గుడారము .... పేజీ 53

పాపుల మిత్రుడు .... పేజీ 70

ద్రాక్షావల్లి - తీగలు .... పేజీ 95



**వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్**

పోస్టుబాక్సు నెం.80, కాకినాడ-533001, తూ॥గో॥జిల్లా., ఆం.ప్ర



# Because Jesus Said So!

***Louis Rushmore***

## *Introduction*

**Jesus Christ has all authority everywhere, all of the timeperiod! End of story!** ***"And Jesus came and spoke to them, saying, 'All authority has been given to Me in heaven and on earth"*** (Matthew 28:18 NKJV). God the Father bestowed that authority on the Christ (Matthew 11:27; John 3:35), and He will retain that authority until the end of time when He returns it to the Father (1 Corinthians 15:24-28).

Jesus Christ delegated authority to His apostles (Matthew 16:19; 18:18; 2 Corinthians 13:10; Ephesians 3:3), and the Holy Spirit empowered them (Acts 2:1-4) and additional divinely inspired penmen (2 Peter 1:21). However, for the theme of this article, we will neither allude to them nor to the holy epistles they penned. People who cherish **red-letter editions of the New Testament** and revere the words of Jesus Christ over the rest of Scripture fail to realize that even the Word that our Lord conveyed to His disciples came from God the Father (John 17:8, 14:10; 17:14). Nevertheless, we will forego appealing to any but the words of Jesus Christ to accommodate persons having affection for red-letter New Testaments, as well as regarding the theme - **"Because Jesus Said So!"**

## Salvation

**Nothing on this earth is more important than the salvation of souls!** This material world and everything in it is temporary and will not endure eternally.

***But the day of the Lord will come as a thief in the night, in which the heavens will pass away with a great noise, and the***

***elements will melt with fervent heat; both the earth and the works that are in it will be burned up. Therefore, since all these things will be dissolved, what manner of persons ought you to be in holy conduct and godliness, looking for and hastening the coming of the day of God, because of which the heavens will be dissolved, being on fire, and the elements will melt with fervent heat? (2 Peter 3:10-12)***

Not even our earthly bodies will survive as they are once this material existence is no longer a reality.

***Now this I say, brethren, that flesh and blood cannot inherit the kingdom of God; nor does corruption inherit incorruption. Behold, I tell you a mystery: We shall not all sleep, but we shall all be changed-in a moment, in the twinkling of an eye, at the last trumpet. For the trumpet will sound, and the dead will be raised incorruptible, and we shall be changed. For this corruptible must put on incorruption, and this mortal must put on immortality. (1 Corinthians 15:50-53)***

Humans are dual beings- each possessing a body and a spirit. Though the tangible, material world around us appears to be the most important consideration, this world and even our bodies are temporary. Our spirits or souls within our bodies (James 2:26; Ecclesiastes 12:7), though, will endure and be fitted with immortal bodies, as we have seen already. Therefore, the preparation of one's soul - **salvation** - is much more important than obtaining possessions and worldly wealth.

Jesus spoke about activities that involve the saving or the salvation of souls. **Belief or faith in Him as the Son of God (Romans 1:4; 2 Corinthians 1:19) - the Savior (Titus 1:4; 1 John 4:14) is the natural, logical and essential beginning of the road to salvation.** ***"Therefore I said to you that you will die in your sins; for if you do not believe that I am He, you will die in your sins"***

(John 8:24). The source of that belief must be the Word of God rather than human creeds, etc. (Romans 10:17; Matthew 15:9).

Jesus, likewise, affirmed the necessity of **repentance** to be saved. ***"I tell you, no; but unless you repent you will all likewise perish"*** (Luke 13:3). In addition, Jesus stated the importance of **confessing** or acknowledging that He is the Christ and Savior. ***"Therefore whoever confesses Me before men, him I will also confess before My Father who is in heaven. But whoever denies Me before men, him I will also deny before My Father who is in heaven"*** (Matthew 10:32-33).

Mankind is not deterred on the road to salvation by hearing the Word of God, believing that Jesus of Nazareth is the Christ, the Son of God our Redeemer and Savior. Neither repentance, though a challenge for anyone, nor confessing before others one's confidence that Jesus is the Son of God prove to be significant obstacles on the road to salvation. **Baptism** - immersion in water for the remission of sins (Romans 6:3-5; Colossians 2:12) is the point at which most people conscious of their need for salvation balk. Nevertheless, **Jesus Christ clearly taught the relationship of baptism to salvation.** ***"He who believes and is baptized will be saved..."*** (Mark 16:16).

Why is **belief** that Jesus is the Son of God necessary? **Because Jesus said so!** Why is **repentance** of one's sins necessary? **Because Jesus said so!** Why is **confessing** or professing that Jesus is the Christ necessary? **Because Jesus said so!** Why is Christian **baptism** necessary? **Because Jesus said so! Period! End of story!**

## Christian Living

The fundamental component underlying Christian living is the home. Vital to the home is the honorable institution of marriage (Hebrews 13:41 populated with children (Genesis 1:28; 9:1; 1 Timothy 2:15). Without offspring, one's family line, specifically, will end, and generally

and more widespread, society will falter. Jesus spoke authoritatively about marriage and divorce. "***And I*** [Jesus] ***say to you, whoever divorces his wife, except for sexual immorality, and marries another, commits adultery; and whoever marries her who is divorced commits adultery"*** (Matthew 19:9). Jesus taught that, ideally, marriage is between one man and one woman for life and that there is only one or a single exception.

***And He answered and said to them, "Have you not read that He who made them at the beginning 'made them male and female,' and said, 'For this reason a man shall leave his father and mother and be joined to his wife, and the two shall become one flesh'? So then, they are no longer two but one flesh. Therefore what God has joined together, let not man separate." (Matthew 19:4-6)***

Why is marriage between one man and one woman? **Because Jesus said so!** Why is marriage intended to be permanent? **Because Jesus said so!** Why is there only one reason for divorce with permission to marry another eligible person? **Because Jesus said so! Period! End of story!**

## Because Jesus Said So!

Though the apostle Paul enumerated in several of his writings various sins that the children of God need to avoid (Romans 1:29-32; 1 Corinthians 6:9-10; Galatians 5:19-21; Ephesians 5:4-5; 1 Timothy 1:9- 10), Jesus Christ also listed the same sins and others. ***"But the cowardly, unbelieving, abominable, murderers, sexually immoral, sorcerers, idolaters, and all liars shall have their part in the lake which burns with fire and brimstone, which is the second death"*** (Revelation 21:8). Why are murderers and fornicators classified alike and traveling toward hell? **Because Jesus said so!** Why are idolaters and **"all liars"** grouped together and on the road to

hell? **Because Jesus said so!** Christian living requires its practitioners to ***"abstain from every form*** [kind, type, category] of evil" (1 Thessalonians 5:22) **because Jesus said so! Period! End of story!**

## Christian Service

True Christianity is not merely a membership without responsibilities (James 2:17). Jesus Christ declared the chief obligation of disciples of Christ is to preach and teach the Gospel to everyone everywhere. ***"And He said to them, 'Go into all the world and preach the gospel to every creature"*** (Mark 16:15; cf., Matthew 28:19-20; Luke 24:47; Acts 1:8). Why should each Christian share the Gospel with non-Christians? **Because Jesus said so!**

There are additional acts of service beyond sharing the Gospel that Jesus calls upon Christians to do. ***"Let your light so shine before men, that they may see your good works and glorify your Father in heaven"*** (Matthew 5:16). Why must Christians perform an array of good works? **Because Jesus said so!**

## Christian Worship

Jesus Christ expects His disciples to partake of the Lord's Supper (1 Corinthians 11:20) or Communion (1 Corinthians 10:16). ***"And when He had given thanks, He broke it and said, 'Take, eat; this is My body which is broken for you; do this in remembrance of Me.' In the same manner He also took the cup after supper, saying, 'This cup is the new covenant in My blood. This do, as often as you drink it, in remembrance of Me"*** (1 Corinthians 11:24-25; c.f., Luke 22:19-20). Furthermore, Jesus Christ fellowships with Christians during the Lord's Supper. ***"But I say to you, 1 will not drink of this fruit of the vine from now on until that day when 1 drink it new with you in My Father's kingdom*** [the ***"church,"*** Matthew 16:18-19]" (Matthew 26:29). Why does Christian worship include observance of the Lord's Supper? **Because Jesus said so!**

Another aspect of Christian worship is giving a freewill offering (1 Corinthians 16:1-2; 2 Corinthians 8:1- 4; 9:7). Jesus also taught about giving. "***...Remember the words of the Lord Jesus, that He said, 'It is more blessed to give than to receive"*** (Acts 20:35). Why does Christian worship include giving? **Because Jesus said so!**

Aside from the words of Jesus, the New Testament reveals that there are five activities of Christian worship, in no particular order. They are giving and the Lord's Supper, already noted, plus teaching or preaching (Acts 20:7), singing (Ephesians 5:19; Colossians 3:16) and prayer (1 Corinthians 14:15). However, our emphasis throughout this article pertains to what Jesus said.

## Conclusion

Jesus Christ informed His apostles that the third person of the Godhead - the Holy Spirit - would provide them with the very words they would preach - the Gospel of Christ (Romans 1:16). ***"But the Helper, the Holy Spirit, whom the Father will send in My name, He will teach you all things, and bring to your remembrance all things that I said to you"*** (John 14:26).

> ***However, when He, the Spirit of truth, has come, He will guide you into all truth: for He will not speak on His own authority, but whatever He hears He will speak; and He will tell you things to come. He will glorify Me, for He will take of what is Mine and declare it to you. All things that the Father has are Mine. Therefore I said that He will take of Mine and declare it to you***. (John 16:13-15)

The Gospel is the ***"Gospel of Christ"*** (Romans 1:16; 15:19, 29; 1 Corinthians 9:12, 18; 2 Corinthians 9:13; 10:14; Galatians 1:7; Philippians 1:27; 1 Thessalonians 3:2) - the good news belonging to or attributable to Jesus Christ. Hence, not only the words of Jesus Christ

- highlighted in red-letter editions of the New Testament - but all of the words in the New Testament are the product of divine inspiration attributable to the Godhead but verbally communicated to human penmen.

In like manner, the Old Testament is the result of inspired writers (2 Timothy 3:16-17; 2 Peter 1:20-21). In addition to the red-letter words of Jesus, all Scripture deserves to be viewed as coming from the same divine source. As such, then, and for a fuller understanding of God's will for and plan for mankind, we will resort to **all** of God's Word (Romans 15:4), though in this Christian Age, we are amenable to the New Testament portion of the Bible (Romans 7:6-7; 2 Corinthians 3:7-16; Ephesians 2:15; Colossians 2:14; Hebrews 8:8-13).

Why must faithful Christians abide in the teachings of the Gospel or the New Testament, beyond merely the words that Jesus personally spoke? **Because Jesus said so!** Why do Christians study the Old Testament in addition to the words of Jesus and the balance of the New Testament? **Because Jesus said so!**

Why is the best practice to implement the New Testament into one's life? **Because Jesus said so! Period! End of story!**



# Jesus is the Only Way!

***Jerry Bates***

Jesus made a very bold and politically incorrect statement in John 14:6. ***"...I am the way, the truth, and the life. No man comes to the Father, except through Me"*** (NKJV). Most people in the world do not accept the truthfulness of this statement. Unfortunately, most Christians do not believe it to be true either. I have read that 60-70% of those who claim to be Christians believe that there are at least a few other ways to get to God than through Jesus. Of course, that directly contradicts this statement by Jesus.

**Jesus said that He is the way.** Notice He did not say His teachings would lead one to God or that He shows us the way, but the He Himself **IS** the way. Of course, one cannot really separate His teachings from the person of Jesus. Jesus opened the way to God. ***"Therefore, brethren, having boldness to enter the holiest by the blood of Jesus, by a new and living way which He consecrated for us, through the veil, that is, His flesh"*** (Hebrews 10:19-20). Since the Way is a Person, we must have a personal relationship with Jesus, which comes by faith. We are in the Way when we love Him and keep His commandments. ***"He who has My commandments and keeps them, it is he who loves Me. And he who loves Me will be loved by My Father, and I will love him and manifest Myself to him"*** (John 14:21).

**Jesus said He is the truth.** Notice again, that He did not merely say He taught the truth but that He **IS** the truth. Truth is the only thing that can set us free from the bondage of sin (John 8:32). ***"And the Word became flesh and dwelt among us, and we beheld His glory, the glory as of the only begotten of the Father, full of grace and***

***truth. ... For the law was given through Moses, but grace and truth came through Jesus Christ"*** (John 1:14, 17).

**Jesus said He is the Life.** Common to all cultures is the desire to live a peaceful and a happy life. All cultures also look for an eternal life, something beyond this world. Jesus offers both. Jesus offers the abundant life here. ***"The thief does not come except to steal, and to kill, and to destroy. I have come that they may have life, and that they may have it more abundantly"*** (John 10:10). He also offers us an eternal life. John 1:4 declares that life is in Jesus. Shortly before raising Lazarus from the dead, Jesus announced, ***"...I am the resurrection and the life..."*** (John 11:25).

Most people consider this statement arrogant and self-righteous. I think the reason for this attitude is quite simple. They do not believe Jesus to be Who the Bible proclaims Him to be. When considering this statement, most want to compare Jesus to any other religious teacher. For example, if I or any other teacher would make a statement like that, everyone would say we were either arrogant or just plain wrong. Why is it no one else could make a statement like that? The answer is simple. Jesus is Divine, whereas anyone else is simply human. A man could not make a statement like that; however, Jesus certainly could and did. In actuality, if Jesus really is God, then that is the only statement Jesus could make.

**Jesus said He is the way.** How could any man find a way to a God no one has ever seen before? Only Jesus as God would know the way to God.

**Jesus said He is the truth.** God's Word is truth. No man can ever figure out the truth of God unless it is revealed to Him. Only Jesus as God knows the mind of God and could reveal the truth of God to man.

**Jesus said He is life.** Anyone who believes there is a God believes that only God can give life. Therefore, Jesus as God is the only One who can give life. Thus, when one believes Jesus to be God, as John declares Him to be, then the statement is not arrogant. Rather, it is the only logical conclusion to which one can arrive when one believes Jesus to be God. That is why most people cannot accept this statement. Most do not accept Jesus to be the Son of God.

However, while in one sense the statement is **exclusive**, it excludes any who do not believe in Jesus. On the other hand, it is also very **inclusive**. All people all over the world have equal access to God and salvation. There is no other area of life in which this is true. Housing in some areas is much more expensive than other areas. For example, in many places if one would want a beautiful view of a lake, ocean or mountains, the homes are very expensive - much more expensive than many, including myself, could afford. Therefore, it does not matter how much one might want a home like that, he is excluded. One might want to be a professional ball player. However, most people, including myself, do not have the physical talent necessary to do that. Therefore, regardless of how much a person might want it or work at it, he is excluded from such activity. One might want to do a certain job, but he is excluded due to lack of education or physical ability. Education itself is often limited or excluded from people due to lack of money, physical location, family problems or other things that prevent one from getting a good education. Many people are excluded from good medical care, again due to lack of money, ability to travel to the place the care is given or other factors. We can see that in virtually every area of life, one is excluded from where he can go or what he can do based on certain factors outside of his control.

However, such factors are not relevant to our salvation. **Salvation and access to God is free to everyone all over the world and**

**under the exact same conditions.** All one needs to do is come to faith in Christ and surrender his life in obedience to His Word. Everyone, regardless of his location, physical strength, physical ability or education, can come to Christ and be saved. This is why Christians can go all over the world - to affluent or developing countries - and preach the same Gospel, which same Gospel people can obey. This is the only area of life that is truly open to everyone with no restrictions or limitations. **Everyone can be saved in Christ!** ***"For you are all sons of God through faith in Christ Jesus. For as many of you as were baptized into Christ have put on Christ. There is neither Jew nor Greek [non-Jew], there is neither slave nor free, there is neither male nor female; for you are all one in Christ Jesus"*** (Galatians 3:26-28).



# PARADOXES OF CHRISTIANITY: DESPISED, YET HONORED

*Shane Fisher*

A paradox is defined as "a statement that seems self-contradictory or absurd, yet in fact expresses a possible truth" (www.dictionary. com). The Bible contains many paradoxes that unveil great truths. The paradox we want to examine is that a **faithful Christian is despised in the eyes of the world, yet honored in the sight of God.**

## HOW "DESPISED" AND "HONORED" ARE USED IN THE BIBLE

"Despised" means "to regard with contempt, distaste, disgust, or disdain." **The Bible affirms that people did despise certain other people.** The Persians thought Queen Vashti's decision would lead other women to despise their husbands (Esther 1:17). Children can despise their parents (Proverbs 23:22). People ultimately despise God (Malachi 1:6-7).

**The Bible affirms we can despise certain things.** Fools despise wisdom and instruction (Proverbs 1:7). The Bible teaches the Lord despises some things such as heartless worship (Amos 5:21).

**The Bible affirms we are not to despise some things.** The Lord does not despise the prayers of the righteous (Psalm 102:17) and a contrite and broken spirit (Psalm 51:17). Christians are not to despise the chastening of the Lord (Proverbs 3:11; Hebrews 12:5-6), God as our Master (Matthew 6:24), God's goodness that can lead to repentance (Romans 2:4), the church of God (1 Corinthians 11:22) and the young people of our congregations (1 Timothy 4:12).

"Honored" means to "highly regard." **The Bible affirms we are to honor certain things.** We are to honor persons such as our fathers and mothers (Exodus 20:12; Ephesians 6:1-4), widows (1 Timothy 5:3-16), elders (1 Timothy 5:17,18), other church members (Romans 12:10) and government officials (1 Peter 2:17).

Gracious women retain honor (Proverbs 11:16; 31:25). A woman who submits to her God-given role is one to whom honor is given (1 Peter 3:1-7). We are to honor our physical bodies by not using them as sinful instruments (1 Thessalonians 4:4). God honored human beings as the crown of His creation (Psalm 8:5). We can honor God with our giving (Proverbs 3:10). We are to honor Deity above all (1 Samuel 2:29-30; Psalm 104:1; Revelation 4:11). Those who honor the Son also honor the Father (John 5:23).

**The Bible affirms we are not to honor certain things.** The fool ought to not be honored (Proverbs 26:1).

## JESUS: THE DESPISED, YET HONORED

It was prophesied that Jesus would be despised. There are prophecies in the Old Testament showing He would fulfill this specific detail. He grew up in the despised town of Nazareth. He was despised at His crucifixion.

Psalm 22:6-8 states, ***"But I am a worm, and no man; A reproach of men, and despised by the people. All those who see Me ridicule Me; They shoot out the lip, they shake the head, saying, 'He trusted in the LORD, let Him rescue Him; Let Him deliver Him, since He delights in Him!"***

Isaiah 53:1-3 declares, ***"Who has believed our report? And to whom has the arm of the LORD been revealed? For He shall grow up before Him as a tender plant, And as a root out of dry ground. He has no form or comeliness; And when we see Him,***

***There is no beauty that we should desire Him. He is despised and rejected by men, A Man of sorrows and acquainted with grief. And we hid, as it were, our faces from Him; He was despised, and we did not esteem Him."***

**Jesus was despised for several reasons. (1)** Jesus was despised because He taught the truth in love (John 7:16). He taught the truth to the Samaritan woman who was living in fornication (John 4:16-18). He taught the truth to the rich young ruler about his covetousness (Mark 10:17-22)

**(2)** Jesus was despised because He always did what was right. He cleaned out the Temple of God that had been turned into a den of thieves (Luke 19:45-46).

**(3)** Jesus was despised because He did not tolerate the wickedness of people. He wanted a woman to not commit adultery again (John 8:1-11), Jesus called the Pharisees hypocrites because of the various sinful activities in which they were involved (Matthew 23).

**(4)** Jesus was despised because He always did what His Father wanted Him to do (John 6:38). Hebrews 2:6-8 (quoted from Psalm 8) states, ***"But one testified in a certain place, saying: 'What is man that You are mindful of him, Or the son of man that You take care of him? You have made him a little lower than the angels; You have crowned him with glory and honor, And set him over the works of Your hands. You have put all things in subjection under his feet. For in that He put all in subjection under him, He left nothing that is not put under him. But now we do not yet see all things put under him. But we see Jesus, who was made a little lower than the angels, for the suffering of death crowned with glory and honor, that He, by the grace of God, might taste death for everyone."***

**There are various reasons why Jesus ought to be honored.** Jesus had the heart of a servant, and He was the humblest of all men. Jesus became the Savior of all men, and the Father highly exalted Him because of what He accomplished - His death - which can bring about the forgiveness of sins (Philippians 2:5-11; Matthew 26:28).

## THE DESPISED, YET HONORED FOLLOWERS OF JESUS

Jesus gave certain prophecies that His followers would be despised (John 15:18-24, 17:13-19). **There are various reasons why Jesus' disciples would be despised. (1)** His followers are despised because they teach the truth in love just like He did (Ephesians 4:15). **(2)** Jesus' followers are despised because they are striving to do what is right and the world hates them for it (1 John 1:7.9 John 15:18,19). **(3)** Jesus' followers are despised because they do not tolerate the wicked behavior of the world just as He did not tolerate wickedness (1 Corinthians 5:1-13). **(4)** Jesus' followers are despised because they are constantly striving to do what their Father wants them to do, and the world hates them when the light exposes their wicked deeds (Matthew 5:10-12; John 3:19-21).

## CONCLUSION

Jesus said, ***"If anyone serves Me, let him follow Me; and where I am, there my servant will be also. If anyone serves Me, him My Father will honor"*** (John 12:26). Those who are made holy will be fit for God's eternal dwelling place (Hebrews 12:14). Christians have been sanctified by the blood of Jesus (1 Corinthians 6:9-11). It is because of God's mercy and grace that we are given this free gift (Romans 6:23). We can receive this gift through faith and obedience to God's conditions of pardon (Romans 10:17. Ephesians 2:4-9).

Luke 6:22-23, 26 states, ***"Blessed are you when men hate you, and when they exclude you, And revile you, and cast out your name as evil, for the Son of Man's sake. Rejoice in that day and leap for joy! For indeed your reward is great in heaven, For in like manner their fathers did to the prophets...Woe to you when all men speak well of you, For so did their fathers to the false prophets."*** Christians will be despised by the world, yet honored by God. The greatest honor one can receive is so much greater than a trophy, a scholarship or winning the Nobel Peace prize. **What more honor could one want or receive than to be highly regarded by the Greatest Being there is?** Do you want to be honored by God? Or, do you wish to be despised by God? God will take vengeance on the wicked on Judgment Day (2 Thessalonians 1:7-9). God will honor those who will honor His Word.



# Are Christians In All Churches?

***J.C. Choate***

We are told by some that there are Christians, children of God, in all of the churches. That is strange language because nowhere in Scripture do we read of such. In those pages, we read of **only one church**, the Lord's church (Matthew 16:18). Furthermore, the action that puts a person into one church does not put him into another church. For example, following the terms of entrance into the Lord's church does not put one into a denominational church. Neither do the terms of entrance into a denominational church, if followed, put one into Christ's church. In addition, what makes one a member of one denomination will not make him a member of another denominational church. Whoever heard of a person joining a Baptist church and ending up in a Methodist church? Each church has its own conditions for membership.

The only way a member of the Lord's church would become a part of a denomination would be for him to become **unfaithful** and **join** that church. Even then, very few of those denominations would accept a member of the church into their fellowship without requiring that he meet the terms or conditions for membership.

Whoever heard of a person thinking he was joining one business for work and ending up working for another business? Whoever heard of one complying with the terms of entrance into one college and ending up being accepted by another college for his school work? Whoever heard of planting one seed and seeing that seed produce a different kind of seed? **Whoever heard of one joining a denominational church and accidently ending up being a member of Christ's church?**

Christ said, ***"It is written in the prophets, and they shall be all taught of God. Every man therefore that hath heard, and hath learned the Father, cometh unto me"*** (John 6:45). How can one know what to do to be saved and to be a member of the Lord's

church unless he is properly taught of God, taught those things he must do to become a child of God? Paul said that faith comes by hearing and hearing by the Word of God (Romans 10:17). Christ said that the Truth makes us free (John 8:32). Again, the Lord declared that when one believes and is baptized, he is saved (Mark 16:16), and when one is saved, the Lord will add him to His church (Acts 2:47), not to some other organization created by men.

Christ said, ***"Except a man be born of water and of the Spirit, he cannot enter into the kingdom of God"*** (John 3:5). The water here refers to baptism, being buried in water, and coming forth from the water, which makes the birth possible. The kingdom, here, is the church. If we go to Romans 6, Galatians 3:26-27 and 2 Corinthians 5:17, we are again told that when one is buried in the waters of baptism, his sins are washed away and he enters Christ, becoming a child of God. He is then a new creature in Christ. Acts 2:47 tells us that when one is saved, the Lord adds him to His church. Now, for all of this to happen, one must be taught, studying God's Word so that he can know the Truth. In response, he can comply with it and be what the Lord would have him to be.

Reading through the Book of Acts, we find the Gospel being constantly taught and, as a result, the hearers obeyed the Lord and were added to the church. To what else was there to be added since there was only one church in the first century? It was centuries later that the multitudes of denominational churches were started by men!

In addition, it is a dangerous thing to tell anyone that he is saved when he is a member of a denominational church, or to assure him that his "baptism" into that church is acceptable for becoming a Christian, and he doesn't have to be "baptized again." How could that person conclude that the Lord saved him when he ended up in a denominational church? If he has finally learned the truth and recognizes the importance of the church of the Bible, let him comply with the conditions of pardon so he can know that he has obeyed the Lord to be saved and to be added to the church, the bride of Christ that wears His name - the church of Christ.

## విషయ సూచిక

**దేవుని గ్రంథము :**


| | |
|---|---|
| బైబిలు గ్రంథము యెటువంటిది? | 22 |
| బైబిలు యొక్క సారాంశము | 26 |
| బైబిలును నిజముగా నీవు నమ్మవచ్చును | 33 |
| నిబంధన | 40 |


**దేవుడు దేవుని వాక్యము :**


| | |
|---|---|
| దేవుడు తానే బయలుపరచుకొనెను | 44 |
| వినయము నుండి పరిశుద్ధత | 45 |
| పరలోకమందున్న దేవుడు | 49 |
| ప్రత్యక్షపు గుడారము | 53 |
| దేవుని వాక్యము | 59 |
| మనము దేవుని కంటే జ్ఞానులమా? | 62 |
| మనము దేవుని ప్రేమించుచున్నామా? | 64 |


**క్రైస్తవ జీవితము :**


| | |
|---|---|
| విశ్వాసము | 66 |
| పాపుల మిత్రుడు | 70 |
| పరలోక సహాయము కొరకు ఆవేదనపడు | 73 |
| పరిశుద్ధమైన సంగతులు | 75 |
| అన్ని సంగతులు | 78 |
| క్రైస్తవుని మొదటి ప్రేమ | 81 |
| నిరీక్షణ | 83 |

**సంఘము :**

సంఘము అంత ప్రాముఖ్యమా? 86

దాని ఖరీదెంత? 88

నమ్మకమైన క్రైస్తవుడు ఫలములు ఫలించును. 90

**ప్రత్యేకాంశములు :**

యోబు గ్రంథము నుండి పాఠములు 92

ద్రాక్షావల్లి మరియు తీగలు 95

**Editorials :**

Because Jesus said so

Jesus is the only way


Paradoxes of Christianity

Are Christians in all Churches?

# 1. బైబిలు గ్రంథము యెటువంటిది?

## (What is the Bible Like?)

*Joshua Gootam*




“దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమైయున్నది” యని బైబిలు గ్రంథములో 2తిమోతి 3:16,17లో వ్రాయబడియున్నది.

బైబిలు గ్రంథమును గూర్చి ఈనాడు వినని వారెవరును లేరు. ‘బిబ్లొస్’ అను గ్రీకు పదము నుండి బైబిలు అను పదము ఉద్భవించినది. బిబ్లొస్ అనగా గ్రంథము అని అర్థము. అది యెహోవా దేవుడు మానవునికిచ్చిన బయల్పాటు గనుక అది పరిశుద్ధ గ్రంథమని పిలువబడుచున్నది.

బైబిలులోనే అది వివిధ నామములతో సంబోధింపబడినది. అది దేవుని వాక్యమని హెబ్రీ 4:11,12లోను, ఎఫెసీ 6:17లోను పిలువబడినది. అది గ్రంథము లేక గంధపు చుట్ట యని హెబ్రీ 10:7లో పిలువబడినది. లేఖనములు అని యోహాను 5:39 లోను, 2తిమోతి 3:16లోను పిలువబడినది. దేవోక్తులు అని రోమా 3:2లోను, 1పేతురు 4:11లోను చెప్పబడినది. అది జీవ వాక్యము అని అపో.కా. 7:38లో చెప్పబడినది.

దేవుని వాక్యము మానవుని జీవితంలో ఎట్లు ఉపయోగపడునో మానవులు గ్రహించుట కొరకు బైబిలులో అది వివిధ నామములతో వర్ణించబడినది. అది వెలుగువంటిది, దీపము వంటిది; అది అద్దము వంటిది; అగ్ని వంటిది. మరియు ఒక సుత్తి వంటిది, ఒక ఖడ్గము వంటిది, అది విత్తనము వంటిదియని మొదలగు పదములతో అది వర్ణింపబడినది. ఆయా వర్ణనలను ఇప్పుడు కొంచెము ఆలోచింతము.

దేవుని వాక్యము దీపమువంటిది, మరియు వెలుగువంటిది: "నీ వాక్యము నా పాదములకు దీపమును, నా త్రోవకు వెలుగైయున్నది" యని దావీదు మహారాజు పలికెను (కీర్తన 119:105). దేవుని "ఆజ్ఞ దీపము గాను, ఉపదేశము వెలుగుగాను ఉండును" అని సామెతలు 6:23లో వ్రాయబడియున్నది. అజ్ఞానము చీకటిని కలిగించును, పాపము చీకటిని కలిగించును. పాపియైన మానవుడు అంధకార శక్తులలో మునిగిపోయియున్నాడు. ఈ లోకము తన ఆత్మీయ వెలుగును తానే పొందలేదు. "మరియు ఇంతకంటె స్థిరమైన ప్రవచన వాక్యము మనకున్నది. తెల్లవారి వేకువచుక్క మీ హృదయములలో ఉదయించు వరకు ఆ వాక్యము చీకటిగల చోటున వెలుగిచ్చు దీపమైనట్టున్నది. దానియందు లక్ష్యముంచిన మీకు మేలు" (2పేతురు 1:19).

దేవుని వాక్యము అద్దము వంటిది. మానవుడు తన ఆత్మ యొక్క స్వరూపమును చూచుకొని సవరించుకొనునట్లు దేవుని వాక్యము అద్దము వంటిది. "ఎవడైనను వాక్యమును వినువాడైయుండి దాని ప్రకారము ప్రవర్తింపనివాడైతే, వాడు అద్దములో తన సహజ ముఖమును చూచుకొను మనుష్యుని పోలియున్నాడు. వాడు తన్ను చూచుకొని అవతలికి పోయి తానెట్టివాడో వెంటనే మరచిపోవును గదా. అయితే స్వాతంత్ర్యము నిచ్చు సంపూర్ణ నియమములో తేరి చూచి నిలకడగా ఉండువాడెవడో వాడు విని మరచువాడు గాక క్రియను చేయువాడైయుండి తన క్రియలో ధన్యుడగును" (యాకోబు 1:23-25). మానవుని నిజస్థితిని మానవునికి బయలుపరచునట్టి అద్దము బైబిలు. బైబిలును ప్రార్థనాపూర్వకముగాను భయభక్తులతోను చదివిన యెడల

నీ సహజ ముఖమును అద్దము ఎంత తేటగా నీకు చూపించునో అంత తేటగా నీ ఆత్మీయ స్వరూపమును అది నీకు చూపించును.

అగ్ని పవిత్రపరచు గుణము గలది. దేవుని వాక్యము అగ్ని వంటిది. ఈ వాక్యమునకు మనము లోబడిన యెడల మన ఆత్మలు పవిత్రపరచబడును. "మీరు సత్యమునకు విధేయులగుట చేత మీ మనస్సులను పవిత్ర పరచుకొనినవారై యుండి, యొకని నొకడు హృదయపూర్వకముగాను మిక్కటముగాను ప్రేమించుడి" యని 1పేతురు 1:22లో వ్రాయబడియున్నది. అగ్ని పవిత్రపరచునట్టిదియే గాక అది శక్తినిచ్చే గుణము గలది. ఒకడు దేవుని వాక్యముతో నింపబడి యున్నప్పుడు అది అగ్నివలె అతనిలో పనిచేయును. అందువలన అతడు ఊరకయుండలేడు; అతడా వాక్యమును బోధించును. "నా గుండె నాలో మండుచుండెను. నేను ధ్యానించుచుండగా మంట పుట్టెను. అప్పుడు నేను ఈ మాట నోరార పలికితిని" అని దావీదు చెప్పెను (కీర్తన 39:3). ప్రవక్తయైన యిర్మీయా యిట్లనెను. "ఆయన పేరు నేనెత్తను, ఆయన నామమును బట్టి ప్రకటింపను అని నేననుకొంటినా? అది నా హృదయములో అగ్నివలె మండుచు నా యెముకలలోనే మూయబడియున్నట్లున్నది; నేను ఓర్చి యోర్చి విసిగియున్నాను. చెప్పక మానలేను" (యిర్మీయా 20:9). మనమందరము దేవుని వాక్యముతో నింపబడియున్నప్పుడు సరిపడినంత మంది బోధకులు లేరనెడి మాట ఎన్నడు మనకు వినపడదు. మనుష్యుడు తన హృదయములో యున్న దేవుని వాక్యమును చెప్పకయుండలేడు. యెరూషలేములోని మొదటి క్రీస్తు సంఘమునకు గొప్ప హింస కలుగగా శిష్యులు అటు యిటు చెదరి పోయిరి. అయితే చెదరి పోయిన వారేమి చేసిరి? "చెదరిపోయిన వారు సువార్త వాక్యమును ప్రకటించుచు సంచారము చేసిరి" అని వ్రాయబడియున్నది (అపో.కా. 8:1). ఆ మొదటి క్రైస్తవులు దేవుని వాక్యముతోను, అపోస్తలుల బోధతోను నిండియున్నందున వారెక్కడికి వెళ్ళినను క్రీస్తును గూర్చిన సువార్తను ప్రకటించుచు యుండేవారు. మీరు క్రీస్తు సువార్తను బోధింపరాదని ఆనాటి కాలపు పెద్దలు, అధికారులు పేతురు యోహానులకు ఖండితముగా చెబితే వారు "దేవుని మాట వినుట కంటె మీ మాట వినుట దేవుని దృష్టికి న్యాయమా? మీరే చెప్పుడి; మేము కన్నవాటిని విన్న వాటిని చెప్పక యుండలేమని వారికి ఉత్తరమిచ్చిరి" (అపో.కా. 4:17-20).

మనుష్యుని హృదయము పాపము వలన కరడు కట్టి బండవలె తయారగును. అయితే ఎంత బండ హృదయమునైనను బద్దలు గొట్టగల శక్తి దేవుని వాక్యములో యున్నది. అందువలన అది సుత్తి వంటిది యని చెప్పబడినది, "నా మాట అగ్నివంటిది

కాదా? బండను బద్దలు చేయు సుత్తివంటిది కాదా? ఇదే యెహోవా వాక్కు" అని యిర్మీయా 23:29లో చెప్పబడియున్నది. మానవుని హృదయము ఎంత ఎదురాడు స్వభావము కలదియైనను, ఎంత ఘోరమైన స్థితిలో యున్నను దానిని బద్దలు చేయు శక్తి దేవుని వాక్యములోయున్నది.

దేవుని వాక్యము ఖడ్గమువంటిది. ఖడ్గము యుద్ధమునకు గురుతు. క్రైస్తవులు సైనికులు, వారు దేవుని సైనికులు మరియు వారి యుద్ధాయుధము దేవుని యొక్క వాక్యము. అది ఆత్మ ఖడ్గమని చెప్పబడియున్నది (ఎఫెసి 6:18). అపవాది శక్తులతో మనము పోరాడునప్పుడు ఆత్మ ఖడ్గమగు దేవుని వాక్యమును మనము ధరించుకొన వలెను. దేవుని వాక్యము రెండంచులుగల యెటువంటి ఖడ్గము కంటెను వాడియైనది. "దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్ళను మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది" (హెబ్రీ4:12).

దేవుని వాక్యము విత్తనము వంటిది. (లూకా 8:11). మానవుని హృదయము పొలము వంటిది. దీనిలోనికి దేవుని రాజ్యపు విత్తనమగు వాక్యము విత్తబడుచున్నది. విత్తనములు విత్తబడకుండా జీవము ఎట్లు మొలకెత్తదో అట్లే దేవుని వాక్యము విత్తబడకుండా మానవుని ఆత్మీయ జీవము ఉద్భవించదు. అందువలననే మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి యని యేసుక్రీస్తు తన శిష్యులకు ఆజ్ఞాపించెను.

మనము జీవమును కలిగియుండుటకును, సమృద్ధిగా కలిగియుండుటకును క్రీస్తు ఈ లోకమునకు వచ్చెను. ఆయన ఆదియందు వాక్యమైన దేవుడై యుండెను. మనలను పాపము నుండి విమోచించునట్లు ఆ వాక్యము శరీరాన్ని ధరించుకొని క్రీస్తువలె మన మధ్య నివసించెను. ఇప్పుడు యేసుక్రీస్తుని నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింప బడును. నమ్మనివానికి శిక్ష విధింపబడును (మార్కు 16:16).


నీవు దేవుని వాక్యమునకు లోబడితివా?

*– జాషువా గూటం*

# ౨. బైబిల్ యొక్క సారాంశము

## (The Gist of the Bible)

*Ronnie Gootam*



బైబిల్ దేవుని యొక్క వాక్యమైవున్నది. పరిశుద్ధ గ్రంథమై వున్నది. మన తెలుగు భాషలో బైబిల్ సాధారణంగా పాత నిబంధనలో 787 పేజీలు, క్రొత్త నిబంధనలో 242 పేజీలు కలవు. అన్నియును దేవుని మాటలే, అన్నియును దేవుని వాక్యములే. దేవుని వాక్యము యొక్క సారాంశము ఏమిటి?

**1. మానవుడు దేవుని సృష్టి అయ్యి వున్నాడు :**

ఆది.కా. 1:1లో చూచినట్లయితే "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" అని చెప్పబడి వున్నది. అలాగే, ఆది.కా. 2:7లో "దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను" అని మనకు కనబడతాయి. ఈ రెండు వచనాలలో దేవుడు

మానవుని చేసిన పద్ధతి తెలియబడుతుంది. అటువలెనే రెండో సంగతి బైబిలును పరిశీలించి తెలుసుకుందాము. అది ఏమిటి అనగా?

**2. మానవుడు చేసిన పాపము, దాని వలన వచ్చిన అనుగ్రహము, దేవుని ఉగ్రత, మానవుని శాపము:**

**ఎ. మానవుడు చేసిన పాపము :**

మనము ఆది 3:6లో మానవుడు చేసిన పాపము మనకు తెలియబడతాది. "స్త్రీ ఆ వృక్షము ఆహారమునకు మంచిదియు, కన్నులకు అందమైనదియు, వివేకమిచ్చు రమ్యమైనదియునై యుండుట చూచినప్పుడు ఆమె దాని ఫలములలో కొన్ని తీసికొని తిని తనతో పాటు తన భర్తకును ఇచ్చెను. అతడు కూడా తినెను".

**బి. దేవుని అనుగ్రహము :**

మానవుడు చేసిన పాపమునకు దేవునికి ఆగ్రహము కలిగి, పాపమునకు కారణం అయిన సర్పమును సాతానును శపించినట్టు మనము చూడవచ్చును. ఆది. 3:14-15 వచనాలలో "అందుకు దేవుడైన యెహోవా సర్పముతో నీవు దీని చేసినందున పశువులన్నిటిలోను భూజంతువులన్నిటిలోను నీవు శపించ బడినదానవై నీ కడుపుతో ప్రాకుచు నీవు బ్రతుకుదినములన్నియు మన్నుతిందువు మరియు నీకును స్త్రీకిని నీ సంతానమునకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను. అది నిన్ను తలమీద కొట్టును; నీవు దానిని మడిమె మీద కొట్టుదువని చెప్పెను". ఈ రెండు వచనాలను పరిశీలించినట్లయితే దేవుడు మానవుని ఎంతగా ప్రేమించెనో తెలుస్తుంది. దేవుడు మానవుని శపించక ముందు రక్షకుని వాగ్దానము చేసియున్నారు.

**సి. దేవుని ఉగ్రత :**

తదుపరి దేవుడు ఆదాము హవ్వలకిచ్చిన శాపము మనకు కనబడుతుంది. ఆది. 3:16-19 "ఆయన స్త్రీతో నీ ప్రయాసమును నీ గర్భవేదనను నేను మిక్కిలి హెచ్చించెదను; వేదనతో పిల్లలను కందువు; నీ భర్త యెడల నీకు వాంఛ కలుగును; అతడు నిన్ను ఏలునని చెప్పెను. ఆయన ఆదాముతో నీవు నీ భార్య మాట విని తినవద్దని నేను నీకాజ్ఞాపించిన వృక్ష ఫలములు తింటివి గనుక నీ నిమిత్తము నేల శపింపబడి యున్నది. ప్రయాసముతోనే నీవు బ్రతుకు దినములన్నియు దాని పంట తిందువు అది ముండ్ల తుప్పలను గచ్చపొదలను నీకు మొలిపించును. పొలములోని పంట తిందువు. నీవు మన్నే గనుక తిరిగి మన్నైపోదువని చెప్పెను".

**3. మానవాళి కొరకు రక్షకుడు పుట్టెను, ఇహలోకములో జీవించెను, మరణించెను, తిరిగి లేపబడెను :**

దేవుడు ఆదికాండములో చేసినటువంటి వాగ్దానమును పాతనిబంధనలో ఎన్నో ప్రవచనాలు ఇచ్చియున్నాడు. ముఖ్యముగా మనము బైబిల్‌లోని వాక్యములను చదువుకుంటే, రక్షకుడు పుట్టబోతున్న ప్రదేశము గురించి చేసిన ప్రవచనము చదువుకోవచ్చును. మీకా 5:2 వచనములో ఇలా చెప్పుతున్నాడు. దేవుడు, "బేత్లెహేము ఎఫ్రాతా, యూదావారి కుటుంబములలో నీవు స్వల్పగ్రామమైనను నాకొరకు ఇశ్రాయేలీయులను ఏలబోవువాడు నీలోనుండి వచ్చును; పురాతన కాలము మొదలుకొని శాశ్వతకాలము ఆయన ప్రత్యక్షమగుచుండెను".

అటులనే మనము బైబిల్‌లో ఇంకా రక్షకుని గుర్తించడానికి చేసిన ప్రవచనములు చూసినప్పుడు దేవుడు ప్రవక్తయైన యెషయాకు తెలియజేసిన ప్రవచనములలో కొన్ని తెలియబడతాయి. యెషయా 35:4-8లో "తత్తరిల్లు హృదయములతో ఇట్లనుడి, భయపడక ధైర్యముగా ఉండుడి, ప్రతిదండన చేయుటకై మీ దేవుడు వచ్చుచున్నాడు. ప్రతిదండనను దేవుడు చేయదగిన ప్రతీకారమును ఆయన చేయును. ఆయన వచ్చి తానే మిమ్మును రక్షించును. గ్రుడ్డివారి కన్నులు తెరవబడును చెవిటివారి చెవులు విప్పబడును, కుంటివాడు దుప్పివలె గంతులు వేయును. మూగవాని నాలుక పాడును. అరణ్యములో నీళ్లు ఉబుకును అడవిలో కాలువలు పారును ఎండమావులు మడుగులగును ఎండిన భూమిలో నీటిబుగ్గలు పుట్టును నక్కలు పండుకొనిన వాటి ఉనికిపట్టులో జమ్మును తుంగ గడ్డియు మేతయు పుట్టును. అక్కడ దారిగా నున్న రాజ మార్గము ఏర్పడును అది పరిశుద్ధ మార్గమనబడును. అది అపవిత్రులు పోకూడని మార్గము. అది మార్గమున పోవువారికి ఏర్పరచబడును. మూఢులైనను దానిలో నడుచుచు త్రోవను తప్పక యుందురు".

**ఎ. రక్షకుని జననం :**

మత్తయి వ్రాసిన సువార్తలో దావీదు వంశావళిలో వున్న మరియకు యేసు క్రీస్తు జన్మించాడు అని తెలుస్తుంది. ఇంకా మనము మత్తయి 2:1లో మనకు యేసు క్రీస్తు పుట్టిన ప్రదేశము బేత్లెహేము అని మనకు ఋజువు తెలుస్తుంది. ఆ వచనము మీకా 5:2లో చెప్పబడిన ప్రవచనం యొక్క ప్రతిఫలం అని తెలుసు కొనవచ్చును.

**బి. రక్షకుని జీవనం :**

అలా జన్మించిన యేసు పెరిగి పెద్దవాడాయెను. లూకా 2:52 "యేసు జ్ఞానమందును, వయస్సునందును, దేవుని దయయందును, మనుష్యుల దయయందును వర్ధిల్లు చుండెను. యేసు ఎన్నో అద్భుతాలు చేసెను. యోహాను 21:25, "యేసు చేసిన కార్యములు ఇంకను అనేకములు కలవు. వాటిలో ప్రతిదానిని వివరించి వ్రాసిన యెడల అట్లు వ్రాయబడిన గ్రంథములకు భూలోకమైనను చాలదని నాకు తోచుచున్నది". అపోస్తలుడైన పేతురు అపో.కా. 2:23లో చెప్పిన సంగతులు చూడవచ్చును. "ఇశ్రాయేలీయువారలారా, యీ మాటలు వినుడి, దేవుడు నజరేయుడగు యేసుచేత అద్భుతములను మహత్కార్యములను సూచక క్రియలను మీ మధ్యను చేయించి, ఆయనను తనవలన మెప్పుపొందినవానిగా మీకు కనబరచెను. ఇది మీరే యెరుగుదురు".

**సి. రక్షకుని మరణం :**

అలా జన్మించిన యేసుక్రీస్తు సిలువ మరణము పొందెను. అది మనకు అపో.కా. 2:23లో చూస్తే తెలుసుకొనవచ్చును. "దేవుడు నిశ్చయించిన సంకల్పమును ఆయన భవిష్యత్ జ్ఞానమును అనుసరించి అప్పగింపబడిన యీయనను మీరు దుష్టుల చేత సిలువ వేయించి చంపితిరి".

**డి. రక్షకుని పునరుత్థానము :**

అలా జీవించి, మరణించిన యేసు దైవ సంకల్పం చొప్పున తిరిగి లేపబడెను. అపో.కా. 2:24 "మరణము యేసు దైవ సంకల్పము చొప్పున తిరిగి లేపబడెను. అపో.కా. 2:24 "మరణము ఆయనను బంధించి యుంచుట అసాధ్యము గనుక దేవుడు మరణవేదనలు తొలగించి ఆయనను లేపెను".

**4. రక్షణ మార్గము, దేవుని సంఘము ఏర్పాటు :**

యెషయా 35:8లో దేవుడు, ఇలా చెప్తున్నారు, "అక్కడ దారిగా నున్న రాజమార్గము ఏర్పడును. అది పరిశుద్ధ మార్గమనబడును. అది అపవిత్రులు పోకూడని మార్గము. అది మార్గమున పోవువారికి ఏర్పరచబడును, మూఢులైనను దానిలో నడుచుచు త్రోవను తప్పక యుందురు". ఈ వచనము బట్టి మనకు మానవుల రక్షణ కొరకు దేవుడు చేసిన నిత్య సంకల్పము తెలియబడుతుంది. దానిని బైబిల్ మాటలలో "పరి

శుద్ధుల మార్గము" అనబడును. దానినే మనము రక్షణ మార్గము అని ప్రకటించుచూ వుంటాము. అది అయిదు సంగతులతో కూడినట్టిది.

**ఎ. సత్య సువార్త వినుట :**

రోమా 10:17లో అపోస్తలుడైన పౌలు ఇలా చెప్పియున్నాడు, "కాగా వినుట వలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాట వలన కలుగును". ఇది మనుష్యుల రక్షణ మార్గములో మొదటి మెట్టు అయ్యివున్నది.

**బి. వాక్యమును విశ్వసించుట :**

అలా వినిన దేవుని మాటలను విశ్వసించుట వలన రక్షణ మార్గములో రెండవ మెట్టు చేరుకోగలము. హెబ్రీ 11:6లో ఇలా చెప్పబడెను. "విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా".

**సి. మారుమనస్సు పొందుట :**

సత్యవాక్యమును విని దానిని విశ్వసించి మారుమనస్సు పొందవలెను. లూకా 13:3లో "మీరు మారుమనస్సు పొందని యెడల మీరందరును అలాగే నశింతురు" అని చెప్పబడివున్నది. ఇది మూడవ మెట్టు అయ్యివున్నది.

**డి. నోటితో ఒప్పుకొనుట :**

రోమా 10:10 వచనములో అపోస్తలుడైన పౌలు రోమా సంఘస్థులకు రాస్తూ ఈ విధముగా చెప్పియున్నాడు. "ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ నాలుగవ మెట్టు తెలియబడుతుంది.

**ఇ. బాప్తిస్మము పొందుట – క్రీస్తు సంఘములో చేరుట :**

మార్కు 16:16లో "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనివానికి శిక్ష విధింపబడును". ఈ వచనము నుంచి మనకు బాప్తిస్మము యొక్క ఆవశ్యకత తెలియబడతాది. అటులనే మనము అపో.కా. 2:37–38లో చూసినప్పుడు, "వారు ఈ మాట విని హృదయములో నొచ్చుకొని సహోదరులారా, మేమేమి చేతుమని పేతురును కడమ అపొస్తలులను అడుగగా పేతురు మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడును యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి"

అని తెలియబడుతుంది. అలాగే అపో.కా. 2:47 వచనములో బాప్తిస్మము పొందిన వారిని సంఘముతో చేర్చుకొన్నట్టు మనము చూడవచ్చును. "ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో (సంఘముతో) చేర్చుచుండెను". ఆరోజే దేవుని సంఘము, క్రీస్తు సంఘము స్థాపించబడిన దినము. ఈ మెట్టు రక్షణ మార్గములో అయిదవది

**ఎఫ్. అంతము వరకు నమ్మకముగా ఉండుట :**

సత్యసువార్త విని, నమ్మి, మారుమనస్సు పొంది, నోటితో ఒప్పుకొని, బాప్తిస్మము పొంది, దేవుడు ఏర్పాటు చేసిన పరిశుద్ధుల మార్గములో అనగా దేవుని సంఘములో చేర్చబడినవారు, ఆయన శిష్యుల ద్వారా అపోస్తలుల ద్వారా ఇచ్చిన క్రొత్తనిబంధన ప్రకారము అంతము వరకు నడుచుకొన వలయును. ప్రకటన 2:10లో మనకు యేసుక్రీస్తు చెప్పిన మాటలు చూడవచ్చును. మరణము వరకు నమ్మకముగా ఉండుట రక్షణ మార్గములో ఆరవమెట్టు అయ్యున్నది.

**రక్షకుని రెండవ రాకడ, సృష్టి అంతము, ఆ తరువాత తీర్పు దినము :**

**ఎ. రెండవ రాకడ గురించి వాగ్దానము :**

అపో.కా. 1:9-11వ వచనములలో లూకా వ్రాస్తూ ఈ వాక్యములు చెప్పెను. "ఈ మాటలు చెప్పి వారు చూచుచుండగా ఆయన ఆరోహణమాయెను. అప్పుడు వారి కన్నులకు కనబడకుండగ ఒక మేఘము ఆయనను కొనిపోయెను. ఆయన వెళ్లుచుండగా వారు ఆకాశమువైపు తేరి చూచుచుండిరి. ఇదిగో తెల్లని వస్త్రములు ధరించుకొనిన యిద్దరు మనుష్యులు వారియొద్ద నిలిచి గలిలయ మనుష్యులారా మీరెందుకు నిలిచి ఆకాశమువైపు చూచుచున్నారు? మీ యొద్దనుండి పరలోకమునకు చేర్చుకొనబడిన యీ యేసే, ఏ రీతిగా పరలోకమునకు మీరు వెళ్లుట చూచితిరో... "ఈ వచనము బట్టి మనకి క్రీస్తు రెండోసారి ఈ లోకమునకు రానున్నాడని మనకు తెలియబడుతుంది.

**బి. సృష్టి యొక్క అంతము :**

ఆది. 1:1లో దేవుడు సృష్టించిన భూమి ఆకాశములు క్రీస్తు వచ్చిన దినమున అగ్నిలో కాలిపోయి అంతమగును. 2పేతురు 3:7లో అపోస్తలుడైన పేతురు ఈ

మాటలు చెప్పెను. “అయితే ఇప్పుడున్న ఆకాశమును భూమియు భక్తిహీనుల తీర్పును నాశనమును జరుగు దినమువరకు అగ్ని కొరకు నిలువచేయబడినవై, అదే వాక్యము వలన భద్రము చేయబడియున్నవి”. అలాగే 11వ వచనంలో ఇలా చెప్పియున్నాడు. “ఆ దినమున ఆకాశములు మహాధ్వనితో గతించి పోవును, పంచభూతములు మిక్కటమైన వేండ్రముతో లయమైపోవును, భూమియు దానిమీద నున్న కృత్యములు కాలిపోవును. ఇవన్నియు ఇట్లు లయమై పోవునవి గనుక, ఆకాశములు రవులుకొని లయమైపోవునట్టియు, పంచభూతములు మహావేండ్రముతో కరిగిపోవు నట్టియు”

**సి. తీర్పు దినము :**


క్రీస్తు రెండవ రాకడతో సృష్టి అంతమై దేవుని తీర్పు మన మీద వచ్చును. ఆ దినము ఎప్పుడు వచ్చునో ఎవ్వరికి తెలియబడలేదు. 2పేతురు 3:10వ వచనంలో “అయితే ప్రభువు దినము దొంగవచ్చినట్లు వచ్చును”. మన ఇళ్ళలో పడబోయే దొంగ రహస్యముగా ఎలా వచ్చునో అటులనే దేవుడైన క్రీస్తు వచ్చును. ఇదియే మన బైబిల్ యొక్క సారాంశము. ఇందులో చెప్పినవి బాగుగా చదువుకొని మీరు సత్యమును గ్రహించుకొని దేవుని దీవెనలు పొందుడి. దేవుడు మిమ్మును దీవించును గాక. ఆమెన్.

*– రోనీ గూటం*

## ౩. బైబిలును నిజముగా నీవు నమ్మవచ్చును

### (You can be sure about the Bible)

*Billy Bland*



**పరిచయము :** "నీవే దేవుని పరిశుద్ధుడవని మేము విశ్వసించి యెరిగియున్నామని (పేతురు) ఆయనతో చెప్పెను" (యోహాను 6:69).

యేసే దేవుని కుమారుడైన క్రీస్తు అని పేతురు యెరిగి నిజముగా ఎట్లు విశ్వసించాడో మనము కూడా వివిధ సంగతులను గూర్చి దృఢముగా నమ్మవచ్చును. గత పాఠంలో మనము దేవుని గూర్చి నిజముగా ఎట్లు నమ్మగలమో తెలిసికొని యున్నాము. ఇప్పుడు బైబిలును గూర్చి తెలిసికొన ప్రయత్నించుదాము.

బైబిలును నిజముగా మనము నమ్మవచ్చునా? తప్పక నమ్మవచ్చును. దేవుడు తన సృష్టితో సంప్రదింపులు జరుపుననుట న్యాయ సమ్మతము. ఆయన మనతో సంప్రదించడానికి ఏదో ఒక పద్ధతి వినియోగించుకొనవచ్చును. ఆయన తన వాక్కును వినియోగించారు. యిది శక్తివంతమైన ప్రయోజనకరమైన పద్ధతి. మన జీవితాలలో ఆయన చిత్తమును బయలుపరచడానికి దేవుడు తన వాక్యమును ఎంచుకొన్నారు.

**బైబిలు గ్రంథము :** బైబిలు ఇక్కడ వున్నది. అది ఇక్కడకు ఏలాగు వచ్చినది? అది దానికనే వ్రాసేసుకోలేదు. దానిని 40 మంది లేఖకులు 1600 సంవత్సరములలో వ్రాసిరి. వారిలో చాలామంది ఒకరినొకరు ఎరిగిన వారు కారు. సరిగదా వివిధ కాలములలో వారు జీవించిరి. ప్రతి సంవత్సరము అది అన్నిటి కంటె ఎక్కువగా అమ్ముడగుచున్న గ్రంథము. బైబిలును నాశనము చేయాలని చేసిన ప్రయత్నములన్నియు విఫలమయ్యాయి.

గత రాత్రి నేనొక కంసాలి వానిని దర్శించితిని. అతని దాగలిపై సమ్మెట శబ్దము వినబడుచుండెను. నేలపై అనేక సమ్మెటలు అరిగిపోయి పడియుండెను. ఇన్ని సమ్మెటలు అరిగిపోడానికి నీవెన్ని దాగళ్లు వినియోగించితివని నేనతని అడిగితిని. ఒకే ఒక్కటి! యని చిరునవ్వుతో అతడు జవాబిచ్చెను. "దాగలి సుత్తెలను అరుగగొట్టును గదా!" శతాబ్దముల తరబడి సంశయశీలురు బైబిలుపై తమ సమ్మెటలను వినియోగిస్తూనే యున్నారు. అవన్నీ విరిగిపోయి అరిగిపోయాయి గాని బైబిలు మాత్రము అలాగే నిలిచియున్నది" యని జాన్ క్లిఫర్డ్ అను నతడు వ్రాసాడు. బైబిలు నిజముగా ఆశ్చర్యకరమైన గ్రంథము. జీవితమును గూర్చిన అతి ప్రాముఖ్యమైన ప్రశ్నలకది జవాబిచ్చును. నేనెవరిని? ఎక్కడినుండి వచ్చాను? ఇక్కడ ఎందుకు వున్నాను? ఎక్కడికి వెళ్లుచున్నాను? అది మాత్రమే మనకు సరియైన జవాబులనీయగలదు. మన జీవితాలకు నిరీక్షణ ఇయ్యగలదు.

## దైవ ప్రేరితము

బైబిలు దైవావేశము వలన కలిగిన దాననని చెప్పుకొనుచున్నది. "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును తప్పు దిద్దుటకును నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమైయున్నది" (2తిమోతి 3:16-17) లేఖకులు తాము వ్రాసిన దానికి తామే కర్తలమని చెప్పుకొనలేదు, సరిగదా అది దేవుని వాక్యమని వారు చెప్పుచుండిరి. "ఒకడు తన ఊహను బట్టి చెప్పుట వలన లేఖనము లలో ఏ ప్రవచనమును పుట్టదని మొదట గ్రహించుకొనవలెను. ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగలేదు గాని మనుష్యుడు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగా పలికిరి" యని పేతురు వ్రాసెను (2పేతురు 1:20-21).

బైబిలు దైవ ప్రేరితమే గాక అది పద ప్రేరితమైనది (Verbally Inspired) అంటే లేఖనము ఏ పదములను వాడవలెనో దేవుడు వారికి తెలియజేసెనన్నమాట. అందువలన లేఖకుడు కాని మాటను వాడకుండా దేవుడు జాగ్రత్తచేసెను. దావీదు ఇట్లు వ్రాసాడు. "యెహోవా ఆత్మ నా ద్వారా పలుకుచున్నాడు. ఆయన వాక్కు నానోట ఉన్నది" (2సమూ. 23:2). దేవుని వాక్యము దావీదు నోటయుండెనను సంగతి గమనించుము. యిర్మీయా ఇట్లు వ్రాసాడు. "యెహోవా చేయి చాపి నా నోరు ముట్టి యీలాగు సెలవిచ్చెను. ఇదిగో నేను నీ నోట నా మాటలు ఉంచియున్నాను" (యిర్మీయా 1:9) యిర్మీయా నోట దేవుని వాక్కు వుండెను. తత్ఫలితముగా బైబిలు దేవుని వాక్యమైయున్నది.

## సంపూర్ణమైనది, కడవరిది

పూర్వకాలమందు దేవుడు పలు విధములుగా మానవులతో సంప్రదింపులు జరిపెను. ఆయన స్వప్నముల ద్వారాను, దర్శనముల ద్వారాను, దూతల ద్వారాను తన చిత్తమును తెలియజేసెను. "పూర్వకాలమందు నానా సమయములలోను నానా విధములుగాను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తమునకు వారసునిగా నియమించెను" అని హెబ్రీ పత్రిక లేఖకుడు చెప్పాడు (హెబ్రీ 1:1-2). గతంలో దేవుడు పలు విధములుగా మాటలాడినా, ఈ క్రైస్తవ యుగములో తన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారానే మాటలాడుచున్నారు.

యేసు యొక్క అపోస్తలులు సర్వసత్యములోనికి నడిపింపబడునట్లు దేవుడు పరిశుద్ధాత్మను వారిపైకి పంపెను. యేసు వారికి ఇట్లు చెప్పెను. "అయితే ఆయన, అనగా సత్య స్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును, ఆయన తనంతట తానే యేమీ బోధింపక వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును". (యోహాను 16:13). యేసు తాను చేసిన వాగ్దానమును నెరవేర్చెను. పరిశుద్ధాత్ముడు అపోస్తలులను సర్వ సత్యములోనికి నడిపించెను.

భక్తుడైన యూదా ఇట్లు వ్రాసాడు. "ప్రియులారా మనందరికి కలిగెడు రక్షణను గూర్చి మీకు వ్రాయవలెనని విశేషాసక్తి గలవాడనై ప్రయత్నపడుచుండగా పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము మీరు పోరాడవలెనని మిమ్మును

వేడుకొనుచున్నాను” (యూదా 1:3) ఒక్కసారే అప్పగింపబడిన బోధ (విశ్వాసము), సువార్త నియమము.

మొదటి శతాబ్దములో ఆత్మావేశము గలవారు సర్వసత్యములోనికి నడిపింప బడినందున నేడు క్రొత్తగా ఇయ్యబడే బయల్పాటు యేమీ లేదు. కొందరు దేవుడు తమతో యేదేదో చెప్పారని నేడు కూడా చెప్పుకొందురు. అది అసాధారణం యేమీకాదు. వారు అబద్ధ బోధకులు; యేసు చెప్పిన దానికి వారు చెప్పుకొనేది కేవలం వ్యతిరేకము. నేడు దేవుని సంపూర్ణ బయల్పాటుగా బైబిలు గ్రంథమును కలిగియున్నాము.

## ప్రేరణ యొక్క రుజువులు

రుజువు లేనిదే దేనిని మనం అంగీకరించరాదని దేవుడు కోరుచున్నాడు. “సమస్తమును పరీక్షించి మేలైన దానిని చేపట్టుడి” యని ఆయన మనలను హెచ్చరించారు (1థెస్స. 5:21). నిష్కాపట్య పరిశోధనకు బైబిలు వ్యతిరేకము కాదు. బైబిలు యొక్క దైవ ప్రేరణను గూర్చి దేవుడు మనకు రుజువులు నిచ్చియున్నారు. అందులో కొన్ని రుజువులు గమనించుదము.

**విజ్ఞాన శాస్త్ర రుజువులు :** సైన్సుకును బైబిలుకును మధ్య విభేదములు యేమీ లేవు. రుజువును దాని భావార్థమును మనము గమనించాలి. అట్లే బైబిలును దాని భావార్థమును గమనించాలి. సైన్సు యొక్క భావార్థము సరిగా లేకపోతే, బైబిలు దానికి విరుద్ధముగా యున్నట్లగుపడును. నిజానికి అది తప్పుడు భావార్థము వలన కలిగినది. అట్లే బైబిలుకు సరియైన భావార్థము లేకపోతే అది విజ్ఞాన శాస్త్రముకు విరోధముగా యున్నట్లగుపడును. దేవుడే నిజ సైన్సుకు బైబిలుకు కర్త. నిరూపింపబడిన విజ్ఞాన శాస్త్రముకు బైబిలుకు వైరుధ్యము ఏమీలేదు.

క్రీ॥పూ॥ 750 సం॥లో జీవించిన యెషయా ఇట్లు వ్రాసాడు. “ఆయన భూ మండలము (Circle) మీద ఆసీనుడైయున్నాడు. దాని నివాసులు మిడతల వలె కనబడుచున్నారు. ఒకడు తెరను విప్పినట్లు ఆయన ఆకాశ వైశాల్యమును వ్యాపింపజేసెను. ఒకడు గుడారము వేసినట్లు ఆయన దానిని నివాస స్థలముగా ఏర్పరచెను” (యెషయా 40:22). భూమి గుండ్రముగా యున్నట్లు ఈ వచనము చెప్పుచున్నది. గాని ప్రజలు చాల కాలమువరకు భూమి బల్లపరుపుగా యున్నదని తలంచుటచే యెషయా చెప్పినది వారి భావార్థమునకు వ్యతిరేకమాయెను. భూమి గుండ్రముగా యున్నదని యెషయాకు ఎట్లు తెలియును? యెషయా కంటే అనేక

సంవత్సరముల పూర్వము, గొర్రెల కాపరియైన దావీదు, "అడవి మృగములను ఆకాశ పక్షులను సముద్ర మత్స్యములను సముద్ర మార్గములలో సంచరించు వాటినన్నిటిని వీని పాదముల క్రింద ఉంచి యున్నావు" అని వ్రాసాడు (కీర్తన 8:8). సముద్రములో మార్గములున్నాయని దావీదుకెట్లు తెలియును? కీర్తనల గ్రంథము చదువుట ద్వారా సముద్రములో యున్న మార్గములు కనుగొనబడినవి. ఆ మార్గముల ద్వారానే నేడు పెద్ద పెద్ద ఓడలు రవాణా యగుచున్నవి. ఇట్టి అనేక విజ్ఞాన శాస్త్ర వాస్తవములు బైబిలునందు చెప్పబడియున్నవి. ఆధునిక విజ్ఞాన శాస్త్రము ప్రబలకముందే ఈ గొప్ప వాస్తవములను బైబిలు లేఖకులు ఆనాడే ఎట్లు చెప్పగలిగిరి? విజ్ఞాన శాస్త్రవేత్తయైన దేవుడే బైబిలు యొక్క కర్తకూడాను.

**బైబిలు యొక్క ఐక్యత :** బైబిలులో మనకు కనబడు గొప్ప ఐక్యతయే అది దైవ ప్రేరిత గ్రంథమని రుజువు చేయుచున్నది. ఇంతకుముందు చెప్పుకొన్నట్లు బైబిలునందు 66 పుస్తకములు కలవు. వాటిని 40 మంది లేఖకులు 1600 సంవత్సరముల కాలములో ఒకరినొకరు ఎరుగకుండగయే వ్రాసిరి. అయినను బైబిలు నిజంగా ఒకే ఒక్క గ్రంథమై యున్నది. బైబిలు యొక్క అంశమంతటిలోను ఆశ్చర్యకరమైన ఐక్యత యున్నది. క్రీస్తు రాకనుగూర్చి, సంఘ స్థాపనను గూర్చి బైబిలులో ముందుగనే చెప్పబడెను. నిజానికి బైబిలు గ్రంథకర్త దేవుడే గనుక దాని ఏకత్వము ఆయనకు గొప్ప రుజువుగాయున్నది.

**ప్రవచనములు, వాటినెరవేర్పు :** క్రీస్తును గూర్చి వందలాది ప్రవచనములు బైబిలు నందున్నవి. అవన్నీ అక్షరాల నెరవేరినవి. ఆయన జననము, జన్మస్థలము, ఆయన జీవితము, ఆయన పరిచర్య, ఆయన అప్పగింపబడిన విధానము, ఆయన మరణము, సమాధి, పునరుత్థానము మొ॥నవి వందలాది సంవత్సరములకు ముందే ప్రవచింప బడెను. సంఘము కూడా ప్రవచింపబడిన సంస్థయే. అది ఎప్పుడు ఎక్కడ ఎట్లు స్థాపించబడునో ప్రవచింపబడిన రీతిగానే స్థాపించబడెను. అక్షరాల ఆ ప్రవచనములు నెరవేరెను. ప్రవచనములు వాటి నెరవేర్పుకు ఇవి కేవలము మచ్చుగా మాత్రమే చూపబడినవి. ఇవన్నీ అక్షరాల నెరవేరెనని జ్ఞాపకముంచుకొనుము.

ఇట్టి రుజువులను ఖగోళ శాస్త్రము, భూగర్భశాస్త్రము, భౌగోళ శాస్త్రము మొ॥గు వాటినుండి అనేకములు మనము చూపవచ్చును. గాని బైబిలును నీవు నిజముగా నమ్మవచ్చుననుటకు యివి చాలును.

## ఏ నిబంధన?

బైబిలులో 66 పుస్తకములున్నను దానిలో రెండు ముఖ్య నిబంధనలున్నాయి. పాతనిబంధన, క్రొత్తనిబంధన. ఒకడు తన జీవితంలో దేవుని చిత్తాన్ని తెలిసికోవాలంటే అతడు ఈ రెండు నిబంధనల వ్యత్యాసాన్ని తెలిసికోవాలి. పౌలు తిమోతిని ఇట్లు హెచ్చరించాడు. "దేవుని యెదుట యోగ్యునిగాను సిగ్గుపడనక్కరలేని పనివాని గాను సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచుకొనుటకు జాగ్రత్తపడుము" (2తిమోతి 2:15). దేవుని వాక్యమును మనము సరిగా విభజించాలి. ఇది ప్రాముఖ్యము.

ఈ రెండు నిబంధనల వ్యత్యాసమును బైబిలు చెప్పుచున్నది. సీనాయి కొండమీద మోషే ద్వారా ఇయ్యబడిన పాతనిబంధన ఐగుప్తులో నుండి వెలుపలికి వచ్చిన యూదులకు ఇయ్యబడెను. "మోషే ఇశ్రాయేలీయులను పిలిపించి ఇట్లనెను. ఇశ్రాయేలీయులారా నేను మీ వినికిడిలో నేడు చెప్పుచున్న కట్టడలను, విధులను విని వాటిని నేర్చుకొని వాటిననుసరించి నడువుడి. మన దేవుడైన యెహోవా హోరేబులో మనతో నిబంధన చేసెను. యెహోవా మన పితరులతో కాదు, నేడు ఇక్కడ సజీవులమై యున్న మనతోనే యీ నిబంధన చేసెను" (ద్వితీ. 5:1-3). యూదులను క్రీస్తు నొద్దకు నడిపించుటకు ఈ నిబంధన ప్రయోజనకారియాయెను. పౌలు ఇట్లు వ్రాసెను "కాబట్టి మనము విశ్వాసమూలమున నీతిమంతులమని తీర్చబడునట్లు క్రీస్తు నొద్దకు మనలను నడిపించుటకు ధర్మశాస్త్రము మనకు బాలశిక్షకుడాయెను. అయితే విశ్వాసము వెల్లడి యాయెను గనుక ఇక బాల శిక్షకుని క్రింద ఉండము" (గలతీ 3:24,25).

ధర్మశాస్త్రము అనగా పాతనిబంధన యూదులను క్రీస్తు నొద్దకు నడిపించుటకు ఒక బడిపంతులుగా పనిచేసెను. గాని విశ్వాసము (క్రీస్తు, సువార్త) వెల్లడియాయెను గనుక వారిక మీదట ఆ బడి పంతులు క్రింద ఉండరు. అనగా పాతనిబంధన క్రింద ఇక వుండరు.

పాతనిబంధన ప్రకారము యూదులు సంవత్సరమునకు మూడు సార్లు యెరూషలేము వెళ్లి పాతనిబంధన పండుగల నాచరించాలి. అయితే నేడు మనందరము క్రొత్త నిబంధన క్రింద యున్నాము. హెబ్రీ లేఖకుడిట్లనుచున్నాడు. "ఆయన నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నానని చెప్పుచున్నాడు. ఇవన్నియు ధర్మశాస్త్రము చొప్పున అర్పింపబడుచున్నవి. ఆ రెండవ దానిని స్థిరపరచుటకు మొదటి దానిని

కొట్టివేయుచున్నాడు. యేసు క్రీస్తు శరీరము ఒక్కసారియే అర్పింపబడుటచేత ఆ చిత్తమును బట్టి మనము పరిశుద్ధపరచబడియున్నాము" (హెబ్రీ 10:9-10). క్రీస్తు మొదటి (పాత) నిబంధనను తీసివేసారు. రెండవ దానిని (క్రొత్తనిబంధనను) స్థిరపరచారు.

క్రీస్తు పాతనిబంధనను కొట్టివేసినట్లు కొలస్సయులకు వ్రాయబడిన పత్రిక చెప్పుచున్నది. "దేవుడు వ్రాతరూపకమైన ఆజ్ఞల వలన మనమీద ఋణముగాను మనకు విరోధముగాను నుండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టి దానిమీద చేవ్రాతను తుడిచివేసి మనకు అడ్డము లేకుండా దానిని ఎత్తివేసి మన అపరాధము లన్నిటిని క్షమించి, ఆయనతో కూడ జీవింపజేసెను" (కొలస్స 2:14). రోమీయులకు వ్రాస్తు పౌలు ఇట్లు చెప్పాడు. "కావున నా సహోదరులారా, మనము దేవుని కొరకు ఫలమును ఫలించునట్లు మృతులలోనుండి లేపబడిన క్రీస్తు అను వేరొకని చేరుటకై మీరును ఆయన శరీరము ద్వారా ధర్మశాస్త్రము విషయమై మృతులైతిరి" (రోమా7:4).

## క్రొత్త నిబంధనను గ్రహించాలి


దేవుని వాక్యమును అర్థము చేసికొనగోరువారు క్రొత్త నిబంధనను గ్రహించుకోవాలి. దానిలో మత్తయి, మార్కు, లూకా, యోహాను సువార్తలు యేసుక్రీస్తు జీవిత చరిత్రయై యున్నవి. అపోస్తలుల కార్యముల గ్రంథము క్రొత్తనిబంధన సంఘ చరిత్రయై యున్నది. అది సంఘస్థాపనను గూర్చి, ప్రపంచమంతటా జరిగిన దాని వ్యాప్తిని గూర్చి తెలియ జేయుచున్నది. రోమీయులకు వ్రాయబడిన పత్రికనుండి యూదా వ్రాసిన పత్రిక వరకు యున్నవి ఆయా సంఘములకు, వ్యక్తులకు, వ్రాయబడెను. క్రైస్తవ జీవనమును గూర్చి అందు హెచ్చరికలున్నవి. ఘోరమైన హింసనెదుర్కొనుచున్న క్రైస్తవులకు ప్రకటన గ్రంథము వ్రాయబడెను. మనము క్రీస్తునందు నమ్మకముగా యుంటే విజయం మనదేయని ఆ గ్రంథము నిర్ధారణ యిచ్చుచున్నది.

*- బిల్లీ బ్లేండ్*

# 4. నిబంధన

## (The Covenant)

*E. Promod Kumar*



బైబిలు గ్రంథము దేవుని వాక్యము. బైబిలులో పాత నిబంధన క్రొత్త నిబంధన అని రెండు భాగములు గలవు. పాత నిబంధనలో 39, క్రొత్త నిబంధనలో 27 పుస్తకములు గలవు. ఈ పుస్తకముల సమూహమే బైబిలు.

పాత నిబంధన అనగా ఏమిటి? క్రొత్త నిబంధన అంటే ఏమిటి?

**1. అసలు నిబంధన అంటే ఏమిటి? అని తెలుసుకొందాము**

నిబంధన అనగా ఒప్పందము. దేవుడు మానవులతో చేసికొనిన ఒప్పందమే నిబంధన.

పాత నిబంధన కాలములో అనగా పితరుల యుగములో కుటుంబ పెద్దతో దేవుడు మాట్లాడేవాడు. ఆదాముతో, నోవహుతో, అబ్రాహాముతో నిబంధన చేసికొనెను.

**1. ఆదాముతో నిబంధన :** "అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు. నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవు అని నరుని కాజ్ఞాపించెను" (ఆది. 2:17).

“ఆదాము నిబంధన మీరినట్లు మీరును నా యెడల విశ్వాస ఘాతకులై నిబంధన మీరియున్నారు (హోషేయ 6:7).

**2. నోవహుతో నిబంధన :** “జలప్రళయములో సమస్త నరులను నాశనము చేసెదనని నోవహుతో చెప్పెను” (ఆది. 6:13). అయితే నీతో నా నిబంధనను స్థిరపరచుదును. నీవును నీతో కూడా నీ కుమారులు నీ భార్యయు, నీ కోడళ్ళును ఓడలో ప్రవేశింపవలెను) ఆది. 6:17.

**3. అబ్రాహాముతో నిబంధన :** “నాకును నీకును మధ్య నా నిబంధనను నియమించి నిన్ను అత్యధికముగా అభివృద్ధి పొందించెదనని అతనితో చెప్పెను (ఆది. 17:2).

పితరుల యుగములో కుటుంబ పెద్దలతో నిబంధన చేసెను.

**4. దావీదుతో నిబంధన :** “నీ మట్టుకు నీ సంతానమును నీ రాజ్యమును నిత్యము స్థిర పరచుదును. నీ సింహాసనమును, నిత్యము స్థిరపరచబడును అనెను” (2సమూ. 7:16).

**5. ఇశ్రాయేలీయులతో నిబంధన :** “ఏలయనగా నేను మిమ్మును కటాక్షించి మీకు సంతానమునిచ్చి మిమ్మును విస్తరింపజేసి, నేను చేసిన నిబంధనను స్థాపించెదను (లేవి 26:9).

నేను మీ మధ్య నడిచెదను మీకు దేవుడనైయుందును మీరు నాకు ప్రజలై యుందురు (లేవి 26:12).

దేవుడు ఇశ్రాయేలీయులను తన జనాంగముగా ఎంచుకొని వారితో హోరేబులో నిబంధన చేసెను. (ద్వితీ. 5:1,2).

ఆ నిబంధనే ధర్మశాస్త్రము అది ఇశ్రాయేలీయులకు ఇవ్వబడెను.

**2. ధర్మశాస్త్రము ఎందుకు ఇవ్వబడెను? “**

1. పాపమనగా ఏమిటో తెలియజేయుటకు (రోమా 3:20)
2. వాగ్దానము చేయబడిన సంతానము రావడానికి ధర్మశాస్త్రం ఇవ్వబడెను. అబ్రాహామునకు వాగ్దానము చేసెను (గలతీ 3:16; గలతీ 3:19) ఆ సంతానము యేసుక్రీస్తు.
3. క్రీస్తు నొద్దకు నడిపించుటకు ధర్మశాస్త్రము బాల శిక్షకునిగా ఇవ్వబడెను (గలతీ 3:24).

4. క్రొత్త నిబంధనను తెలిసికొనుటకు పాత నిబంధనను చదువవలెను.

5. పాత నిబంధన యొక్క ఉద్దేశ్యము క్రొత్త నిబంధనలో నెరవేరెను.

పాఠశాలకు అలవాటుపడుటకు ప్రాథమిక విద్య అవసరము. పై తరగతులకు వెళ్ళు కొలది, ఉన్నత విద్యను అభ్యసించుకొలది మరల ప్రాథమిక విద్య అభ్యసించము. పాత నిబంధనను తెలిసికొనవలెను గాని క్రొత్త నిబంధన ప్రకారము దేవుని ఆరాధించవలెను.

మెస్సీయా వచ్చెనని చాలా మంది గుర్తించారు. కాని ఇంకను చాలా మంది ఇప్పటికి గుర్తించలేదు. పాత నిబంధన సమయములోనే ఆయన (క్రీస్తు) వచ్చెను. ఆయన మరణించి తిరిగి లేచిన తరువాత క్రొత్త నిబంధన అమలులోనికి వచ్చెను. పాత నిబంధన నెరవేరిన తరువాత పాత నిబంధనను అనుసరించవలసిన పనిలేదు. పాత నిబంధన నెరవేరిన తరువాత అది ఆటోమెటిక్‌గా కొట్టివేయబడును.

వ్రాతపూర్వకమైన ఆజ్ఞలు గల పత్రము మేకులతో సిలువకు కొట్టివేయబడెను (కొలస్సీ 2:13). పాత నిబంధన కొట్టివేయబడెను (2కొరింథీ 3:14).

ధర్మశాస్త్రము ద్వారా నీతిమంతులుగా తీర్చబడము (గలతీ 2:16). క్రీస్తు నందు విశ్వాసముంచుట ద్వారా నీతిమంతులుగా తీర్చబడుదుము. ధర్మశాస్త్రము (పాతనిబంధన) మేలుల ఛాయ మాత్రమే నిజ స్వరూపము క్రీస్తునందున్నది.

ధర్మశాస్త్రము దేనికిని సంపూర్ణ సిద్ధి కలుగచేయలేదు. ముందియ్యబడిన ఆజ్ఞలు బలహీనమైనవి. నిష్ప్రయోజనమైనది కనుక అది నివారణ చేయబడియున్నది (హెబ్రీ7:18).

శ్రేష్ఠమైన నిరీక్షణ దాని వెంట ప్రవేశపెట్టబడెను. దీని ద్వారా దేవుని యొద్దకు చేరుచున్నాము. ఆయన మరి శ్రేష్ఠమైన నిబంధనకు పూటకాపాయెను (హెబ్రీ 7:19-21). క్రొత్తనిబంధన అని చెప్పుటచేత మొదటిది పాతదిగా చేయబడెను. ఏది పాతగిలి ఉడిగిపోవునో అది అదృశ్యమగుటకు సిద్ధముగాయున్నది (హెబ్రీ 8:13).

“క్రీస్తు యేసునందు జీవమిచ్చు ఆత్మ యొక్క నియమము పాప మరణ నియమము నుండి నన్ను విడిపించెను” (రోమా 8:2). ఆయన శరీరమందు పాపమునకు శిక్ష విధింపబడెను. యేసుక్రీస్తును ఒప్పుకొనుట ద్వారా నీతిమంతులుగా తీర్చబడుదుము.

**3. క్రొత్త నిబంధన :**

క్రొత్తనిబంధన శ్రేష్ఠమైనది. క్రొత్తనిబంధన క్రీస్తు చనిపోయి తిరిగి లేచిన తరువాత అమలులోనికి వచ్చినది.

"ఈ హేతువుచేత మొదటి నిబంధన కాలములో జరిగిన అపరాధములనుండి విమోచనము కలుగుటకై ఆయన మరణము పొందినందున పిలువబడినవారు నిత్యమైన స్వాస్థ్యమును గూర్చిన వాగ్దానమును పొందు నిమిత్తము ఆయన క్రొత్త నిబంధనకు మధ్యవర్తియైయున్నాడు. మరణ శాసనము ఎక్కడ ఉండునో అక్కడ మరణశాసనము వ్రాసిన వాని మరణము ఆవశ్యము (హెబ్రీ 9:15-17).

"కనుక పాత నిబంధన (ధర్మశాస్త్రము) దేనికి సంపూర్ణ సిద్ధి కలుగజేయలేదు. అది బలహీనమైనది నిష్ప్రయోజనమైనది. గనుక అంతకంటే శ్రేష్టమైన నిరీక్షణ దాని వెంట ప్రవేశపెట్టబడెను. దీని ద్వారా దేవుని యొద్దకు మనము చేరుదము ఆయన మరి శ్రేష్ఠమైన నిబంధనకు పూట కాపాయెను" (హెబ్రీ 7:19,22).

క్రొత్త నిబంధన శ్రేష్ఠమైనది. యేసు క్రీస్తు నందు విశ్వాసముంచుట ద్వారా పాప విమోచన రక్షణ కలదు. క్రొత్త నిబంధన ద్వారా మాత్రమే దేవుని ఆరాధించవలెను క్రొత్త నిబంధనను అనుసరించే తీర్పు జరుగును.

పాత నిబంధనలోని ఆజ్ఞలన్నియు క్రొత్త నిబంధనలోని నిన్ను వలె నీ పొరుగు వానిని ప్రేమించుము అను ఒక్క ఆజ్ఞలో ఇమిడి యున్నవి. కనుక మనము క్రొత్త నిబంధనను అనుసరించి జీవించవలెను. క్రొత్త నిబంధన అనుసరించి దేవుని యొద్దకు చేరవలెను.

**4. అయితే పాత నిబంధన బైబిలులో ఎందుకు ఉన్నది?**

1. అది మనకు దృష్టాంతముగా ఉన్నది (1కొరింథీ 10:6).
2. యుగాంతమందున్న మనకు బుద్ధి కలుగుటకు (1కొరింథీ 10:11)
3. పూర్వమందు వ్రాయబడినవన్నియు మనకు బోధ కలుగు నిమిత్తము వ్రాయబడెను (రోమా 15:4).

*– E. ప్రమోద్ కుమార్*

# 5. దేవుడు తానే బయలుపరచుకొనెను

## (God Revealed Himself)

***Rick Cunningham***

మోషే తన జీవిత కాల అంతమందు తన ప్రజలకు దేవుడు చేసిన దంతటినీ వారు జ్ఞప్తికి తెచ్చుకొనవలెనని ప్రయత్నించెను. “భూమి మీద నరుని సృజించిన దినము మొదలుకొని నీకంటె ముందుగా నుండిన మునుపటి దినములలో ఆకాశము యొక్క ఈ దిక్కు నుండి ఆకాశము యొక్క ఆ దిక్కువరకు ఇట్టి గొప్పకార్యము జరిగెనా? దీనివంటి వార్త వినబడెనా? అని నీవడుగుము. నీవు దేవుని స్వరము అగ్ని మధ్యనుండి వినినట్లు మరి ఏ జనమైనను విని బ్రతికెనా? మీ దేవుడైన యెహోవా ఐగుప్తులో మీ కన్నుల ఎదుట చేసిన వాటన్నిటి చొప్పున ఏ దేవుడైనను శోధనలతోను సూచక క్రియలతోను మహత్కార్యములతోను యుద్ధముతోను, బహు బలముతోను చాచిన చేతితోను మహా భయంకర కార్యములతోను ఎప్పుడైనను వచ్చి ఒక జనములో నుండి తన కొరకు ఒక జనమును తీసికొన యత్నముచేసెనా? అయితే యెహోవా దేవుడనియు ఆయన తప్ప మరి యొకడు లేడనియు నీవు తెలిసికొనునట్లు అది నీకు చూపబడెను” (ద్వితీ. 4:32-35).

అయితే మోషే పూర్ణ గాథను ఎరిగినవాడు కాదు, ఒక కాలమందు దేవుడే శరీరము దాల్చి మానవుల మధ్య నివసించును. దైవావతారమైన యేసు తండ్రి యొక్క మాటలు వినిపించును. ఆయన ఈ లోకము నుండి ఒక ఆత్మీయ రాజ్యమును తన కొరకు ఏర్పరచుకొనును. అది శోధనలతోను, ఆశ్చర్యకార్యములతోను భయంకర కార్యములతోను, బాహుబలముచేత చాచిన జాలిగల చేతులతోను, భయంకరమైన రోమా దేశపు సిలువతోను ఆరంభమగును. మానవుల విశ్వాసము నెలకొల్పు నిమిత్తము దేవుడు మోషే ద్వారా ఆశ్చర్య కార్యములు చేసెను. అయితే యేసు ద్వారా ఆయన మనలను ప్రేమించుచున్నాడనియు, క్షమించుటకు సిద్ధముగా యున్నాడనియు, మనం ఆయనయందు విశ్వాసముంచితే నిత్యము మనలను రక్షించుననియు మనకు విశదపరచియున్నారు. యెహోవాయే దేవుడు, ఆయన తప్ప వేరొక దేవుడు లేనేలేదు.

*– రిక్ కన్నింగ్‌హామ్*

# 6. వినయము నుండి పరిశుద్ధత

## (Holiness from Humility)

*Jeff Wealand*



పరిశుద్ధత, వినయము. వీటిలో ఒక దానిని దేవుని నుండి మనము పొందుదుము. రెండవది మనకు మనము తగ్గించుకొనుట వలన కలుగును. ఈ రెండూ మనకు ప్రాముఖ్యమే. అవి లేకుండా మన రక్షకుని వలెయుండలేము, పరలోకము చేరుకోలేము.

"మీరు మార్పునొంది బిడ్డల వంటి వారైతేనే గాని పరలోక రాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. కాగా ఈ బిడ్డవలె తన్ను తాను తగ్గించుకొను వాడెవడో వాడే పరలోకములో గొప్పవాడు" అని యేసు చెప్పెను (మత్తయి 18:3-4). పరిశుద్ధాత్మ ద్వారా అపో॥ పౌలు ఇట్లు వ్రాసాడు. "అందరితో సమాధానమును పరిశుద్ధతయు కలిగి యుండుటకు ప్రయత్నించుడి. పరిశుద్ధత లేకుండా ఎవడును

ప్రభువును చూడడు” (హెబ్రీ 12:14). వినయము, పరిశుద్ధత ఈ రెండు ప్రాముఖ్యమే. అవి లేకుండా మనము పాపము వలన కలుగు ఘోర పర్యవసానము నుండి తప్పించుకొనలేము.

వినయము దేవుని వాక్యము వినుటకు ప్రోత్సహించును. అది మన రక్షణకు అత్యవుసరము (రోమా 10:17).

మనము దేవుని వాక్యము నుండి వినుచున్నది సత్యమని నమ్ముటకు వినయము మనకు సహాయపడును (మార్కు 10:10; హెబ్రీ 11:6).

మారుమనస్సు పొంది, గత జీవితమునుండి వేరైన విధముగా జీవింప నిశ్చయించు కొనుటకు వినయము మనకు సహాయపడును (లూకా 13:3; అపో.కా. 17:30).

వినయ హృదయము వలన యేసే ప్రభువులకు ప్రభువని నోటితో ఒప్పుకొనుటకు సహాయపడును. ఆయన నామమును ఒప్పుకొనకుండా మనము రక్షింపబడలేము (రోమా 10:9).

వినయము కలిగియుంటే పాపక్షమాపణ నిమిత్తము మనము బాప్తిస్మము పొందుదుము. బాప్తిస్మము యొక్క భావమును గ్రహింతుము. (అపో.కా. 2:38; 1పేతురు 3:21; రోమా 6:3–4) వినయము కలిగియుంటే విశ్వాస జీవితమును సంపూర్ణముగా జీవించుదము. రక్షణలో ఎదుగుదుము (1పేతురు 2:11,12).

వినయము లేకుండా మనం రక్షింపబడలేము. మన ఆత్మల రక్షణ నిమిత్తము దేవుని సంకల్పమును స్వీకరించుటకు అంగీకరించుటకు అది నడిపించును.

మనం రక్షింపబడాలంటే అనేక సంగతులు అవుసరము. అనుక్షణం ఆయన మనకు అవుసరం. బాప్తిస్మము యొక్క అవుసరతను ప్రజలు ఎందుకు శంకింతురు? నిజమైన మారుమనస్సు ఏదో ప్రజలు ఎందుకు వాదింతురు? వినయము యొక్క అత్యవసరతను వారు మరచినందునా? మనకు కాదు, దేవునికే ఘనతను ఆపాదించుట వినయమగును. మన స్వార్థాన్ని ప్రక్కన బెట్టి, రక్షణ నిమిత్తము ఆయన సత్యము అవుసరమని మనం గ్రహించాలి.

దేవుడు మాత్రమే మన ఆత్మలను పరిశుద్ధ పరచగలరు. ఆయనచే కడుగబడినప్పుడు పరిశుద్ధతతో ఆయన మనలను ఆశీర్వదించును. అప్పుడు పవిత్ర హృదయమును గూర్చిన మన ప్రార్థనలకు జవాబు లభించును. మనము వినయమును గూర్చి

నేర్చుకొని దానిని కొనసాగించుచుయున్న యెడల దేవుడు మనకు పరిశుద్ధత ననుగ్రహించును. అది మనకు లభ్యము కానిది కాదు. మన నేత్రములను క్రీస్తు సిలువపై కేంద్రీకరించి మన సొంత సిలువను అనుదినము భరించుచు యుంటే అది మనకు సాధ్యమగును (లూకా 9:23).

పరిశుద్ధత ఈ లోకంలో ఎంత అరుదైనదంటే అది భూమిలో ఎక్కడో దాచబడిన ముత్యము వలె యున్నట్టున్నది. దానిని పొందుటకు అనుదినము దేవుడు మనకు అవకాశములు కల్పించుచున్నారు. మనం వినయ విధేయతలతో ఆయన గ్రంథమందు వెదకి ఆయనకు లోబడాలి.

దేవుడు పరిశుద్ధుడు. పరిశుద్ధాత్మయను వరము ద్వారా దేవుడు పరిశుద్ధతను మనకు ప్రసాదించుచున్నారు (అపో.కా. 2:38-39). ఈ రీతిగా దేవుడు మనలను పరిశుద్ధులుగా చేయును.

దేవుని ఆజ్ఞలన్నిటి యెడల వినయ విధేయతలు మనం ప్రదర్శించితేనే దేవుడు మనలను పరిశుద్ధులుగా ఎంచును.

మనకు అనుగ్రహింపబడేది పరిశుద్ధత. గాని దానిని అనుదినం మనము జీవించాలి. అపో. పేతురు ఇట్లు చెప్పుచున్నాడు. "పరలోకమునుండి పంపబడిన పరిశుద్ధాత్మ వలన మీకు సువార్త ప్రకటించిన వారి ద్వారా మీకిప్పుడు తెలుపబడిన సంగతుల విషయమై తమ కొరకు కాదు గాని మీకొరకే తాము పరిచర్య చేసిరను సంగతి వారికి బయలుపరచబడెను. దేవదూతలు ఈ కార్యములను తొంగి చూడగోరుచున్నారు.

"కాబట్టి మీ మనస్సు అను నడుము కట్టుకొని నిబ్బరమైన బుద్ధి గలవారై యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు తేబడు కృప విషయమై సంపూర్ణ నిరీక్షణ కలిగియుండుడి. నేను పరిశుద్ధుడనైయున్నాను గనుక మీరును పరిశుద్ధులైయుండుడని వ్రాయబడి యున్నది. కాగా మీరు విధేయులగు పిల్లలై మీ పూర్వపు అజ్ఞాన దశలో మీకుండిన ఆశలననుసరించి ప్రవర్తింపక మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులైయుండుడి. పక్షపాతములేకుండ క్రియలను బట్టి ప్రతి వానికి తీర్పు తీర్చువాడు తండ్రి అని మీరాయనకు ప్రార్థన చేయుచున్నారు గనుక మీరు పరదేశులైయున్నంత కాలము భయముతో గడుపుడి. పితృపారంపర్యమైన మీ వ్యర్థ ప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండి బంగారముల వంటి క్షయ వస్తువుల


చేత మీరు విమోచింపబడలేదు గాని అమూల్యమైన రక్తముచేత అనగా నిర్దోషమును నిష్కళంకమునైన గొఱ్ఱెపిల్ల వంటి క్రీస్తు రక్తము చేత విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా, ఆయన జగత్తు పునాది వేయబడకమునుపే నియమింపబడెను. గాని తన్ను మృతులలో నుండి లేపి తనకు మహిమనిచ్చిన దేవుని యెడల తన ద్వారా విశ్వాసులైన మీ నిమిత్తము కడవరికాలములయందు ఆయన ప్రత్యక్షపరచబడెను" (1పేతురు 1:1–20).

మన జీవితంలో పరిశుద్ధత, వినయములు కలిగియుండునట్లు ప్రోత్సహించుటకు ఈ మాటలు మనకు వ్రాయబడ్డాయి. అవి నీకున్నాయా? మన మిత్రులకు, కుటుంబమునకు, ఈ లక్షణములు గోచరమవుచున్నాయా? మనం ధరించే దుస్తులలో ఈ లక్షణములు కనబడుచున్నవా?

నీ జీవితంలో పరిశుద్ధత ఎక్కడ వున్నది? నీ జీవితంలో వినయం ఎట్లున్నది? వినయం ప్రదర్శించుట నీకు కష్టమయితే, చిన్నబిడ్డల జీవితం చూడు. తప్పుచేస్తే వారు ముందే 'సారీ' చెబుతారు. జీవిత విలువలు నేర్చుకొనడానికి ఆసక్తి చూపుతారు. పెద్ద వారికంటె పిల్లలు ప్రేమచూపిస్తారు. ఎక్కువ ప్రేమిస్తారు. సాత్వికులు గనుక తల్లిదండ్రులకు సమీపముగా ఎల్లవేళలా యుంటారు. వారు సంతోషముతో యుంటారు. భద్రత కలిగియుంటారు. తమ వినయాన్ని బట్టి చిన్న పిల్లలు ఈ లక్షణములను కలిగి యుంటారు. అట్టివారిదే పరలోక రాజ్యమని అందుకొరకే యేసు ప్రభువన్నారు.

మనందరం పసితనపు అమాయకత్వాన్ని కోల్పోయాము. పెద్దవారమై ఆత్మావలోకనం చేసుకొంటే పరిశుద్ధత యొక్క సౌందర్యము మనలో కానరాకున్నది. అయితే శుభవార్త యేమంటే దేవుడు దానిని మనకియ్యగోరుచున్నారు. మనం ఆయన వలె ఆత్మీయంగా పెరుగుచూయుంటే ఆయన పరిశుద్ధతతో అభివృద్ధి జెందగలము.

*– జెఫ్ వీలెండ్*



# 7. పరలోకమందున్న దేవుడు

## (The God in Heaven)

***Otis Gatewood***



**దేవుడొకడున్నాడు :** దేవుడు ఉన్నాడు.

- బైబిల్ దేవుడు ఉన్నాడని నిరూపించుటకు ప్రయత్నం చేయదు.
- ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను. ఆది. 1:1
- ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి. అంతరిక్షము ఆయన చేతి పనిని ప్రచురపరచుచున్నది. కీర్తన 19:1.

**దేవుడు ఒక్కడే, ఆయన వ్యక్తిగతం :**

- సృష్టి జరిగించిన ఒక వ్యక్తి, దివ్య జ్ఞాని
- దేవుడు ఆలోచించును తన చిత్తమును బయలుపరచును.

- పూర్వకాలమందు నానా సమయములలోను, నానా విధములుగాను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు. హెబ్రీ 1:1

**ఒకే ఒక్క దేవుడు :** ద్వితీ. 6:4,5; యెషయా 44:6; ఎఫెసి 4:6; 1తిమోతి 2:5

- ఇది విగ్రహారాధనకు వ్యతిరేకమైనది
- బైబిల్ దేవుడు ద్వేషించువాడు. నిర్గమ. 34:14
- విగ్రహములను పగలుకొట్టుకొనువాడు – ద్వితీ. 7:5
- దేవుడు ఒక్కడే అయినప్పుడు వేరొకనికి స్థానం లేదు.

**దైవ లక్షణములు :**

ఎ. శక్తిగల దేవుడు : సృష్టి ఒక ఉదాహరణ. హెబ్రీ 11:3. జలప్రళయమును రప్పించినవాడు మొ॥నవి.

బి. సర్వ జ్ఞానియైన దేవుడు :

- ఆయనకు తెలియనిది ఏదియు లేదు. కీర్తన 147:5; యోబు 37:16; హెబ్రీ 4:13. నక్షత్రముల సంఖ్యను, వాటి పేర్లను ఆయన ఎరుగును. కీర్తన 147:6.
- మన హృదయాలోచనలన్నిటినెరుగును. 1యోహాను 3:20.
- పిచ్చుక పాటును, మన తల వెంట్రుకల సంఖ్యను ఎరుగును. మత్తయి 10:29,30.
- ఆయన కన్నులు సమస్తమును మంచిని, చెడులను చూచును. సామెతలు 15:3
- మనలను గూర్చి అంతయు ఆయనెరుగును. కీర్తనలు 139:1,2
- అందువలన అందరికీ న్యాయముగా తీర్పు తీర్చగలుగును.

సి. ప్రేమించు దేవుడు :

- బైబిల్ నందు అన్నిటికంటె ఈ లక్షణము ఎక్కువ చూపించబడినది (1యోహాను 4:8,16
- నీతిని ప్రేమించువాడు
- అవినీతిని, పాపమును ద్వేషించువాడు
- ఆయన మన యెడల మేలు కలిగించువాడు. మత్తయి 5:44,45
- ప్రేమను బట్టి తన కుమారుని బలియిచ్చెను. యోహాను 3:16; 1యోహాను 4:9,10
- ఆయన మంచితనము మనలో మారుమనస్సును కలిగించవలెను. రోమా 2:4.

డి. ఆయన రౌద్రుడు :

- అవినీతిని ద్వేషించును. రోమా 1:18
- పాపమును బట్టి ఉగ్రత కలిగినవాడు గనుక పాపులను శిక్షించును. ఎఫెసి5:6
- ఉగ్రత వలన పాత లోకమును జలప్రళయము ద్వారాను సొదొమ, గొమొఱ్ఱాలను అగ్ని ద్వారాను నాశనము చేసెను
- ఇశ్రాయేలు వాగ్ధానము చేయబడిన ప్రదేశమునకు చేరకుండ చేసెను. హెబ్రీ 3:10,11.
- దుర్మార్గులను ఆయన త్వరలో ఘోరముగ శిక్షించును. ప్రకటన 14:10.

ఇ. ఆయన నమ్మదగినవాడు :

- ఆయన వాక్యము ఆజ్ఞలలోను, వాగ్ధానములలోను శిక్షణ గూర్చి హెచ్చరించుటలోను ఖచ్చితము. హెబ్రీ 2:3
- వాగ్ధానములను మరచువాడు కాడు. 2పేతురు 3:9
- చేసిన వాగ్ధానములను నెరవేర్చును. హెబ్రీ 10:23
- మానవులు నమ్మకముగాయున్న యెడల ఆయన కాదనలేడు. 2తిమోతి 2:12,13
- శోధనలలోను, శ్రమలలోను ఆయన నమ్మదగినవాడు. 1కొరింథీ 10:13
- పాపములో బడిన వారి యెడల కరుణ జూపువాడు. 1యోహాను 1:9.

ఎఫ్. ఆయన పరిశుద్ధుడు :

- ఆయన సర్వశక్తిమంతుడే గాని, ఆయన శక్తిని న్యాయముగా వినియోగించును. అందువలన పరిశుద్ధుడు. 1పేతురు 1:15,16; యెషయా 6:3; కీర్తన99:5.
- ఆయన అబద్ధమాడడు. తీతు 1:2
- దుష్టత్వమును అసహ్యించుకొనును. ద్వితీ. 25:16; సామెతలు 15:1.
- పాపములోయుండు వారిలో సహవాసము కలిగియుండడు. యెషయా59:1,2
- క్రీస్తే నీతిమంతుడు. 1యోహాను 2:1,2
- ఆయన నిర్ణయించిన మధ్యవర్తి ద్వారానే తప్ప వేరే విధముగా ఆయన యొద్దకు చేరలేము. యోహాను 14:6
- దుర్నీతిపరులను ప్రత్యేకముగా దీవించాడు. 1పేతురు 3:12.
- ఏ మనుష్యుని యెడల పక్షపాతికాడు. రోమా 2:11

- యోబు ఇట్లనుచున్నాడు. యోబు 34:10
  విజ్ఞానము గల మనుష్యులారా, నా మాట ఆలకించుడి. దేవుడు అన్యాయము చేయుట అసంభవము. సర్వశక్తుడు దుష్కార్యము చేయుట అసంభవము.

జి. జీవించువాడు, నిత్యుడు, ఎల్లప్పుడు ఒకే రీతిగా యుండువాడు :

- యేసు సజీవుడైన దేవుని కుమారుడు. మత్తయి 16:16
- ఆయనలో జీవమున్నది. యోహాను 5:26
- ఆయన సృష్టింపబడలేదు, నిత్యము తనకుగానే యుండువాడు.
- "ఉండువాడు" (ఐ యామ్) నిర్గమ. 3:13-15
- కాల పరిమితి గలవాడు కాదు, ఆయన నిత్యుడు. కీర్తన 90:1-4; యెషయా 40:28; కీర్తన 102:24-29
- మార్పుజెందువాడు కాదు. యెషయా 1:17; మలాకీ 3:6; హెబ్రీ 13:8)
  మెమరైజ్ : నిర్గమ 34:14; యోబు 34:10.


*– ఓటిస్ గేట్వుడ్*



# 8. ప్రత్యక్షపు గుడారము


## (The Tabernacle)

***Kabita Gootam***



ఇశ్రాయేలు ప్రజలు 400 సం॥లు ఐగుప్తు బానిసత్వములో ఉండిరి. మోషే యొక్క నాయకత్వములో దేవుడు వారిని విడిపించి బయటకు తీసుకొని వచ్చారు. వారి అరణ్య ప్రయాణములోని మూడవ నెలలో వారు సీనాయి అరణ్యములో విడిది చేసారు. అక్కడ, సీనాయి పర్వతము నుండి వారు అనుసరించడానికి దేవుడు కొన్ని ఆజ్ఞలను ఇచ్చారు. దానిని మనం పాతనిబంధనగా ఎరుగుదుము (నిర్గమ. 19:40 అధ్యా.) ప్రత్యక్ష గుడారమును నిర్మించమని దేవుడు మోషేకు బోధించారు. దేవుడు మోషేకు ఈ విధంగా చెప్పారు. "నేను వారిలో నివసించునట్లు వారు నాకు పరిశుద్ధ స్థలమును నిర్మింపవలెను, నేను నీకు కనుపరచు విధముగా మందిరము యొక్క ఆ రూపమును దాని ఉపకరణములన్నిటి రూపమును నిర్మింపవలెను" (నిర్గమ. 25:8,9). నిబంధన మందసమును నిర్మించడానికి ప్రత్యేకమైన సలహాలిచ్చారు. (అనగా – ఏ కలప వాడాలి, దాని పొడవు, వెడల్పు, ఎత్తు మున్నగు వివరాలు నిర్గమ. 25:10–22) సన్నిధి రొట్టెల బల్ల (23–30వ) బంగారు దీపవృక్షము (31–40వ) తెరలు (నిర్గమ. 26:1–14) (పలకలు, కుసులు 15–30వ) అడ్డ తెర, వెలుపలి తెర (31–35;

36–37) ఇత్తడి బలిపీఠము 27:1–8. మందిరము యొక్క ఆవరణ నిర్మాణము ఎలా ఉండాలో బోధించారు (27:9–19) ప్రదీపమునకు నూనె (27:20–27) యాజకుడు ధరించవలసిన వస్త్రములను గూర్చి కూడా బోధించారు. ఏఫోదు, నిర్గమ. 28:1–43; ధూపవేదిక 30:1–10; ఇత్తడి గంగాళము 17–21). ప్రతిష్టాభిషేక తైలము, పరిమళ




సంభారము ఏవిధంగా చేయాలో కూడా ప్రభువు వారికి బోధించారు (27–38వ).

ప్రభువు మోషేతో ఇలా అన్నారు – “బెసలేలు అను పేరుగల వానిని పిలిచితిని, విచిత్రమైన పనులను కల్పించుటకును, బంగారుతోను, వెండితోను, ఇత్తడితోను పని చేయుటకును, సమస్త విధములైన పనులను చేయుటకును, వానిని దేవుని ఆత్మ పూర్ణునిగా చేసియున్నాను. (నిర్గమ. 31:1–11) ప్రత్యక్ష గుడారము యొక్క పని కొరకు నిర్మాణము కొరకు అవుసరమైన సామగ్రిని సమకూర్చుటకు సమాజమునకు ఆజ్ఞాపించబడెను. ఎవని హృదయము వానిని రేపెనో, ఎవని మనస్సు వానిని ప్రేరేపించెనో వారందరు వచ్చి, ప్రత్యక్షగుడారము యొక్క పనికొరకు దాని సమస్త సేవ కొరకు ప్రతిష్ఠిత వస్త్రముల కొరకును యెహోవాకు అర్పణను తెచ్చిరి (నిర్గమ. 1–21) వారు పని అంతయు ఏడు నెలలలో ముగించిరి. మోషే చేయవలెనని యెహోవా ఆజ్ఞాపించిన పనులన్నిటిని మోషే ఆ విధముగా చేసాడు.

రెండవ సంవత్సరమున మొదటి నెలలో మొదటి దినమున మందిరము నిలువ బెట్టబడెను. ఇశ్రాయేలీయులు తమ అరణ్య యాత్రలో వారి ఆరాధన కొరకు మోయుటకు అనుకూలమైన ఈ గుడారము లేదా ఈ మందిరమును ఉపయోగించిరి. అది ఆ విధముగా సుమారు 500 సం॥లు ఆరాధన కొరకు వాడబడినది. నిబంధన మందసము మీదనున్న కరుణాపీఠము నుండి దేవుడు వారితో మాట్లాడేవారు. వెలుపటి ఆవరణమును 150 అడుగుల పొడవు 75 అడుగుల వెడల్పు గల చతుర్భుజకంచెను వేసెను. జంతుబలుల కోసం ఒక ఇత్తడి బలిపీఠము, యాజకులు మందిరములోనికి ప్రవేశించక పూర్వం తమను కడుగుకొనులాగున ఒక గంగాళము అచ్చట ఉంచబడెను. గుడారమునకు రెండు భాగములు కలవు. 1. పరిశుద్ధ స్థలం అందులో ఏడు ప్రదీపము లతో కూడిన బంగారు ధూపవేదిక, సన్నిధి రొట్టెల బల్ల (రొట్టె దేవుని సన్నిధిని తెలుపును)


ధూపవేదిక. 2. అంతర్భాగము అతి పరిశుద్ధ స్థలము అనబడును. ఈ రెండు భాగములు ఒక అడ్డతెర ద్వారా వేరు చేయబడినవి. దీనిలో ఒకే ఒక్క వస్తువు ఉంది, అది నిబంధన మందసము. ఈ మందసము యొక్క మూత కరుణాపీఠము అనబడును. దీనిపైన ఎదురెదురుగానున్న బంగారు కెరూబులు రెక్కలు విప్పినట్లుండెను. ఈ మందసములో పది ఆజ్ఞలు గల రాతి పలకలు, మన్నా కలిగిన ఒక బంగారు పాత్ర, చిగురించిన అహరోను కర్ర (సంఖ్యా. 17:10) కలవు. ప్రభువు వారితో కరుణా పీఠము నుండి మాట్లాడేవారు. ప్రాయశ్చిత్తదినమందు మాత్రమే ప్రధాన యాజకుడు, సంవత్సరమునకు ఒకసారి గుడారము యొక్క పరిశుద్ధ స్థలములో ప్రవేశింపవలెను.

అరణ్యయాత్రలో గుడారము ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి మారుతూ ఉన్నందు వల్ల (సంఖ్యా. 33) వారు బసచేసిన స్థలము మధ్యలో ప్రత్యక్షగుడారమును ఉంచి దానిచుట్టు, బాధ్యతవహించు లేవీయులు ఉండవలెను. తరువాత నలు ప్రక్కల సూచింపబడిన మిగిలిన గోత్రములకు చెందినవారు క్రమ పద్ధతిలో దిగవలెను. అది ఇశ్రాయేలు ప్రజల జీవితంలో చాలా ప్రాముఖ్యత వహించింది. కనాను జయించిన తరువాత




ప్రత్యక్ష గుడారము షిలోహునకు, తరువాత నోబునకు గిబియోనుకు తరువాత దేవాలయ నిర్మాణము పూర్తయినపుడు యెరూషలేమునకు మార్చబడినది. యాజకులు నిబంధన మందసమును మిగిలిన సామగ్రిని దేవాలయమునకు తీసుకొని వచ్చిరి. (1రాజులు 8:1-11). యెరూషలేములో సొలొమోను నిర్మించిన గంభీరమైన దేవాలయము సుమారు 500 సం॥లు ఉంది. సుమారు 24 గురు రాజులు పాలించారు. దక్షిణ రాజ్యమయిన యూదా, దావీదు, సొలొమోను, ఆసా, యోషియా, అమజ్యా, హిజ్కియా, యోషియా వంటి మంచి రాజులను కలిగి ఉంది. మిగిలిన వారు చెడ్డరాజులు. ఉత్తర రాజ్యములోని 19 మంది రాజులు తిరుగుబాటుదార్లు, అవిధేయులు, చెడ్డవారు. అస్సీరియనులు దాడిచేసి వారిని బంధీలుగా తీసికొనిపోయారు. ప్రవక్తయైన యిర్మియా ప్రవచించినట్టు, బబులోను రాజైన నెబుకద్నెజరు, యూదారాజ్యంపైకి దాడి జరిపి,

దేవాలయమును దోచుకొని, దానిని కూలద్రోసి ఇశ్రాయేలీయులను బబులోనుకు చెరగా తీసికొని పోయాడు. అతడు దేవాలయమును పడగొట్టి బంగార మంతటిని యెత్తికొనిపోయెను (2 రాజులు 24:13; యిర్మీయా 20:5) 70 సం॥ల చెర తరువాత, పర్షియా రాజైన సైరస్ వారిని విడుదల చేసి తిరిగి యెరూషలేముకు పంపించివేసాడు (ఎజ్రా 1:1–4). దేవాలయము తిరిగి నిర్మింపబడింది, ఇది రెండవ పర్యాయము (ఎజ్రా 6అధ్యా) (క్రీ॥పూ॥ 515) యేసు ప్రభువు భూమిపైనున్న కాలంలో ఉన్న దేవాలయము రోమా రాజైన హేరోదు నిర్మించినది, అది క్రీ॥శ॥ 70లో టైటస్ రాజుచే పడగొట్టబడింది. యెహోవా దేవుడు ప్రవక్తయైన యిర్మీయా ద్వారా ఇలా అన్నారు – "ఇదిగో నేను ఇశ్రాయేలు వారితోను యూదావారితోను క్రొత్త నిబంధన



చేయు దినములు వచ్చుచున్నవి; అది ఐగుప్తులోనుండి వారిని రప్పించుటకై నేను వారిని చెయ్యి పట్టుకొనిన దినమున వారి పితరులతో నేను చేసిన నిబంధన వంటిది కాదు; నేను ఇశ్రాయేలు వారితోను, యూదా వారితోను చేయబోవు నిబంధన ఇదే – వారి మనస్సులలో నా ధర్మవిధి ఉంచెదను, వారి హృదయము మీద దాని వ్రాసెదను, నేను వారికి దేవుడనైయుందును, వారు నాకు జనులగుదురు". (యిర్మీయా 31:31–33; హెబ్రీ 8:8–12) యేసు ప్రభువు ఈలోకానికి వచ్చి, సిలువ మరణము పొంది పునరుత్థానుడై తిరిగి లేచినపుడు ఈ క్రొత్త నిబంధన ఏర్పడింది. క్రీ॥శ॥ 33లో పెంతుకోస్తు దినమున అది ప్రారంభమయింది. యెరూషలేములో ఈ నూతన నిబంధన అనేదే క్రొత్త నిబంధన అని మనకు తెలియును. దేవాలయము కంటె గొప్పవాడిక్కడ ఉన్నాడు" అని ప్రభువే అన్నారు (మత్తయి 12:6) నిర్గమ. 25:8లో యెహోవా మోషేతో ఇలా అన్నారు "నేను వారిలో నివసించునట్లు వారు నాకు పరిశుద్ధ స్థలమును నిర్మింపవలెను". యేసు అంటే "ఇమ్మానుయేలు" అనగా దేవుడు మనకు తోడు అని అర్థము (మత్తయి 1:23; 18:20) ప్రత్యక్ష గుడారమునకు ఒక ద్వారముంది. యేసు ప్రభువు అన్నారు "నేనే ద్వారమును, నా ద్వారా ఎవడైన లోపల ప్రవేశించిన యెడల వాడు రక్షింపబడును". (యోహాను 10:9) ఎవరైతే ద్వారములోనికి ప్రవేశిస్తారో వారు (సంఘములోనికి, అపో.కా. 2:47)

గుడారము చుట్టునున్న తెర పరిశుద్ధ స్థలమును వెలుపలి భాగము నుండి వేరు చేసినట్లు వారు లోకము నుండి వేరు చేయబడతారు. (2కొరింథీ 6:16-18) యేసు ప్రభువు మన బలిపీఠము, (హెబ్రీ 13:10) మన పాపములను తీసుకొను పోవు బలి గొర్రెపిల్ల ఆయనే. (యోహాను 1:29) ప్రత్యక్ష గుడారములోని లోపలి గదిలోని ఏడు కొమ్మలు గల బంగారు దీపవృక్షము (యోహాను 8:12) 12 పొంగని రొట్టెలు గల సన్నిధి రొట్టెల బల్ల (మత్తయి 18:20) ఇవి దేవుని సన్నిధిని, దేవుని పరిమళ బలి యర్పణను సూచించుచున్నవి (ఎఫెసి 5:1) అడ్డ తెర పరిశుద్ధ స్థలమును అతి పరి శుద్ధ స్థలమునుండి వేరుచేయుచున్నది. పరిశుద్ధ స్థలము సంఘమునకు, అతి పరిశుద్ధ స్థలము పరలోకమునకు సూచనగా నున్నవి. మన పరలోకపు తండ్రి వద్దకు మార్గమును చూపుతూ ఈ అడ్డతెర, యేసుప్రభువు యొక్క మరణ సమయంలో పైనుండి క్రిందకు చినిగిపోయినది. అతి పరిశుద్ధ స్థలములో ఒక్క నిబంధన మందసము మాత్రమే ఉంది. దేవుడు స్వయంగా ఆయన చేతితో వ్రాసిన 10 ఆజ్ఞలు గల రెండు రాతి పలకలు, మన్నా



కలిగిన బంగారు పాత్ర, చిగురించిన అహరోను కర్ర అందులో ఉన్నవి. యాజకుల వస్త్రధారణను గురించి దేవుడు వివరంగా తెలిపారు (నిర్గమ. 28:30-43; గలతీ 3:27). అరణ్యములో ఇశ్రాయేలు ప్రజలు యెహోవా దేవునికి వ్యతిరేకముగా సణిగినపుడు దేవుడు తాపకరములైన సర్పములను వారి మీదికి పంపారు, ఫలితంగా సర్పము కాటుకు అనేకమంది మరణించారు. వారు పశ్చాత్తాపపడినపుడు మోషే వారి కొరకు ప్రార్థించగా, దేవుడు తాపకర సర్పము వంటి ప్రతిమను తయారు చేసి దానిని స్తంభము ఉంచితే సర్పము కాటుకు గురయినవారు దానివైపు చూస్తే బ్రతుకుతారు అని మోషేతో చెప్పారు. కాబట్టి మోషే ఇత్తడి సర్పమొకటి చేయించి స్తంభము మీద దానిని పెట్టెను. అప్పుడు సర్పము కాటు తినిన ప్రతి వాడు ఆ యిత్తడి సర్పమును నిదానించి చూచినందున బ్రతికెను (సంఖ్యా. 21:4-9) హిజ్కియా రాజు ఆ యిత్తడి సర్పమును చిన్నాభిన్నము చేసేంత వరకు అది దేవాలయములోనే ఉండెను. (2రాజులు 18:4) "అరణ్యములో మోషే సర్పమును ఏలాగు ఎత్తెనో, అలాగే విశ్వసించు ప్రతివాడును నశింపక ఆయన ద్వారా నిత్యజీవము పొందునట్లు


మనుష్యకుమారుడు ఎత్తబడవలెను" అని యేసుప్రభువు చెప్పారు (యోహాను 3:14,15) పాతనిబంధన అనేది కేవలం ఇశ్రాయేలు ప్రజలకు మాత్రమే (ద్వితి. 5:3; యిర్మీయా 31:31-34) కాని లోకంలోని సమస్త జాతి ప్రజల కొరకు దేవుడు ఒక నూతన నిబంధనను ఏర్పరిచారు. (మత్తయి 28:18,19) మొదటిగా మార్పుచెందిన అన్యులు, కొర్నేలి అతని ఇంటివారు. అన్యజనులకు సువార్త ప్రకటించుటకు దేవుడు అపో. పౌలును ఏర్పరచుకున్నారు (అపో.కా. 9:15) ఎక్కడ ఇద్దరు ముగ్గురు కూడుతారో వారిమధ్య నేనుంటానని" యేసుప్రభువన్నారు. (మత్తయి 18:20; 1తిమోతి 3:15; 1కొరింథీ 3:16; 16:19) పాపము యొక్క తీవ్రతను తెలుపుటకు పాతనిబంధన ఈయబడింది. పాపము మరణమును తెస్తుంది (గలతీ 3:24) అయితే క్రీస్తు రాబోవు చున్న మేలుల విషయమై ప్రధాన యాజకుడుగా వచ్చి, తానే నిత్యమైన విమోచన సంపాదించి, హస్తకృతము కానిది, అనగా ఈ సృష్టి సంబంధము కానిదియు, మరి ఘనమైనదియు, పరిపూర్ణమునైనదియు నైన గుడారము ద్వారా... స్వరక్తముతో పరిశుద్ధ స్థలములో ప్రవేశించెను" (హెబ్రీ 9:11,12). "ధర్మశాస్త్రము రాబోవుచున్న మేలుల ఛాయగలదియే గాని ఆ వస్తువుల యొక్క నిజస్వరూపము గలది కాదు" (హెబ్రీ 10:1) క్రైస్తవులమయిన మనం నూతన ధర్మశాస్త్రమును సీనాయి పర్వతము నుండి పొందలేదు (హెబ్రీ 12:18 లేదా పాతనిబంధన) గాని క్రీ॥శ॥ 33లో సీయోనులో లేదా యెరూషలేములో స్థాపింపబడిన దేవుని సంఘము నుండి పొందియున్నాము. "స్పృశించి తెలిసికొనదగినట్టియు మండుచున్నట్టియు కొండకును... ఆ దర్శన మెంతో భయంకరముగా నున్నందున... ఇప్పుడైతే సీయోనను కొండకును జీవముగల దేవుని పట్టణమునకును... సంపూర్ణ సిద్ధి పొందిన నీతిమంతుల ఆత్మల యొద్దకును, క్రొత్త నిబంధనకు మధ్యవర్తియైన యేసునొద్దకును హేబేలుకంటె మరి శ్రేష్ఠముగ పలుకు ప్రోక్షణ రక్తమునకును మీరు వచ్చియున్నారు... అందువలన మనము నిశ్చలమైన రాజ్యమును పొంది, దైవ కృపకలిగియుందము. ఆ కృప కలిగి వినయ భయభక్తులతో దేవునికి ప్రీతికరమైన సేవ చేయుదము, ఏలయనగా మన దేవుడు దహించు అగ్నియై యున్నాడు" (హెబ్రీ 12:18-29; నిర్గమ. 24:17).

*- కబితా గూటం*

# 9. దేవుని వాక్యము

## (The Word of God)

*J.C. Choate*



లేఖనముల నిచ్చుట ద్వారా దేవుడు మానవ జాతిని నిజముగా దీవించారు. ప్రతివాడు దీనిని గుర్తించి దేవునికి కృతజ్ఞత చెల్లించుట యుక్తము. వాటిని ధ్యానించి, వాటి ప్రకారము జీవించుట ఎంతో మేలు. మానవుడు ఎంత గొప్ప తెలివిగలవాడైనను సరే, దేవుని వాక్యబయల్పాటు అక్కరలేనివాడు కాజాలడు

ఈ లోకం ఎరిగిన వాటిలో బైబిలు అత్యంత గొప్ప గ్రంథము. దానికి అనేక కారణములున్నవి. అనేక శతాబ్దాలుగా వ్రాయబడియున్న గ్రంథముల సంపుటి అది. అయినను అది ఎప్పుడు కాలానికి అనుగుణంగానే యుంటాది. అన్ని కాలములలోను ప్రయోజనకరమైన గ్రంథము అది. దానికున్న శత్రువులనేకులు గాని వారందరినీ మించి జీవించుచునే యున్నది. ప్రతి యుద్ధములోను అది విజయాన్ని సాధిస్తునే యున్నది. ప్రతి సంవత్సరము విరివిగా అమ్ముడగుచున్న గ్రంథము అది. అనేక గ్రంథములు వస్తుపోతూనే ఉంటాయి గాని బైబిలు మాత్రం మార్పులేనిదైయున్నది.

లేఖనములు అంత గొప్పవి ఎందుకంటే అవన్నియు దేవుని ఆత్మ ప్రేరణ వలన వ్రాయబడినవి. దానిలోని ప్రతిమాట దైవావేశముచే లిఖించబడెను. దానిలోని ప్రతి మాట దైవికము. అందువలన దానిలోని ఏమాటగాని, ఏ భాగముగాని కల్పితమని భావించనక్కర్లేకుండా దానినంతటిని మనం విశ్వసించవచ్చును. "ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛనుబట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మవలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి" (2పేతురు 1:21). అపో. పౌలు కూడా పేతురు వలె ఇట్లు చెప్పుచున్నాడు. "దైవ జనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమైయున్నది" (2తిమోతి 3:16-17). గనుక దేవుని వాక్యమును సంశయించక దానిని విశ్వసించు బైబిలులోని ఏ వాక్యమును శంకించినా, దానినంతటిని శంకించిన యట్లేయగును.

ప్రతి లేఖనము దైవావేశముచే కలిగినందున దానిని అట్లే గౌరవించవలెను. దానికి కలుపుటకుగాని, దానినుండి తీసివేయుటకు గాని మానవునికి అధికార మీయబడలేదు. దానికి బదులుగా వేరొకటి యుంచుటకుగాని అనుమతి ఇయ్యబడ లేదు. నిజానికి దానిని గూర్చి యోహాను ద్వారా దేవుడిట్లు హెచ్చరిక జారీచేసారు. "ఈ గ్రంథమందున్న ప్రవచన వాక్యములను విను ప్రతివానికి నేను సాక్ష్యమిచ్చునది ఏమనగా - ఎవడైనను వీటితో మరి ఏదైనను కలిపిన యెడల ఈ గ్రంథములో వ్రాయబడిన తెగుళ్ళు దేవుడు వానికి కలుగజేయును. ఎవడైనను ఈ ప్రవచన గ్రంథమందున్న వాక్యములలో ఏదైనను తీసివేసిన యెడల దేవుడు ఈ గ్రంథములో వ్రాయబడిన జీవ వృక్షములోను పరిశుద్ధ పట్టణములోను వానికి పాలు లేకుండ చేయును" (ప్రకటన 22:18,19). అపో. పౌలు కూడ ఇట్లు చెప్పుచున్నాడు "మేమిది వరకు చెప్పిన ప్రకారము మరిప్పుడును మరల చెప్పుచున్నాను; మీరు అంగీకరించిన సువార్తగాక మరియొకటి యెవడైనను మీకు ప్రకటించిన యెడల వాడు శాపగ్రస్థుడవును గాక" (గలతీ 1:9) గనుక దేవుని వాక్యము విషయములో మనం కడు జాగ్రత్త కలిగియుండాలి. లేనియెడల కలుగు పరిణామములు తీవ్రమైనవి.

దేవుని వాక్యము శక్తివంతమైనది. దానిని నమ్మి, లోబడు వారందరినీ రక్షించు శక్తిగలది అది (యోహాను 8:32; 17:17). అది ఒకని ఆత్మను రక్షించుటయే గాక,

అతనిని వెలుగు మార్గములో నడిపించును. రాబోవు లోకమునకు అతని ఆత్మను సిద్ధపరచును (కీర్తన 119:105; ప్రకటన 22:14).

బైబిలు సర్వావస్థలయందు ప్రయోజనకరమైనది. దుఃఖములోయున్న వానిని అది ఓదార్చును, నిరుత్సాహములోయున్న వానికి ప్రోత్సాహమిచ్చును. బలహీనుని బలపరచును, నశించిన వానికి నిరీక్షణనొసగును. ఎవనికైనా ఏ అవసరముండినా, గ్రంథములకు గ్రంథమైన బైబిలు దానిని తీర్చును. ఏదైనా ప్రశ్నయుంటే బైబిలు వానికి జవాబునిచ్చును. మానవుడెక్కడి నుండి వచ్చాడో, ఇక్కడ ఎందుకు వున్నాడో, ఎక్కడికి వెళ్ళుచున్నాడో లేఖనములు మనకు తెలియజేయుచున్నవి. బైబిలు మానవునికి మార్గదర్శిగా, దిక్సూచిగా పనిచేయుచున్నది.

దేవుని వాక్యము నిత్యము నిలుచును. అది ఎన్నడు గతించదు. “ఆకాశమును భూమియు గతించునుగాని నా మాటలు ఏమాత్రమును గతింపవు అని యేసు చెప్పెను (మత్తయి 24:35). చివరిగా, బైబిలు మనకు తీర్పు తీర్చును. యేసు ఇట్లు చెప్పారు “నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చు వాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్య దినమందు వానికి తీర్పు తీర్చును” (యోహాను 12:48).

నా మిత్రుడా, దేవుని వాక్యమును విశ్వసించుము. దానిని నీ అనుదిన సహచరిగా చేసికొనుము. దానికి లోబడి నీ జీవితములో దానిని ఏలనీయుము. అది నిన్ను ఈ లోకములోను, రాబోవు లోకములోను కూడ ఆశీర్వదించును. దేవుని వాక్యము నిత్యము నిలుచునని గుర్తుంచుకొనుము. ఒకానొక దినమందు అది లోకమునకు తీర్పు తీర్చును. దేవుని వాక్యము రక్షించగలదు, గాని అది ఖండించగలదు కూడ!

*– జె.సి. ఛోట్*

# 10. మనం దేవుని కంటే జ్ఞానులమా?

## (Are we wiser than God?)

***Tom L. Childers***



తప్పిపోయిన కుమారుని ఉదంతములో చిన్న కుమారుడు ఆస్థిని దుర్వినియోగం చేస్తాడని తెలిసికూడా దానిని ఎందుకు అతనికిచ్చేసాడో తెలుసా? ఈ ఉపమానములో తండ్రి దేవుని సూచించుచున్నాడు. దేవుడు మానవులందరికీ నైతిక స్వేచ్ఛను అనుగ్రహించారు. మంచి చెడులను ఎంపిక చేసికొనే శక్తిని ఆయన మనకిచ్చారు. మనం మంచినే ఎంచుకోవాలని, చెడును ఎంచుకొంటే కలిగే ఫలితాలను గూర్చి ఆయన పదే పదే మనలను హెచ్చరించారు.

అదే రీతిగా వయస్సు వచ్చిన తమ పిల్లల నిర్ణయాలను తల్లిదండ్రులు గౌరవించాలి. అయితే బాల్యదశ నుండి తల్లిదండ్రులు పిల్లలకు మంచిని బోధించాలి. మంచి మాదిరి నెలకొల్పాలి, హెచ్చరించాలి, క్రమ శిక్షణ బోధించాలి. నైతికతతో వారిని నడిపించాలి. అయితే ఆ బిడ్డ పెద్దవాడై గూడు విడచిన పక్షివలె తన దారిని వెదుకుటకద్దు

అది సులభతరమైన సమయము కాదు. తల్లిదండ్రులు ఆ ఎడబాటును తట్టుకోలేక దానిని వాయిదా వేయ జూస్తారు. కొందరు అట్టి నిర్ణయాన్ని గైకొనరు. వారి జీవితం

దుర్భరమవుతాది. బైబిలు ఇట్లు చెప్పుచున్నది. “కాబట్టి పురుషుడు తన తండ్రిని తల్లిని విడచి తన భార్యను హత్తుకొనును. వారు ఏక శరీరమైయుందురు” (ఆది. 2:24).

పిల్లల జీవితాంతము వరకు తల్లిదండ్రులు బాధ్యులైయుండాలని దేవుడెన్నడు కోరలేదు. పెరిగి పెద్దవారైన తమ బిడ్డలను తల్లిదండ్రులు పెంచుతూ యుండాలని దేవుడు ఎన్నడు కోరలేదు. పెద్దవారైన పిల్లలు తమ జీవితాన్ని తామే నడపుకోవాలి. తల్లిదండ్రులు అట్టి బాధ్యతను వారికే అప్పగించేయాలి. అందువలన తప్పిన కుమారుని తండ్రి ఆ చిన్న కుమారుని జీవిత బాధ్యత వానికే అప్పగించేసాడు. దానినుండి మనం దిగువ పాఠములను నేర్చుకొనవచ్చును.

1. నేను నీ తండ్రిని, నిన్ను ప్రేమించుచున్నాను. అయినను నీవు మంచినే చేయాలని నేను బలవంతము చేయలేను.
2. నీకు వచ్చే డబ్బు యిదిగో. దాని బాధ్యత ఇప్పటి నుండి నీదే. దానితో నీవేమి చేయాలో చెప్పే బాధ్యత ఇక నాదికాదు.
3. నీవు దుర్వినియోగం చేస్తే దాని పర్యవసానము నీవే అనుభవించాలి. అయినను నీకు సహాయం చేయుటకు నేను ఎల్లప్పుడు సిద్ధమే. అయితే నీకు డబ్బును ఇక యేమీ పంపలేను. నీ ఆస్తి నీకిచ్చేసాను. నీ క్రియలకు బాధ్యుడవు నీవేయని అంగీకరిస్తే క్షమాపణ, సహాయము నీకు ఎప్పుడయినను లభించును.

మనం మన బిడ్డలను నిజముగా ప్రేమించుచున్న యెడల వారు నిర్ణయించుకొనే శక్తిని గౌరవించెదము. వారి నిర్ణయము ఒకవేళ సరియైనది కాకపోయినను దానిని గౌరవిస్తాము!

*– టామ్ చైల్డర్స్*

# 11. మనము దేవుని ప్రేమించుచున్నామా?

## (Do we love God?)

***Therman Hodge***



క్రైస్తవులు దేవుని ప్రేమను గూర్చి తరుచు చెప్పుచుయుంటారు. అయితే ఆయనను ప్రేమించడం అంటే ఏమిటి? నీ ప్రేమ ఒక భావయుక్త ప్రేరణా లేదా అనుభవమా? ప్రేమలో యుండుటకు లేదా దానినుండి బయటపడుటకు అదొక స్థితియా? దేవుని యెడల మన ప్రేమ ఎట్లు వ్యక్తపర్చాలో యేసు యోహాను 14:15లో మనకు చెప్పి యున్నారు. "మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు" అని ఆయన చెప్పారు. దీనిని బట్టి దేవుని యెడల మన ప్రేమ ఒక భావము కాదు గాని, నిజమైన ప్రేమ ఆయన ఆజ్ఞలకు లోబడునట్టిది. దిగువనీయబడిన ప్రశ్నల వలన మనము నిజముగా దేవుని ప్రేమించుచున్నామో లేదో తెలియజేయును.

**మన జీవితంలో దేవునికి మొదటి స్థానము నిచ్చుచున్నామా?** నిజముగా దేవుని ప్రేమించుచున్న యెడల మాటలలోగాని చేష్టలలో దానిని చూపింతుము. మన జీవితాల్లో ఆయనకు ప్రధమ స్థానము నిచ్చెదము. "మొదట దేవుని రాజ్యమును నీతిని వెదకుడి" యని ఆయన చెప్పారు (మత్తయి 6:33). అంటే మన జీవితాలలో మొదటి స్థానాన్ని దేవునికీయాలి. మన కుటుంబము, ఉద్యోగము, బంధువుల మిత్రులందరి కంటె ప్రధమ స్థానము ఆయనకియ్యాలి. మనం చేయునదంతటికీ ఆయనే కేంద్రమైయుండాలి.

**దేవునికి కానుకలిచ్చుటకు మనం సంతోషించెదమా?** మన ఆదాయములో కొంత భాగము దేవునికిచ్చే తరుణము మనకనుగ్రహింపబడినది. దానిని ప్రతి ఆదివారము ఇయ్యాలి (1కొరింథీ 16:1–2). ప్రజలు తమ బిడ్డల క్షేమార్థమై తమకున్న దానినంతయు వెచ్చించుటకు వెనుకాడరు. ఎందువలన? వారిని ప్రేమించుచున్నందు వలన. అయితే దేవునికి తమ కానుకలిచ్చేసరికి ప్రజలు చాల ఇబ్బందిపడ్తారు. ఎందువలన? బహుశా వారు దేవుని అంతగా ప్రేమించుట లేదేమో!

**దేవునితో మాట్లడుటకు మనం సంతోషించెదమా?** ప్రజలు తాను ప్రేమించువారితో మాట్లాడుటకు ఎంతో ఇష్టపడతారు. వారితో మాట్లాడుటకు పలు సాధనాలను వాడతారు. అయినను అనేకులు దేవునికి ప్రార్థించుటకు కష్టపడతారు. మనం అనుదినం దేవునికి ప్రార్థించాలి. ప్రార్థన ద్వారా మనం ఆయనతో సంభాషిస్తాము. ఇది క్రైస్తవునికున్న గొప్ప తరుణము. అయితే దేవునితో సత్సంబంధము లేనివారు ప్రార్థించుటకు కష్టపడతారు. క్రైస్తవులు దేవునితో సత్సంబంధము కలిగియున్న వారైతే ప్రార్థనలో ఎక్కువ సమయమును గడుపుదురు.

**దేవుని మాటలు వినడానికి ఆసక్తి కలిగియున్నామా?** మేము దేవుని చాల ప్రేమించు చున్నామని అనేకులు చెబుతారుగాని ఆయన మాటలను వినడానికి ఇష్టపడరు. దేవుడు తన వాక్యము ద్వారా మనతో మాటలాడుచున్నారు. దేవుడు నాతో మాటలాడగోరిన యెడల నేనాయన గ్రంథాన్ని చదవాలి (2తిమోతి 2:15). నేనాయన గ్రంథాన్ని చదువుట ద్వారా ఆయన చిత్తాన్ని బాగుగా గ్రహించుకోగలను. ఆయనకు మరింత దగ్గరగా చేరుకోగలను. ఈ రీతిగా దేవుని యెడల నాకున్న ప్రేమ మరింత ఎక్కువగును.

గనుక నేను దేవుని ప్రేమించుచున్నానని నీవు చెప్పక ముందు వట్టి మాటలే గాక దానిలో యేమేమి ఇమిడియున్నవో గ్రహించుకొనాలి. మార్కు 12:28–30లో ఇట్లున్నది. "శాస్త్రులలో ఒకడు వచ్చి వారు తర్కించుట విని ఆయన వారికి బాగుగా ఉత్తరమిచ్చెనని గ్రహించి, ఆజ్ఞలన్నిటిలో ప్రధానమైనదేదని యడిగెను. అందుకు యేసు – ప్రధానమైనది ఏదనగా, ఓ ఇశ్రాయేలూ వినుము మన దేవుడైన ప్రభువు అద్వితీయ ప్రభువు. నీవు నీ పూర్ణ హృదయముతోను నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణ వివేకముతోను, నీ పూర్ణ బలముతోను దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునదియే ప్రధానమైన ఆజ్ఞ"యని చెప్పెను.

*– థెర్మన్ హాడ్జ్*

# 12. విశ్వాసము

## (Belief)

*Allen Webster*




లేఖనముల ప్రకారము విశ్వాసము అత్యవుసరము. ఈ యంశముపైనే పాత, క్రొత్త నిబంధనలు ఆధారపడియున్నవి. "నీతిమంతుడు విశ్వాస మూలముగా బ్రతుకును (హబక్కూకు 2:4; రోమా 1:17). ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బైబిలు వచనము ఇట్లు చెప్పుచున్నది : "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవాని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" (యోహాను 3:16). పరలోకపు రాజైన యేసే ఇట్లు చెప్పారు : "నేను ఆయనని మీరు విశ్వసింపని యెడల మీరు మీ పాపములలోనే మరణింతురు" (యోహాను 8:24).

సూక్ష్మంగా చెప్పుకోవాలంటే రక్షించునట్టి విశ్వాసము యేసు ప్రభువునందు విశ్వాసముంచి, ఆయన కోరు దానిని చేయుటకు నమ్ముతాడు. థేయర్ యొక్క గ్రీకు ఇంగ్లీషు డిక్షనరీ విశ్వాసమును ఇట్లు నిర్వచించుచున్నది :

– యేసుక్రీస్తు దేవుని కుమారుడనే ప్రగాఢమైన నమ్మకము.

– ఆయనే ప్రభువని నమ్ముట, ఆయనతో సంధించుట.

– ఆయన ఆజ్ఞలకు లోబడుట.

విశ్వాసములో మూడు అంశములు నిర్లిప్తమైయున్నవి. వాస్తవాలను అంగీకరించును. ఆ వాస్తవాలను నమ్మను మరియు వాటి ప్రకారము నడుచుకొనును, మనుష్యుని తత్వమంతయు విశ్వాసములో ఇమిడియున్నది. బైబిలు బోధించు విశ్వాసమును కలిగియుండి క్రైస్తవుడగుటలో మూడు అంశములు నిర్లిప్తమైయున్నవి : అతని వివేచన, భావములు, మరియు అతని చిత్తము.

**యేసు ప్రభువు దేవుని కుమారుడనే నమ్మికతో రక్షించే విశ్వాసము ప్రారంభమగును:** నజరేయుడైన యేసును గూర్చిన ప్రాథమిక వాస్తవములను ఒకడు రక్షింపబడుటను తెలిసికోవాలి. రెండువేల సంవత్సరముల క్రితము ఆయన ఈ లోకములో ఉద్భవించారు. ఈ వాస్తవములు క్లిష్టమైనవి కావు, వాటిని గూర్చి సుదీర్ఘమైన పఠన కూడ అక్కరలేదు. మూడు ప్రాథమిక వాస్తవములను గూర్చి మనము నమ్మకము కలిగియుండాలి.

**దేవుడు :** దేవుని కుమారునియందు విశ్వాసముంచాలంటే మొదట మనము దేవుని యందు నమ్మిక కలిగియుండాలి. “ఏలయనగా విశ్వాసము లేకుండా ఎవడును దేవునికిష్టుడైయుండుట అసాధ్యము, ఆయన యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకు వారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను” (హెబ్రీ 11:6).

1) మనము దేవుడున్నాడని నమ్మవలెను. 2) ఆయన ఈవులనిచ్చు వాడని నమ్మవలెను, ఆయనను వెదకు వారి యెడల ఆయన ప్రేమ కలిగియున్నాడని నమ్మవలెను.

**యేసుక్రీస్తు:** ఒకడు యేసుక్రీస్తును గూర్చిన కొన్ని వాస్తవములు తెలిసికొని యుండాలి; ఆయన జననము, జీవితము, బోధలు, అద్భుతములు, ప్రవర్తన, మరణము, సమాధి, పునరుత్థానములను గూర్చిన ప్రాథమిక సత్యములను ఎరిగియుండాలి. బైబిలును చదువుట ద్వారానే, ముఖ్యముగా మత్తయి, మార్కు, లూకా, యోహాను సువార్తలను చదువుట ద్వారా ఈ వాస్తవములు మనము తెలిసికొనగలము (రోమా 10:17). యోహాను ఇట్లు చెప్పుచున్నాడు : “ఆయన యందు విశ్వాసముంచు వానికి తీర్పు తీర్చబడదు, విశ్వసించని వాడు దేవుని అద్వితీయ కుమారుని నామమందు విశ్వాస ముంచలేదు గనుక వానికి ఇంతకు మునుపే తీర్పు తీర్చబడెను” (యోహాను 3:18; 3:16; 8:24).

**సువార్త :** (1కొరింథీ 15:1-4). మన ప్రభువు పరలోకమున కారోహణుడు కాక ముందు తన అపొస్తలులతో, "మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి; నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును, నమ్మనివానికి శిక్ష విధింపబడును" (మార్కు 16:15,16). ఒకడు తెలిసికొనవలసినదంతా బైబిలులోనే యున్నది.

**రక్షించునట్టి విశ్వాసము రక్షణ కొరకు యేసును నమ్మునట్లు నడిపించును :** రుజువులు లేకుండా నమ్ముట కాదు గాని, నిస్సందేహముగా కలిగియుండు నమ్మికయే విశ్వాసమని ఒకాయన చెప్పారు "విశ్వాసమనగా నిరీక్షింపబడు వాటి యొక్క నిజ స్వరూపమును, అదృశ్యమైనవి యున్న వనుటకు రుజువునైయున్నది" (హెబ్రీ 11:1). రుజువులపై ఆధారపడి ఫలితము దక్కుననే నిర్ధారణయే విశ్వాసము. విశ్వాసము నమ్మకము, ఎరుగుట (2కొరింథీ 5:11).

**జ్ఞాన యుక్తమైన విశ్వాసము ఒక్కటే రక్షించదు :** కొందరు నజరేయుడైన యేసు జీవించారని, ఆయన దేవుని కుమారుడని అంగీకరిస్తారు గాని ఆయనను గాని ఆయన మాటలను గాని వారు నమ్మరు. దయ్యములు కూడ ఆయనను నమ్మును (యాకోబు 2:19) గాని వాటిని పరలోకములో మనము చూడము. నేను గాంధీని నమ్ముదును గాని గాంధీయుడను కాను. అనగా దీని తేడా యేమిటి? గాంధీయుండెనని నమ్మినా, ఆయనను వెంబడించుటకు నిశ్చయించుకోలేదు. రక్షణ నిమిత్తము నేను యేసును నమ్ముదును.

**రక్షించే విశ్వాసము విధేయతలో పూర్ణమగును :** "వారికి ప్రకటింపబడినట్లు మనకును సువార్త ప్రకటింపబడెను, గాని వారు వినిన వారితో విశ్వాసము గలవారై కలిసి యుండలేదు గనుక విన్న వాక్యము వారికి నిష్ ప్రయోజనమైన దాయెను" అని హెబ్రీ 4:2 చెప్పుచున్నది. విధేయత చూపని విశ్వాసమును బైబిలు ఎన్నడు గుర్తించదు; అట్లే విశ్వాసము లేని విధేయతను కూడ అది ఎన్నడు గుర్తించదు అని ఒక పండితుడు చెప్పాడు.

తన్ను తాను అప్పగించుకొనే విశ్వాసము రక్షించే విశ్వాసము (2కొరింథీ 1:7-10). అగ్రిప్పరాజు నమ్మాడు గాని యేసుకు ఆయన అప్పగించుకోలేదు (అపో.కా. 26:27-28). "అధికారులలో కూడ అనేకులు ఆయనయందు విశ్వాసముంచిరి. గాని సమాజములో నుండి వెలివేయబడుదుమేమో యని ఆ పరిసయ్యులకు భయపడి

వారు ఒప్పుకొనలేదు. వారు దేవుని మెప్పుకంటే మనుష్యుల మెప్పును ఎక్కువగా ఆపేక్షించిరి" (యోహాను 12:42-43). వారు రక్షింపబడలేదు (మత్తయి 10:33). "ప్రేమ వలన కార్యసాధకమగు విశ్వాసమే ప్రయోజనకరమగునని" పౌలు చెప్పాడు (గలతీ 4:6). "క్రియలు లేని విశ్వాసము మృతము" అని యాకోబు చెప్పాడు (యాకోబు 2:26). పాపములో బడి త్రోవ తప్పి యున్నప్పుడు మన దారి మనము వెదుకుకొనుట కంటే యేసుక్రీస్తు దారిలోనికి వచ్చుట మంచిది.

దేవుడు కోరుదానిని చేయు వరకు విశ్వాసము ప్రయోజనకారి కాదు, యాకోబు ఇట్లు చెప్పాడు. "క్రియలు లేకుండా నీ విశ్వాసము నాకు కనపరచుము, నేను నా క్రియల చేత నా విశ్వాసమును నీకు కనపరతును" అని యాకోబు చెప్పాడు (యాకోబు 2:18). విశ్వాసమును గూర్చి కొన్ని సార్లు రెండు అభిప్రాయములు వ్యక్తపరచబడు చున్నవి. ఒకటి – ఒకడు రక్షింపబడుటకు విశ్వాసము అవుసరము, రెండు – ఒకడు విశ్వాసము వలన మాత్రమే రక్షింపబడును.

ఈ రెండు చాలా భిన్నాభిప్రాయములు. మొదటిది లేఖనములను బట్టి యున్నది. విశ్వాస మూలముగా మనము నీతిమంతులమని తీర్చబడుదుము (రోమా 5:1). రెండవది లేఖనములకు భిన్నమైనది. మనము విశ్వాసము ఒక్కదాని వలననే రక్షింపబడము (యాకోబు 2:24).

రక్షించే విశ్వాసములో మన మనస్సు, భావములు, చిత్తములు ఇమిడియున్నవి. వివాహములో పురుషుడు స్త్రీని చూస్తాడు, ఆమెను ఇష్టపడతాడు. ఇద్దరు మనస్సులో ఒకరితో నొకరు జీవితం అంతా గడుపుకోవాలనుకొంటారు. భావపూర్వకంగా ఇద్దరు ఏకమవుతారు గాని ఒకరికొకరము సరిపోతామా? యని మానసికంగా ఆలోచిస్తారు. చివరకు ఇద్దరు ఇష్టపడి పెండ్లి చేసుకొంటారు.


విశ్వాసము, నమ్మిక అన్ని విషయాల్లోను అత్యవుసరము. దానిని పోగొట్టుకొనవద్దు.

*– ఎలెన్ వెబ్‌స్టర్*

# 13. పాపుల మిత్రుడు

## (Friend of Sinners)

***Royce Frederick***



"ఒకప్పుడు సమస్తమైన సుంకరులును పాపులును ఆయన బోధ వినుటకు ఆయన దగ్గరకు వచ్చుచుండగా పరిసయ్యులును, శాస్త్రులును అది చూచి – ఇతడు పాపులను చేర్చుకొని వారితో భోజనము చేయుచున్నాడని సణగిరి" (లూకా 15:1,2). ఆయన "పాపుల మిత్రుడని" ఆయన శత్రువులన్నారు (మత్తయి 11:19). ఆయన నిమ్న జాతి వారితో సహవాసము చేయుచున్నాడు గనుక ఆయన తక్కువ జాతివాడేయని వారి అభిప్రాయము. నిజానికి వారాయనను సిగ్గుపరచదలచారు, గాని వారి మాటలు ఆయనకు అభివందనలే. అంటరానివారితో యేసు స్నేహము చేసినప్పుడు ఆయన ఎంత గొప్పవాడో తేటతెల్లమగుచున్నది.

**ఆయన అహంభావము గలవాడు కాదు, స్వార్థపరుడు కాదు :** దేవుని కుమారుడైన యేసుక్రీస్తు ఈ లోక ఘనులతోను, ఉన్నత స్థితిలో నున్న వారితోను నివసించి, సహవాసించే హక్కు తప్పక కలిగియుండెను. అయితే ఆయన మనందరినీ రక్షించే నిమిత్తము తన పరలోక గృహమును వీడి వచ్చారు. ఆయన ఉన్నతుల కొరకే కాదు,

దీనుల కొరకును వచ్చారు (మత్తయి 20:28; 2పేతురు 3:9; మార్కు 16:15,16). ఆయన నీ యొక్కయు, నా యొక్కయు మిత్రుడగుటకు యేమి శంకించరు (హెబ్రీ 2:11). "ఆయన మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపము ధరించుకొని తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు ఆయన ఆకారము నందు మనుష్యునిగా కనబడి మరణము పొందునంతగా అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై తన్ను తానే తగ్గించుకొనెను" (ఫిలిప్పీ 2:7,8).

**యేసుక్రీస్తు అత్యంత ఉన్నత విలువలు కలిగినవాడు :** నీ రూపు రేఖలను బట్టి ఆయన నీ విలువలను ఎంచరు. యేసుక్రీస్తు ద్వారా తండ్రియైన దేవుడు సమస్తమును సృజించారు. అంటే ఆయన నిన్ను కూడ సృజించారు (యోహాను 1:1–3; కొలస్సీ 1:16). ఆయనకు నీవు విలువైనవాడవు. ఆయన నిన్ను దేవుని స్వరూపమందు చేసారు.

**యేసుక్రీస్తు నిన్ను రక్షించగోరుచున్నారు :** "నశించిన దానిని వెదకి రక్షించుటకు ఆయన ఈ లోకమునకు వచ్చారు" (లూకా 19:10). మన పాపములు దేవుని నుండి మనలను వేరు చేసాయి (యెషయా 59:2). అవి క్షమింపబడకపోతే దేవుని నుండి మనము నిత్యము వేరైపోతాము. (యోహాను 5:28–29; మత్తయి 25:46; రోమా 6:23). దేవునితో సహవాసము కలిగియుండాలంటే మన పాపములను యేసుచే నిర్మూలించుకోవాలి (రోమా 3:23–26; 6:3–4; 17–18). "తన స్నేహితుల కొరకు తన ప్రాణము పెట్టువాని కంటె ఎక్కువైన ప్రేమ గలవాడెవడును లేడు" (యోహాను 15:13).


**యేసు నిన్ను రక్షింపగోరుచున్నారు :** ఆయన నుండి తప్పిపోయిన క్రైస్తవులకును ఆయన ఇట్లు చెప్పుచున్నారు. "ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపు తీసిన యెడల నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును నాతో అతడును భోజనము చేయుదుము" (ప్రకటన 3:20).

**నీవు వచ్చి ఆయనతో నిత్యము జీవించాలని యేసు కోరుచున్నారు :** ఆయన ఇట్లు చెప్పారు: "నా తండ్రి యింట అనేక నివాసములు కలవు. లేనియెడల మీతో చెప్పుదును. మీకు స్థలము సిద్ధపరచ వెళ్ళుచున్నాను. నేను వెళ్ళి మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నా యొద్ద నుండుటకు మిమ్మును తీసికొనిపోవుదును" (యోహాను 14:1–2). "నా తండ్రి చేత ఆశీర్వదింప బడిన వారలారా, రండి లోకము పుట్టినది మొదలుకొని మీ కొరకు సిద్ధపరచబడిన

రాజ్యమును స్వతంత్రించుకొనుడి” యని ఆయన మనకు స్వాగతము పలుకగోరు చున్నారు (మత్తయి 25:34).

**యేసు నిన్ను ఘనపరచగోరుచున్నారు :** ఈ లోకపు దూషణలు తిరస్కారములు ఎన్నదగినవి కావు. పరలోక ప్రకాశము దగ్గర అని కేవలము తాత్కాలికం (రోమా 8:18; 2కొరింథీ 4:16; 5:1). ఆయన సువార్తను విని దానికి లోబడిన వారికి యేసు గొప్ప ఘనత నీయ సిద్ధపడియున్నారు. “నేను జయించినా తండ్రితో కూడ ఆయన సింహాసనమందు కూర్చుండియున్న ప్రకారము జయించువానిని నాతో కూడ నా సింహాసనమందు కూర్చుండనిచ్చెదను” (ప్రకటన 3:21). యేసు నిజముగా పాపుల మిత్రుడే! అంటే ఆయన నీ యొక్కయు, నా యొక్కయు మిత్రుడే!!

*– రోయస్ ఫ్రెడరిక్*



# 14. పరలోక సహాయము కొరకు ఆవేదన పడు హృదయములు

## (Hurting Hearts Hunting Heaven's Help)

*Keith Parker*



యేమిచేయాలో తోచనప్పుడు నీవేమి చేస్తావు? నీకో సలహా ఇయ్యగోర్తాను – ప్రార్థించు!

నెహెమ్యా అదే పని చేసాడు. ఆ కథ నీకు తెలుసుకదా? నెహెమ్యా రాజు దగ్గరకు వెళ్ళాడు. నీకేమి కావాలని రాజు అతని నడిగాడు. నెహెమ్యా చేసింది నాకు చాలా యిష్టము. రాజుకు జవాబీయక ముందు అతడు ప్రార్థించాడు. ఆ సందర్భాన్ని గూర్చి వినుము : "అప్పుడు రాజు, ఏమి కావలసి నీవు మనవి చేయుచున్నావని నన్నడుగగా, నేను ఆకాశమందలి దేవునికి ప్రార్థన చేసి రాజుతో – నీ సముఖమందు నేను దయపొందిన యెడల, నా పితరుల సమాధులుండు పట్టణమును తిరిగి కట్టునట్లుగా నన్ను యూదా దేశమునకు పంపుదని వేడుకొనుచున్నానని నేను మనవి చేసియుంటిని" (నెహెమ్యా 2:4–5).

నీవు రాజుముందు నిలబడియుండగా అతడొక ప్రశ్నవేశాడనుకో, అతడు నీ జవాబు కొరకు కనిపెట్టుచున్నాడు. అతడు చాల తీరిక లేని రాజు. చేయవలసిన

యుద్ధాలున్నాయి, జయించవలసిన సామ్రాజ్యములు, పట్టణములు వున్నాయి. గాని నిన్నొక ప్రశ్న వేసాడు. నీవేమి చేస్తావు?

నెహెమ్యా ప్రార్థన చేసాడు, అదొక దీర్ఘ ప్రార్థన కాదు, 15 నిమిషాల ప్రార్థన కూడా కాదు. "ప్రభువైన దేవా నేటి దినము కొరకు, నీవనుగ్రహించిన దీవెనల కొరకు కృతజ్ఞత చెల్లించుచున్నానని" చెప్పు ప్రార్థన అది కాదు. అది క్లుప్తమైనది. ఖచ్చితమైనది, స్వల్పవ్యవధి కలది, వెంటనే చేసిన ప్రార్థన. సహాయము కొరకు ఆవేదన పడువాని ప్రార్థన అది.


పరలోక సహాయము త్వరలో లభించాలని నీవెన్నడైనా తలంచావా? అట్టి అవు సరము నీకు ఎన్నడైనా కలిగిందా? బహుశా యేసును గూర్చి నీవొక మిత్రునికి బోధించుచున్నావేమో. నీ యజమానితో సంభాషించుచున్నావేమో! లేదా వెనుకంజ వేయుచున్న సంఘస్థుని హెచ్చరించుచున్నావేమో లేదా ఒక మిత్రునితో బేదాభిప్రాయము కలిగియున్నావేమో లేదా నీ బిడ్డలను సరిగా పెంచుటకు సహాయము కోరుచున్నావేమో. దేవుని దగ్గర దీర్ఘకాల మొర పెట్టుటకు నీకంత వ్యవధి ఉండక పోవచ్చును. "దేవా నాకు దయచేసి సహాయము చేయుము. నాకు నీ నడిపింపు, జ్ఞానము అవసరము" అని నీవు కోరుచుండవచ్చును. ఇట్టి సందర్భాల్లో నెహెమ్యా చేసింది చెయ్యి – ప్రార్థించు ఏమీ పనిచేయలేనప్పుడు ప్రార్థించు, ఇంకా యేమీ ప్రయత్నించకముందు ప్రార్థించు. ఆవేదనపడు హృదయం నీకుంటే పరలోక సహాయాన్ని నీవు అభ్యర్థిస్తావు – ప్రార్థించు.

మన ప్రార్థనలు ఆత్మీయముగా యుండుటకు అవి సుదీర్ఘ ప్రార్థనలు కానవుసరం లేదు.

*– కీత్ పార్కర్*

# 15. పరిశుద్ధమైన సంగతులు

## (Holy Things)




అపోస్తలుడైన పౌలు యిట్లు చెప్పాడు : "కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమలాడుకొనుచున్నాను" (రోమా 12:1). ఈ వచనమును దయచేసి జాగ్రత్తగా ఆలోచించుకొనుము. దేవుని ప్రజలు తమ శరీరములను సజీవ యాగముగా దేవునికి సమర్పించుకొనాలని గమనించుము. తమ శరీరములను పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా సమర్పించుకొనాలి. "ఇట్టి సేవ మీకు యుక్తమైనది"యని అతడు చెప్పాడు. "పరిశుద్ధము" అనే మాటను ఆలోచించుము. ఈ వచనము అంతా పరిశుద్ధముగా యుండుటకు చేసిన విజ్ఞాపనయైయున్నది.

మరొక అపోస్తలుడిట్లు వ్రాసాడు : "నేను పరిశుద్ధుడనైయున్నాను గనుక మీరును పరిశుద్ధులైయుండుడని వ్రాయబడియున్నది. కాగా మీరు విధేయులగు పిల్లలై మీ పూర్వపు అజ్ఞానదశలో మీకుండిన ఆశలననుసరించి ప్రవర్తింపక మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులై

యుండుడి" (1పేతురు 1:14-16). మన ప్రభువు పరిశుద్ధుడు గనుక మనమును పరిశుద్ధులముగా యుండాలని పేతురు తన కాలపు ప్రజలకు పిలుపునిచ్చాడు. అది నేటికిని వాస్తవమే. దానిలో మార్పులేదు.

ఇట్టి సందర్భములో "పరిశుద్ధత' అను మాటకు మనము భావార్థము తెలిసికొనుట మంచిది. పరిశుద్ధత లేక పరిశుద్ధము అను పదము ప్రతిష్ఠింపబడిన దానికి వర్తించును. ప్రత్యేకము చేయబడిన దానికి వర్తించును. అది ముఖ్యముగా దైవికమైనది, పవిత్రమైనది మరియు పరిశుద్ధము అను పదము లేఖనార్థమైనదని గమనించుదము. పరిశుద్ధత, పరిశుద్ధము అను పదములను వాడుటకు ప్రజలు భయపడుదురు గనుక దీని భావార్థము ఇక్కడ తెలియజేయబడినది. తదుపరి కొందరు వ్యక్తులు ఆ మాటను ఒక బిరుదుగా వాడుకొనుట కూడ జరుగుచున్నది గనుక దానిని గూర్చిన సత్యము తెలిసికొనుట మంచిది. నిజానికి క్రీస్తు సంఘ సభ్యులమైన మనము పరిశుద్ధతలోని అందమును ప్రదర్శింపవలసిన వారమైయున్నాము. ఆ మాటను గూర్చి మనం సిగ్గుపడనక్కర్లేదు సరిగదా మన దేవుడు పరిశుద్ధుడైయున్నట్లుగా మనమును పరిశుద్ధులమైయుండాలి. పరిపూర్ణత కొరకు మనం ఎల్లప్పుడు పోరాడుచుయుండాలి. మానవుని గూర్చియైతే పరిశుద్ధుడుగా యుండుటకు అతడు పరిపూర్ణత కొరకున్న నిచ్చెన ఎక్కుచూయుండాలి. అతడు పరిపూర్ణుడు కాదు, గాని పరిపూర్ణుడుగా యుండుటకు ప్రయత్నము చేయుచున్న వాడు. ఒకానొక దినమందు నమ్మకమైన వారు పరిపూర్ణులుగా చేయబడుదురు, ప్రభువుతో నిత్యము నివసింతురు.

పరిశుద్ధులైన వారిని గూర్చి, సంగతులు, స్థలములు మొదలగు వాటిని గూర్చి దిగువ సంగతులు గమనించుము:

1. దేవుడు పరిశుద్ధుడు (యోహాను 17:11) ఆయనకు ఆదిలేదు, అంతము లేదు, ఆయన సర్వానికి సృష్టికర్త. పరలోకమందుండు వాడు. యేసుక్రీస్తు ఆయనను "పరిశుద్ధుడవగు తండ్రీ" యని సంబోధించారు.
2. క్రీస్తు పరిశుద్ధుడు (1పేతురు 1:15). ఆయన దేవుని కుమారుడు. పరలోకము నుండి ఈ లోకమునకు వచ్చారు. పరిపూర్ణ జీవితాన్ని జీవించారు. ఆయన మరణం, సమాధి, పునరుత్థానము అనంతరము తండ్రియైన దేవుని యొద్దకు ఆరోహణుడై రాజుగా ఆయన కుడి పార్శ్వమున ఆసీనుడయ్యారు. ఆయన రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువు.

3. పరిశుద్ధాత్ముడు పరిశుద్ధుడు (మత్తయి 28:19). యేసు క్రీస్తు అపోస్తలుల మీదికి పరిశుద్ధాత్మను పంపారు. లేఖనమును వ్రాయుటకు ఆయన దైవజనులను ప్రేరేపించారు, నడిపించారు. దేవుని వాక్యమునకు విధేయులైన వారందరికీ ఆయన వాగ్ధానము చేయబడ్డారు. ఆయన పరిశుద్ధ ఆత్మయైయున్నారు.
4. సంఘము పరిశుద్ధమైనది (హెబ్రీ 3:1). క్రీస్తు దానిని స్థాపించారు. తన స్వంత రక్తముతో కొన్నారు. ఆయనే దాని రక్షకుడు దాని శిరస్సు.
5. సువార్త పరిశుద్ధమైనది (రోమా 1:16). సువార్త అనగా యేసుక్రీస్తు మరణ, సమాధి, పునరుత్థానముల వాస్తవములు. పాపములో యున్నవారు రక్షింపబడు నట్లు సువార్త ద్వారా పిలువబడుచున్నారు. రక్షించుటకు అది దేవుని శక్తియైయున్నది.
6. రక్తము పరిశుద్ధమైనది (1పేతురు 1:18-19). క్రీస్తు యొక్క రక్తము పాపముల నుండి మనలను రక్షిస్తాది, విమోచిస్తాది, పాపములను క్షమిస్తాది, కడుగుతాది.
7. యేసు నామము పరిశుద్ధమైనది (అపో.కా. 4:12) క్రీస్తు నామములో రక్షణ యున్నది. అది పరిశుద్ధ నామము. ఆయన ప్రజలు ఆయన పేరును బట్టి పిలువబడతారు.
8. దేవుని వాక్యము పరిశుద్ధమైనది (2తిమోతి 3:16-17). పరిశుద్ధాత్మావేశముతో లిఖింపబడిన గ్రంథము పరిశుద్ధము. అది రక్షించు వాక్యము.
9. పరలోకము పరిశుద్ధమైనది : దేవుడు, క్రీస్తు అక్కడ నివసింతురు. నీతిమంతులు మాత్రమే దానిని స్వాస్థ్యముగా పొందుదురు. అది నిత్యము వుండును.

ఇవన్నియు పరిశుద్ధమైనవి గనుక ఇప్పుడు కొన్ని ప్రశ్నలనడుగుదము. దేవుని వాక్యమునకు లోబడకుండా ఎవడైనా పాపి ఎట్లు రక్షింపబడగలడు?

పాపములో జీవించిన క్రైస్తవుడు మారుమనస్సు పొందకుండా పరలోకము చేరుకొనగలనని ఎట్లు తలంచగలడు?


క్రైస్తవులు పరిశుద్ధ జీవితమును జీవించకుండా ఎట్లు రక్షింపబడగలరు?

పైన చెప్పబడిన సంగతులు పరిశుద్ధమైతే, వాటితో సహవాసము కలిగియుండుటకు మనమును పరిశుద్ధులముగా యుండాలి. దేవునిదైన సమస్తము పరిశుద్ధము. మనము ఆయనకు చెందాలంటే పరిశుద్ధులుగా యుండాలి. అట్లుండుటకు దేవుడు మనకు సహాయము చేయునుగాక!

# 16. అన్ని సంగతులు

## (All Things)

***Emily Fisher***



నేను నా బైబిలును మరచిపోతిని. మా తల్లిదండ్రుల యింటి నుండి బయలు దేరక ముందు నా భర్తయు, నేనును మా సామనును కారులో పేర్చియున్నాము. ఇంటికి బయలుదేరే హడావిడిలో నా బైబిలును ఒక టేబుల్ మీదయుంచి దానిపై మరికొన్ని సంగతులనుంచాను. బైబిలు మీద యుంచిన సంగతులను మా కూడా తీసికొని వెళ్ళుటలేదు గనుక వాటితో కూడ బైబిలును మరిచాను. నా బైబిలు పెద్ద అచ్చుతో విశాలముగా ముద్రించబడినది. దాని పేజీలలో నాకవుసరమైన సంగతులను మార్జిన్‌లో వ్రాసుకొనేదానిని. మేము మా యింటికి వెళ్ళిపోయినా, మా యింట్లో బైబిలు ప్రతులు ఇంకా యున్నవి గనుక వాటిని చదివేదానను. అయితే మా తల్లిగారి యింట్లో ఆదమరపున బైబిలుపై కొన్ని సంగతులంచి దానిని అక్కడే మరచిపోయానని చాలా బాధపడ్డాను.

దీనిని బట్టి చిన్న చిన్న సంగతులను బట్టి దేవుని వాక్యాన్ని మనం ఎట్లు మరచి పోతామోయని ఆలోచించుట మొదలిడాను. మనం దేవుని పరిశుద్ధ వాక్యాన్ని

చదువుటకు మరచిపోవుచున్న యెడల, ఈలోక సంగతులను బట్టి మనం అటు యిటు ఆకర్షింపబడుచున్నామని దీని మర్మము. అన్నిటికంటె ముందు మన సంస్కృతిని బట్టి, ధనాశలను బట్టి, ఈ లోక సంబంధమైన కోరికలను బట్టి దేవుని వాక్యాన్ని మరచిపోవుచున్నాము. దీనిని బట్టి దేవుని వాక్యము యెడల మనకున్న ఆసక్తిని గూర్చి మనం ఆలోచించుకొనవలసి వచ్చును. బైబిలు దేవుని వాక్యమని మనము నిజముగా నమ్ముచున్నామా? లేఖనములు దేవుని వాక్యమని మనము నమ్ముచున్నామా? (ఎఫెసి 6:17) దానిని సరిగా చదవాలని, సరిగా విభజించాలని, దానిని మన జీవితాలకు సరిగా సమన్వయించుకోవాలని మనం ఆలోచించుచున్నామా?

21వ శతాబ్దములో యున్న మనము మొదటి శతాబ్దములో యున్న వారి పరిస్థితిని సరిగ గ్రహించుకోలేము. నాడున్న పరిశుద్ధులకు పరిపూర్ణముగా వ్రాయబడియున్న లేఖనములు లేవు. వారి యొద్ద పాతనిబంధన మాత్రమే యుండెను. అయితే క్రొత్త నిబంధన ఇంకా వ్రాయబడుచుయుండెను. క్రీస్తు శకము 70–90 సంవత్సరములలోపు క్రొత్తనిబంధన పూర్తిగా లిఖించబడెను. మొదటి శతాబ్దపు క్రైస్తవులకు ఆయా పత్రికల పేజీలు లభ్యమయ్యేవి. వాటిని వారి మధ్య పంచుకొనేవారు (కొలస్సీ 4:16). నాడున్న యువత బోధకులకు సంఘములకు చేవ్రాతతో వ్రాయబడిన ఈ ప్రతులు ఎంత ప్రశస్తమైనవిగా యుండెనో గదా! నేటికిని అవి మనకు అంతే ప్రాముఖ్యంగా యుండాలి. అయితే డిజిటల్ యుగంలో యున్న మనము ఈ సాహిత్యాన్ని చాల తేలికగా చూచు చున్నాము. అవును నిజమే నేడు మనము బైబిలును మన సెల్‌ఫోన్‌లో చదువుకోగలము. గాని దేవుని వాక్యముపై నిజముగా ధ్యానించగలమా? అయితే దేవుని వాక్యాన్ని ధ్యానించడానికి మనందరం నిశ్చయించుకోవాలి. ఒక సెల్‌ఫోన్‌లో చదివి ధ్యానించుట సరిపడదు.

లేఖనములు మనకు ప్రశస్తములా? పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధను గూర్చి యూదా 1:3 చెప్పుచున్నది. యేసు క్రీస్తు సువార్త ఆత్మావేశము గల అపోస్తలులచే మనకు సువార్త అందియ్యబడియున్నది. ఈ హేతువు చేత అన్యులైన మీ నిమిత్తము క్రీస్తు మహిమ యొక్క ఖైదీనైన పౌలను నేను ప్రార్థించుచున్నాను. మీ కొరకు నాకనుగ్రహింపబడిన దేవుని కృప విషయమై ఏర్పాటును గూర్చి మీరు వినియున్నారు. ఎట్లనగా క్రీస్తు మర్మము దేవుని దర్శనము వలన నాకు తెలియపరచ బడెనను సంగతిని గూర్చి మునుపు సంక్షేపముగా మీకు తెలిపితిని. మీరు దానిని

చదివిన యెడల దానిని బట్టి క్రీస్తు మహిమను గూర్చి నాకు కలిగిన జ్ఞానమును గూర్చి గ్రహించుకొనగలరు" (ఎఫెసి 3:1-3).

అపో. పేతురు ఇట్లు వ్రాయుచున్నాడు "మీకు కలిగిన ఈ కృపను గూర్చి ప్రవచించిన ప్రవక్తలు ఈ రక్షణను గూర్చి పరిశీలించుచు తమయందున్న క్రీస్తు ఆత్మ క్రీస్తు విషయమైన శ్రమలను గూర్చియు వాటి తరువాత కలుగబోవు మహిమను గూర్చియు ముందుగా సాక్ష్యమిచ్చునప్పుడు ఆ ఆత్మ ఏ కాలమును ఎట్టి కాలమును సూచించు వచ్చెనో, దానిని వివరించి పరిశోధించిరి... పరలోకము నుండి పంపబడిన పరిశుద్ధాత్మ వలన మీకు సువార్త ప్రకటించిన వారి ద్వారా మీకిప్పుడు తెలుపబడిన ఈ సంగతుల విషయమై తమ కొరకు కాదు గాని మీ కొరకే తాము పరిచర్య చేసిరను సంగతి వారికి బయలుపరచబడెను; దేవదూతలు ఈ కార్యములను తొంగి చూడగోరు చున్నారు" (1పేతురు 1:10-12). ఇంకా అతడు ఇట్లు చెప్పాడు: "తన మహిమను బట్టియు గుణాతిశయమును బట్టియు మనలను పిలిచిన వాని అనుభవ జ్ఞానము మూలముగా ఆయన దైవ శక్తి జీవమునకును, భక్తికిని కావలసిన వాటన్నిటిని మనకు దయచేయుచున్నందున దేవుని గూర్చియు మన ప్రభువైన యేసుక్రీస్తును గూర్చియు అనుభవ జ్ఞానము వలన మీకు కృపయు, సమాధానమును విస్తరించును గాక" (2పేతురు 1:3). ఈ లేఖన భాగములను మనము గ్రహించుచున్నామా? మానవ జాతికి దేవుని బయల్పాటు పరిపూర్ణమైనది. క్రీస్తులో సంపూర్తియైనవి, అపోస్తలులకు పరిశుద్ధాత్మయ వలన బయలుపరచబడెను. 1కొరింథీ 2:6-16 కూడ చదువుము. మానవ జాతి అంతయు, ఏ జాతి వారైనా దేవునితో సమాధాన పడుటకు అవుసరమైన దంతా మనకీయబడియున్నది. ఆయన శరీరమైన సంఘము ద్వారా క్రొత్త నిబంధన ఇప్పుడు బోధింపబడుచున్నది. ఇది గొప్ప సంతోషదాయకము!

సంపూర్తిగా పరిపూర్ణముగా లిఖించబడి ఈయబడిన దేవుని వాక్యము కొరకు మనము ఎంత కృతజ్ఞత కలిగియుండాలో గదా! రక్షింపబడుట ఎట్లో జీవింపబడుట ఎట్లో తెలిసికొనడానికి మనము అంధకారములో లేము. క్రొత్త బయల్పాటు మనకు అక్కరలేదు. గ్రంథము మనకున్నది. దానిని చదువుచున్నామా? సమయాన్ని వృధా పర్చుచున్నామా? మన బైబిలును మరచి పోవుచున్నామా? నీ బైబిలు ఇప్పుడు ఎక్కడ యున్నది?

*- ఎమిలీ ఫిషర్*

# 17. క్రైస్తవుని మొదటి ప్రేమ

## (The Christian's First Love)

*Don L. Norwood*




క్రైస్తవులైన మొదట్లో ప్రజలు తాము రక్షింపబడినందుకు చాలా ఉత్సాహవంతులుగా యుంటారు. వారు ఈ లోకానికంతా సువార్త చాటించాలనే ఆసక్తి కలిగియుంటారు. అత్యాసక్తి కలిగియుంటారు. వారు ప్రభువును ప్రేమిస్తూ ఆయనను గూర్చి అనేకులకు చాటాలని కోరుదురు. తన ప్రజలు ఎప్పుడు ఇట్లే యుండాలని ప్రభువు కోరుచున్నారు (1కొరింథీ 15:58; 2 కొరింథీ 5:14-15).

యేసు యొక్క నిజమైన శిష్యుడు ఉపదేశింపబడుటకు ఆయన సేవలో వినియోగింపబడుటకు ప్రభువుకు సమర్పించుకొంటాడు (లూకా 14:33; గలతీ 2:20; రోమా 12:1-2). అట్టివాడు మేలు చేయుటయందు ఎన్నడు విసుగు జెందడు (గలతీ 6:9) క్రీస్తు సేవచేయుటలో ఆత్మయందు తీవ్రత గలవాడై యుంటాడు (రోమా 12:11).

మొదటి శతాబ్దములో ఎఫెసులో యున్నవారు తమ మొదటి ప్రేమను ఎట్లో కోల్పోయారు. మొదట్లో వారు క్రీస్తుకు ప్రథమ స్థానాన్ని అన్ని విషయాల్లో యిచ్చేవారు. వారు సత్యమును బోధించారు (ప్రకటన 2:2). మరియు అబద్ధ బోధలను సహించేవారు


కాదు. వారు ఓపికతో పట్టుదల కలిగి అలసట చెందిన వారు కాదు (ప్రకటన 2:3). వారాయన కొరకు శ్రమపడ్డారు, అయినను తమ మొదటి ప్రేమను కోల్పోయారు.

కొందరు సత్యాన్ని బోధిస్తూ ఆరాధనాంశములను పైపైనే చేసేవారు ఉన్నారు. గాని వారు సరియైన హృదయము కలిగి ఆరాధించరు.

ఆయనకు విధేయతతో చేయు ప్రతి సంగతి కూడ యదార్థమైన ప్రేమను బట్టి చేయబడవలెను (1కొరింథీ 13:1-3). లేదా అది వ్యర్థమైనదే. ఆయనకు చేయు సేవ ప్రేమవలన గాక విధి నిర్వహణగా చేసిన యెడల అది అంగీకరించబడదు. యిది క్రైస్తవులు నేర్చుకొనదగిన ప్రాముఖ్యమైన పాఠము.

మనము నేర్చుకొనవలసిన మరి యొక పాఠము ఏమంటే మనము ఆయన బోధయందు నిలిచియుండాలి. "మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులై యుందురని" యేసు ప్రభువు చెప్పారు (యోహాను 8:31). "క్రీస్తు బోధయందు నిలిచియుండక దానిని విడిచి ముందుకు సాగు ప్రతివాడును దేవుని అంగీకరింపనివాడు; ఆ బోధయందు నిలిచి యుండువాడు తండ్రిని కుమారుని అంగీకరించువాడు" (2యోహాను 1:9-10).


*- డాన్ నార్వుడ్.ఎల్*



# 18. నిరీక్షణ

## (Hope)

*Roy v. Palmer*



కొలొస్సయులలో యున్న క్రైస్తవులకు పౌలు ఇట్లు వ్రాసాడు. "పరలోకమందు మీ కొరకు ఉంచబడిన నిరీక్షణను బట్టి క్రీస్తు యేసునందు మీకు కలిగియున్న విశ్వాసమును గూర్చియు పరిశుద్ధులందరి మీద మీకున్న ప్రేమను గూర్చియు మేము విని యెల్లప్పుడు మీ నిమిత్తము ప్రార్ధన చేయుచు మన ప్రభువగు యేసుక్రీస్తు యొక్క తండ్రియగు దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నాము" (కొలస్స 1:3-4). మరల, "పునాది మీద కట్టబడిన వారై స్థిరముగా ఉండి మీరు విన్నట్టియు, ఆకాశము క్రింద ఉన్న సమస్త సృష్టికి ప్రకటింపబడినట్టియు ఈ సువార్త ఆకాశము క్రింద ఉన్న సమస్త సృష్టికి ప్రకటింపబడినట్టియు ఈ సువార్త వలన కలుగు నిరీక్షణ నుండి తొలగిపోక విశ్వాసమందు నిలిచియుండిన ఇది మీకు కలుగును" అని అతడు చెప్పాడు. కొలస్స 1:26-27లో "మరుగు చేయబడియున్న మర్మమును సంపూర్ణముగా ప్రకటించుటకు మీ నిమిత్తము నాకు అప్పగింపబడిన దేవుని ఏర్పాటు ప్రకారము నేను ఆ సంఘమునకు పరిచారకుడనైతిని" యని వ్రాసాడు.

"కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియుందము. మరియు ఆయన ద్వారా మనము విశ్వాసమువలన ఈ కృపయందు ప్రవేశము గలవారమై అందులో నిలిచియుండి, దేవుని మహిమను గూర్చిన నిరీక్షణను బట్టి అతిశయ పడుచున్నాము" (రోమా 5:1-2). అంతేకాదు శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగజేయునని యెరిగి శ్రమల యందును అతిశయపడుదము. "ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది" (రోమా 5:3-5).

**క్రీస్తునందు మహిమను గూర్చిన నిరీక్షణ :** ఆయన ద్వారా మనము విశ్వాసము వలన ఈ కృపయందు ప్రవేశము గలవారమైయున్నాము. రోమాలోని క్రైస్తవులకు పౌలు ఇట్లు వ్రాసాడు. "కాగా మీరు పరిశుద్ధాత్మ శక్తి పొంది, విస్తారముగా నిరీక్షణ గల వారగుటకు నిరీక్షణ కర్తయగు దేవుడు విశ్వాసము ద్వారా సమస్తానందముతోను సమాధానముతోను మిమ్మును నింపును గాక" (రోమా 15:13). "ఏలయనగా మనము నిరీక్షణ కలిగిన వారమై రక్షింపబడితివిు. నిరీక్షింపబడునది కనబడునప్పుడు నిరీక్షణతో పనియుండదు. తాను చూచుచున్న దాని కొరకు ఎవడు నిరీక్షించును? మనము చూడని దాని కొరకు నిరీక్షించిన యెడల ఓపికతో దానికొరకు కనిపెట్టుదుము" (రోమా 8:24-25). నిరీక్షణ వలన మనము రక్షింపబడుదుము. "నిరీక్షణ గలవారమై సంతోషించుచు శ్రమయందు ఓర్పుగల వారమై ప్రార్థనలయందు పట్టుదల కలిగి యుండుడి" (రోమా 12:12).

క్రైస్తవుని నిరీక్షణను అబద్ధమాడజాలని దేవుడు అనాదికాలమందే వాగ్దానము చేసెను. (తీతు 1:2) "ఏలయనగా సమస్త మనుష్యులకు రక్షణ కరమైన దేవుని కృప ప్రత్యక్షమై మనము భక్తిహీనతను ఇహలోక సంబంధమైన దురాశలను విసర్జించి శుభప్రదమైన నిరీక్షణ నిమిత్తము అనగా మహా దేవుడును మన రక్షకుడునైన యేసుక్రీస్తు మహిమ యొక్క ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుచు ఈ లోకములో స్వస్థబుద్ధితోను, నీతితోను, భక్తితోను బ్రతుకుచుండవలెనని మనకు బోధించుచున్నది. ఆయన సమస్తమైన దుర్నీతి నుండి మనలను విమోచించి సత్క్రియల యందాసక్తిగల ప్రజలను తన కోసరము పవిత్ర పరచుకొని తన సొత్తుగా చేసికొనుటకు తన్ను తానే మనకొరకు అర్పించుకొనెను" (తీతు 2:11-14).

మరల తీతు 3:5–7లో పౌలు ఇట్లు వ్రాయుచున్నాడు. “మనము నీతిని అనుసరించి చేసిన క్రియల మూలముగా కాక, తన కనికరము చొప్పుననే పునర్జన్మ సంబంధమైన స్నానము ద్వారాను పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుటద్వారాను మనలను రక్షించెను. మనమాయన కృప వలన నీతిమంతులమని తీర్చబడి నిత్య జీవమును గూర్చిన నిరీక్షణను బట్టి దానికి వారసులగుటకై ఆ పరిశుద్ధాత్మను మన రక్షకుడైన యేసుక్రీస్తు ద్వారా ఆయన మనమీద సమృద్ధిగా కుమ్మరించెను”.

1పేతురు 1:3–5లో అపొస్తలుడిట్లనుచున్నాడు. “మన ప్రభువగు యేసుక్రీస్తు తండ్రియైన దేవుడు స్తుతింపబడునుగాక, మృతులలో నుండి యేసుక్రీస్తు తిరిగి లేచుట వలన జీవముతో కూడిన నిరీక్షణ మనకు కలుగునట్లు అనగా అక్షయమైనదియు నిర్మలమైనదియు వాడబారనిదియునైన స్వాస్థ్యము మనకు కలుగునట్లు ఆయన తన విశేష కనికరము చొప్పున మనలను మరల జన్మింపజేసెను. కడవరి కాలమందు బయలుపరచబడుటకు సిద్ధముగానున్న రక్షణ మీకు కలుగునట్లు విశ్వాసము ద్వారా దేవుని శక్తి చేత కాపాడబడు మీకొరకు ఆ స్వాస్థ్యము పరలోకమందు భద్రపరచబడి యున్నది”.

*– రోయ్ పామర్*



# 19. సంఘము అంత ప్రాముఖ్యమా?

## (Is the Church Really that Important?)

***Patrick Morrison***



మత శాఖల ఆర్గనైజేషన్‌ను, అందున్న దశలవారి అధికారులను చూచి విసిగి చెందిన సంఘము అంత ప్రాముఖ్యము కాదంటారు. గనుక ఎవరి దారి వారిదేయనే ధోరణిని వారు వ్యక్తపరుస్తారు. డినామినేషన్లు అంత ప్రాముఖ్యము కాదు. గాని క్రీస్తు స్థాపించిన సంఘము ప్రాముఖ్యమే. దేవునితో నిజమైన ఆత్మీయ సంబంధము కలిగియుండుటకు క్రీస్తు సంఘములో సభ్యునిగా యుండుట అత్యవసరము. అది ఒక డినామినేషన్ కాదు. మానవ కల్పిత ఆర్గనైజేషన్ దానికి లేదు. దిగువ సంగతులు గమనించండి.

**సంఘము పరలోకములో జన్మించినది గనుక అది చాల ప్రాముఖ్యము :** సంఘాన్ని గూర్చి అనేకులు అది మానవ కల్పితమని తలంచి ఉదాసీనత కలిగియుందురు. అది నిజానికి మానవ కల్పితమే అయితే మనందరము దానిని వ్యతిరేకించాలి. అయితే క్రొత్త నిబంధనలో మనకు కనబడు సంఘము దైవికమైనది. అది దైవిక ఆరంభమును

కలిగియున్నది. దేవుని నిత్య సంకల్పములో సంఘము ఉండెను. అది క్రీస్తులో నెరవేరెను. "దేవుడు మన ప్రభువైన క్రీస్తు యేసు నందు చేసిన నిత్య సంకల్పము చొప్పున పరలోకములో ప్రధానులకును, అధికారులకును సంఘము ద్వారా తన నానా విధమైన జ్ఞానము ఇప్పుడు తెలియజేయబడవలెనని ఉద్దేశించెను" (ఎఫెసీ 3:10-11). సంఘము యొక్క ప్రాముఖ్యతను నిర్లక్ష్యము చేయు ఏ ప్రయత్నమైనను, దేవుని రక్షణ సంకల్పము లోపభూయిష్టమైనదని చెప్పుచున్నట్లగును. సంఘము స్థాపించబడిన తరువాత రక్షింపబడిన ప్రతివారును ఆయన ప్రియ కుమారుడు స్థాపించిన సంఘముతో చేర్చబడునని సర్వశక్తిమంతుడైన దేవుడు నిర్ణయించారు (అపో.కా. 2:47). సంఘము అంత ప్రాముఖ్యము కాదు. క్రైస్తవ్యానికి అది అడ్డుబండయనుట యెహోవా దేవుని జ్ఞానమును కించపరచుటయే యగును.

**సంఘము రక్తముచే కొనబడినది గనుక అది ప్రాముఖ్యమైనది :** అది క్రీస్తుకు అంత ప్రాముఖ్యమైనప్పుడు మనకు ప్రాముఖ్యము కాదని ఎవరు చెప్పగలరు? యేసును ప్రేమించుచున్నామని ఆయనను వెంబడించుచున్నామని చెప్పుకొనేవారున్నారు. గాని ఆయన దేని కొరకు మరణించారో దానిని మన్నన చేయరు. సంఘమును సంపాదించు నిమిత్తము ఆయన తన రక్తాన్ని చిందించారు (అపో.కా. 20:28). యేసు సంఘాన్ని ఎంత ప్రేమించారంటే దాని కొరకు ఆయన తన ప్రాణమర్పించారు. ప్రభువు యొక్క వధువైన సంఘమును మనము చులకన చేయుట తప్పు. మనము క్రీస్తును అనుకరించాలంటే ఆయన తన ప్రాణమర్పించిన సంఘమును ప్రేమించాలి.


**సంఘము మహిమలో ప్రవేశించునది గనుక అది ప్రాముఖ్యము :** యేసు వరుడై యుండగా సంఘము ఆయన యొక్క వధువై యున్నది (ఎఫెసి 5:22). ఆయన తన ప్రశస్త వధువు కొరకు నిత్య నివాసము ఏర్పరచుటకు వెళ్ళుచున్నారు (యోహాను 14:1-6). ఆ సిద్ధపరచిన స్థలమునకు తన వధువును తీసికొని వెళ్లుటకు ఒకానొక దినమందు ఆయన తిరిగి వచ్చును. అంతము వచ్చినప్పుడు ఆయన తన రాజ్యమైన సంఘమును తండ్రియైన దేవునికప్పగించును (1కొరింథీ 15:24). ఆయన సంఘములో నమ్మకముగా జీవించిన వారందరు తండ్రియైన దేవునితో, కుమారుడైన క్రీస్తుతో, పరిశుద్ధాత్మతో నిత్యము నివసింతురు. మరియు విమోచింపబడిన వారందరితో వారు నిత్యము నివసింతురు. అంత్య దినమందు సంఘమును యేసు తండ్రికి సమర్పించువాడైతే సంఘము అంత ప్రాముఖ్యము కాదని ఆయన ఎన్నడు తలంచియుండరు!

*– పేట్రిక్ మోరిసన్*

# ౨౦. దాని ఖరీదెంత?

## (What does it Cost?)

*Clarence Delloach*



"సులభము చేయబడిన క్రైస్తవ్యము" (Christianity Made Easy) అనే పుస్తకం యేమైనా ఉన్నదా? యని ఒకతను పుస్తకాల షాపులో అడిగాడు. అయ్యా అట్టిదేమీ లేదు, వుంటే అన్నిటికంటే అదే ఎక్కువ అమ్ముడైపోతాదని ఆ దుకాణ యజమాని జవాబిచ్చాడు.

త్యాగము, బలియాగమును గూర్చి దేవుడు పాత నిబంధన ప్రజలకు నేర్పించారు. హేబేలు తన అర్పణను తెచ్చినప్పుడు దేవుడు దానిని అంగీకరించారు. ఏలయనగా అతడు విశ్వాసముతో దాని నర్పించాడు (హెబ్రీ 11:4). "హేబెలు తన తొలిచూలున పుట్టినవాటిలో క్రొవ్విన వాటిని కొన్ని తెచ్చెను" అని మోషే హేబెలు యొక్క త్యాగమును గూర్చి వివరించాడు (ఆది. 4:4). అది విశ్వాసముతో కూడిన క్రియ. తనకున్న శ్రేష్ఠమైన వాటిని దేవునికి అర్పించాడు!

తన కుమారుడైన ఇస్సాకును అర్పించుటలో అబ్రాహాము తన శ్రేష్ఠమైన అర్పణను అర్పించుటకు సిద్ధపడ్డాడు (ఆది. 22). అబ్రాహాము యొక్క సంపూర్ణ సమర్పణను దేవుడెరిగియుండెను.

త్యాగపూరితమైన ఆత్మను గూర్చి దావీదు బాగుగా ఎరిగియుండెను. అనాలోచితముగా అతడు ఇశ్రాయేలీయులను లెక్కించినపుడు దేవుడతని శిక్షించారు. మరణకరమైన ఘోరమైన తెగులు ప్రజలమీదికి పంపబడెను. అరౌనా తన కళ్లమును, దహన బలికి ఎడ్లును, నూర్చు కర్రలను, కట్టెలను రాజుకు ఉచితముగా ఇచ్చుటకు సిద్ధపడెను. ఉచితబలి!? అది స్వవిర్ధము. త్యాగము లేని బలి ఉచితం ఏలాగవుతాది? అందుకు దావీదు "అట్లు కాదు, నేను నీ సొత్తును ఊరక తీసికొని యెహోవాకు దహన బలులను అర్పించను, న్యాయమైన క్రయధనమిచ్చి దాని తీసికొందునని అరౌనాతో చెప్పెను" (1దిన. 21:24). గనుక అతనికి దావీదు ఆరు వందల తులముల బంగారమునిచ్చెను.

మిగిలిపోయిన సంగతులను మనం దేవునికిచ్చుచున్నామా? మిగిలిన ముక్కల నిత్తుమా? పేరు మట్టుకే యిచ్చుచున్నామా? త్యాగపూరిత స్వభావము క్రొత్త నిబంధనలో కూడ యున్నది. దేవుడు తన శ్రేష్ఠమైన ఏకైక కుమారుని మనకర్పించెను (యోహాను 3:16). యేసు అత్యంత విలువైన దానిని తన ప్రాణము మన కొరకు అర్పించెను (ఎఫెసి 5:23–25). తన శిష్యులు తమ్మును తాము ఉపేక్షించుకొని తన సిలువ నెత్తికొనవలెనని యేసు బోధించెను (మత్తయి 16:24).

రోమాలో యున్న క్రైస్తవులు "పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా తమ శరీరములను సమర్పించుకొనవలెనని" పౌలు వారిని హెచ్చరించెను (రోమా 12:1–2). అన్నీ ఉచితముగా సులభముగా పొందే నేటి ప్రపంచములో త్యాగపూరిత స్వభావము శూన్యం. అయితే అది పరిచర్య చేయు క్రీస్తు యొక్క స్వభావముగానే నేటికిని యున్నది. దీనిని గూర్చి ఆలోచించుము.

*– క్లేరెన్స్ డిలోచ్*

# 21. నమ్మకమైన క్రైస్తవుడు ఫలములు ఫలించును
## (The Faithful Christian will bear Fruit)

*James W. Farris*



బైబిలు చరిత్ర ఆరంభమైన నాటి నుండి దేవుడు నేను పరిశుద్ధుడనై యున్న ప్రకారము మీరును పరిశుద్ధులై యుండుడియని తన ప్రజలను హెచ్చరించారు (లేవి 19:22). తన ప్రజలు కూడ ఆయన వలెనే యుండాలనేది ఆయన అభీష్టము. దేవుని బిడ్డగా యుండుట ఎంత ఘనతయో క్రైస్తవులు ఆలోచించుకోవాలి (1యోహాను 3:1). దేవుని బిడ్డయైనవాడు తండ్రిని పోలియుండాలి. గనుక దేవుడు నమ్మకస్థుడనే లక్షణము పాత కొత్త నిబంధనలలో వక్కాణించబడినది. మోషే ఇట్లు చెప్పాడు. "కాబట్టి నీ దేవుడైన యెహోవా తానే దేవుడనియు తన్ను ప్రేమించి తన ఆజ్ఞల ననుసరించి నడుచుకొను వారికి తన నిబంధనను స్థిరపరచువాడును వేయి తరముల వరకు కృప చూపువాడును నమ్మతగిన దేవుడుననియు తన్ను ద్వేషించు వారిలో ప్రతి వానిని బహిరంగముగా నశింప జేయుటకు వారికి దండన విధించువాడనియు నీవు తెలిసికొనవలెను" (ద్వితీ. 7:9). "దేవుడు తన స్వభావమునకు విరోధముగా ఏమియు చేయడని" పౌలు వ్రాసాడు (2తిమోతి 2:13). గనుక మన దేవుడు వాగ్దానములను నెరవేర్చువాడును, నమ్మదగిన వాడునైయున్నారు. అందువలన ఆత్మీయ విషయాల్లో

మనమెట్లుండాలని ఆయన కోరుచున్నారో మనము అట్లుండాలి.

సంఘ కృషి విషయంలో ప్రతి క్రైస్తవుడు ఒక వ్యక్తిగత ప్రశ్నకు జవాబీయాలి. "దేవుడు కోరుచున్నంత నమ్మకముగా యున్నానా? లేదా? మన విశ్వాస పరిమాణాన్ని బైబిలు గ్రంథము వివిధ రీతులుగా వర్ణించుచున్నది.

**1. వ్యర్థ విశ్వాసము :** వ్యర్థము అంటే పనికిరానిది. నిష్ప్రయోజనమైనది. సువార్త సత్యమును గట్టిగా పట్టుకొనని వాని విశ్వాసము వ్యర్థమైనదని పౌలు చెప్పుచున్నాడు (1కొరింథీ 15:2).

**2. మృత విశ్వాసము :** విశ్వాసము కలిగియున్నామని చెబుతు యితరులకు సహాయము చేయలేని వారిని గూర్చి యాకోబు చెబుతు "అలాగే క్రియలు లేని విశ్వాసము మృతము" అని చెప్పాడు (యాకోబు 2:17).

**3. అల్ప విశ్వాసము :** అపొస్తలులు సముద్రములో తుఫానులో చిక్కుకొని ఆందోళన చెందుచుండగా యేసు వారి అల్ప విశ్వాసమును ఖండించారు. ఆయన పేతురుతో "అల్ప విశ్వాసీ యెందుకు సందేహపడితివని అతనితో చెప్పెను" (మత్తయి 14:31).

**4. గొప్ప విశ్వాసము :** పౌలు థెస్సలోనికయలోని క్రైస్తవులకు వ్రాయుచు "విశ్వాసముతో కూడిన మీ పనిని, ప్రేమతో కూడిన మీ పరిచర్యను" మానక ఎల్లప్పుడు జ్ఞాపకము చేసికొనుచున్నానని చెప్పెను (1థెస్స. 1:3).

వ్యర్థ విశ్వాసము, మృత విశ్వాసము, అల్ప విశ్వాసము అనునవి నిరాశ జనక మైనవిగా క్రొత్త నిబనంధన చెప్పుచున్నది. అట్టి విశ్వాసము వలన ఒకడు క్రీస్తులో పరిపూర్ణుడు కాజాలడు. అయితే దానికి వేరుగా దేవుని ప్రజలు థెస్సలోనికయుల వంటి విశ్వాసమును కలిగియుండాలి. మనము అట్టి గమ్యమును కాంక్షించాలి. ఈ గొప్ప విశ్వాసములో మన పలుకుబడి ప్రపంచమంతటా వ్యాపించును. ఇట్టి సహజ బంధమును కలిగియున్న దేవుని ప్రజల విశ్వాసమును ఈ లోకము తిరస్కరింపజాలదు. రోమాలోని క్రైస్తవుల విశ్వాసము ప్రపంచమంతటా వ్యాపించియున్నదని పౌలు చెప్పాడు (రోమా 1:8).


సంఘము అభివృద్ధి చెందాలంటే చేయవలసిన పనియున్నదని సభ్యులంతా గ్రహించుకోవాలి. దేవుడు ఘనపరచబడాలి, ఆత్మలు రక్షింపబడాలి. యిది మనందరి కాంక్ష. యింత విశ్వవ్యాప్తమైన పనిని మనము నమ్మకముగా జరిగిస్తు నమ్మకముగా యేసుక్రీస్తుకు ఫలములను ఫలించుదుము గాక!

*– జేమ్స్ ఫారిస్*

# 22. యోబు గ్రంథము నుండి గొప్ప పాఠములు

## (Great Lessons from the Book of Job)

*Therman Hodge*




**1. మానవులను పట్టుకోడానికి సాతానుడు విశ్వప్రయత్నాలు చేయునని యోబు గ్రంథము బోధించుచున్నది : (యోబు 1:7; 2:2).**

1. ఎవని మ్రింగుదునా అని సాతాను వెదుకుచుయున్నాడని పేతురు చెప్పుచున్నాడు (1పేతురు 5:8).
2. సంఘము అభివృద్ధి జెందకుండా సాతానుడు నానా తంత్రములను వినియోగించునని తానెరిగినట్లు పౌలు చెప్పాడు. (2కొరింథీ 2:11).

3. అబద్ధ బోధకుల ద్వారా సంఘమును నాశనము చేయుటకుగాను అపవాది తోడేళ్లను పంపును. వాడు సంఘ నాయకులను కూడ తన పనికి వాడుకొనును (అపో.కా. 20:28–31; 2తిమోతి 4:3–5).

4. తదుపరి క్రైస్తవులు ప్రభువును గాక మనుష్యులను వెంబడించునట్లు అపవాది వారిలో చీలికలు ఏర్పరచును (1కొరింథీ 1:10–13).

**2. మానవుని వేదాంతము పనికిరాదని యోబు గ్రంథము బోధించుచున్నది (యోబు 16:2–3).**

1. మనుష్యులు తమ మార్గము నేర్పరచుకొనుట వారి వశములో లేదని యిర్మీయా చెప్పాడు (యిర్మీయా 10:23).

2. సత్క్రియలు చేయునట్లు దేవుని జ్ఞానము మనకు నేర్పును. అది మనలను పరిపూర్ణులుగా చేయును (1కొరింథీ 2:6–13; 2తిమోతి 3:16–17).

3. గనుక మానవ జ్ఞానమును విసర్జించాలని పౌలు మనకు బోధించుచున్నాడు (2కొరింథీ 10:5).

**3. దేవునియందు మనం సంపూర్ణ విశ్వాసము కలిగియుండాలని యోబు గ్రంథము బోధించుచున్నది (యోబు 42:1–6)**

1. మనం దేవునిపై ఆధారపడాలని జ్ఞానియైన సొలొమోను మనకు హెచ్చరికనిచ్చు చున్నాడు (సామెతలు 3:5–7).

2. అట్లే మధుర గాయకుడైన దావీదు మనలను దేవునివైపు నడిపించ యత్రించు చున్నాడు (కీర్తన 33:8–12).


3. అందువలననే “దేవుడు మన పక్షమున నుండగా మనకు విరోధి యెవడు”? ప్రశ్నను పౌలు అడుగుచున్నాడు (రోమా 8:31).

**4. ఈ జీవిత క్లిష్ట సమస్యలన్నీ యేసు క్రీస్తులో నెరవేరునని యోబు గ్రంథము మనకు గొప్ప పాఠమును నేర్పుచున్నది.**

1. తనకును దేవునికిని మధ్య ఒక మధ్యవర్తియుండాలని యోబు కోరాడు. (యోబు 23:3; 9:33).

2. యేసుక్రీస్తు ఆ స్థానమును భర్తీ చేయునని మనం ఎరుగుదుము (1తిమోతి 2:5; 1యోహాను 2:1; హెబ్రీ 4:14-16).
3. సమాధి యనంతరం జీవితముండునాయని యోబు యోచించాడు (యోబు 14:14).
4. తన బోధ ద్వారాను, మృత్యుంజయుడై తానే లేచుట ద్వారాను యేసు పునరుత్థాన మును రుజువు కాదు (యోహాను 11:25,26; 1యోహాను 2:1; కొలస్స 3:4).
5. మనందరి వలె యోబు తనకొక విశ్రాంతి స్థలము కావాలనుకొన్నాడు (మత్తయి 11:28-30; హెబ్రీ 4:1-11).
6. అది మనందరినీ ఈ లోక సాధక బాధకాల నుండి విడిపించునట్టిది (ప్రకటన 21:4-7).


*– థెర్మన్ హాడ్జ్*



# ౨౩. ద్రాక్షావల్లి మరియు తీగెలు

## (The Vine and the Branches)

*Perry Cotham*



అలంకార రీతిగా ఉపదేశించడం యేసుప్రభువుకు యిష్టమైన ఒక పద్ధతి. సామాన్య జీవితంలో యదార్ధతకు సమీపంగా యున్న ఈ వర్ణనల ద్వారా తన పాఠములు అర్థమయ్యేలాగున ఆయన బోధించేవారు. అందువలన "సామాన్య జనులు ఆయన మాటలను సంతోషముతో వినుచుండిరి" (మార్కు 12:37). అట్టి ఉపదేశములలో

ఆయన అప్పగింపబడక ముందు ద్రాక్షవల్లి దాని తీగెలను గూర్చి చేసిన ఉపదేశమొకటి అది ఆత్మీయ సత్యమును బోధించుటకు ఉపదేశించబడినది.

"నేను నిజమైన ద్రాక్షావల్లిని, నా తండ్రి వ్యవసాయకుడు. నాలో ఫలింపని ప్రతి తీగెను ఆయన తీసి పారవేయును; ఫలించు ప్రతి తీగె మరి ఎక్కువగా ఫలించవలెనని దానిలోని పనికిరాని తీగెలను తీసి పారవేయును. నేను మీతో చెప్పిన మాటలను బట్టి మీరిప్పుడు పవిత్రులైయున్నారు. నాయందు నిలిచియుండుడి, మీయందు నేనును నిలిచియుందును. తీగె ద్రాక్షావల్లిలో నిలిచి యుంటేనే గాని తనంతట తానే యేలాగు ఫలింపదో అలాగే నాయందు నిలిచి యుంటేగాని మీరును ఫలించరు. ద్రాక్షావల్లిని నేను తీగెలు మీరు. ఎవడు నాయందు నిలిచియుండునో, నేను ఎవనియందు నిలిచి యుండునో వాడు బహుగా ఫలించును. నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు. ఎవడైనను నాయందు నిలిచియుండని యెడల వాడు తీగ వలె బయట పారవేయబడి యెండిపోవును. మనుష్యులు అట్టి వాటిని పోగుచేసి అగ్నిలో పారవేతును. అవి కాలిపోవును. నాయందు మీరును మీయందు నా మాటలును నిలిచియుండిన యెడల మీకేది యిష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును; ఇందువలన మీరు నా శిష్యులగుదురు" (యోహాను 15:1-8). యేసుప్రభువు చెప్పిన ఈ సుందర దృశ్యములో, తన శిష్యులతో ఆయనకున్న సంబంధము చక్కగా వర్ణించబడినది. ఈ ఉపమానాలంకారములో క్రీస్తు బోధించిన కొన్ని పాఠములను గమనించుము.

**ద్రాక్షావల్లి యజమాని దేవుడు:** మొదటిగా, దేవుడు ద్రాక్షావల్లి యజమానుడైయున్నాడు. "నేను నిజమైన ద్రాక్షావల్లిని, నా తండ్రి వ్యవసాయకుడు" అని క్రీస్తు చెప్పారు. జీవనాధారముగా దేవుడు క్రీస్తును ఈ లోకంలో నాటి, ఆయన ద్వారా తీగెలు దేవునితో సంబంధము కలిగి జీవము కలిగియుండునట్లు ఆయననొక్కని మాత్రమే ద్రాక్షావల్లిగా చేసాడు. పాత నిబంధన ప్రవచనమును నెరవేర్చిన మెస్సీయ యేసుక్రీస్తు గనుక ఆయన నిజమైన ద్రాక్షావల్లియైయున్నాడు. అందువలన దేవుని యొద్దకు వెళ్ళే మార్గము యేసు ద్వారానే యున్నది. జీవము గల నిజమైన ద్రాక్షావల్లి ఆయన ఒక్కడు మాత్రమే.

ద్రాక్షావల్లి యొక్క యజమాని దానిని సరిచేసి కత్తిరించి సాగుచేస్తాడు. యజమానియు సాగుచేయువాడైన దేవుడు, తీగెలు బహుగా ఫలించాలని కోరు చున్నాడు.

ఫలించు తీగెలు మరి ఎక్కువగా ఫలించునట్లు, ఫలింపలేని తీగెలను ఆయన కోసి బయట పారవేయును. వాక్యము ద్వారా ఈ పరిశుభ్రత జరుగును (3వ వచనము).

**క్రీస్తుకును ఆయన శిష్యులకును మధ్య వ్యక్తిగత సంబంధమున్నది :** రెండవదిగా, ద్రాక్షా వల్లికి తీగెలకు ఉన్న సంబంధము క్రీస్తుకు ఆయన శిష్యులకు ఉన్న సంబంధము ఒక్కటే. ప్రకృతి ప్రపంచములో తీగెకు ద్రాక్షావల్లి యెట్టిదో, ప్రతి మనుష్యునికి క్రీస్తు అట్టివాడు. తీగెలకు ద్రాక్షావల్లి ఆహారము సరఫరా చేయును. తండ్రితో ఏకమైన యేసు సమస్త జీవానికి ఆధారభూతుడు. ఆయన శిష్యులు పరిశుద్ధ ఫలము ఫలించునట్లు ఆయన సహాయము చేయును. ఒండొరుల సంబంధములో ద్రాక్షావల్లి తీగెలు ప్రముఖ ఏకత్వము కలిగియున్నవి. తీగెలు ద్రాక్షావల్లి నుండి జీవమును పొందుచు తండ్రితో ఏకమైయున్నారు.

పండ్లు ద్రాక్షావల్లిగా గాక ఎల్లప్పుడు తీగెలపైనె కాయును. అట్లే ద్రాక్షావల్లికి వేరై తీగెలు ఎన్నడు పండ్లు కాయవు. తీగెలు లేకుండా ద్రాక్షావల్లి ఫలములు ఫలించదు. ద్రాక్షావల్లి లేకుండా తీగెలు బ్రతుకవు. అట్టి పరస్పర సంబంధమే క్రీస్తుకు ఆయన అనుచరులకు మధ్య ఉన్నది. అందువలన "నేను ద్రాక్షావల్లిని మీరు నా తీగెలు" అని క్రీస్తు చెప్పారు.

క్రీస్తు ద్రాక్షావల్లి అయియున్నారు. వ్యక్తిగత క్రైస్తవులు తీగెలు. ద్రాక్షావల్లి తీగెలకున్నట్టి సంబంధమువలె క్రీస్తు శిష్యులకు క్రీస్తుకు మధ్య సంబంధమున్నది.

**తీగెలు శిష్యులు గాని మతశాఖలు కాదు :** మూడవదిగా, ఆయా డినామినేషన్లు సంఘము యొక్క శాఖలు కాదు. నేటి లోకములో యున్న ఆయా మతశాఖలన్నియు ద్రాక్షావల్లి యొక్క తీగెలని, అవన్నియు కలిసి నిజమైన సంఘమగునని కొందరి భావన. అయితే "నేను నిజమైన ద్రాక్షావల్లిని. డినామినేషన్లన్నియు తీగెలని" క్రీస్తు చెప్పలేదు. "ద్రాక్షా వల్లిని నేను, మీరు తీగెలని" ఆయన చెప్పారు. తీగెలను మాట వివిధ మతశాఖలకు వర్తించదనుటకు కనీసం మూడు కారణాలున్నాయి.

మొదటిగా ద్రాక్షావల్లిని నేను అని యేసు చెప్పుసరికి నేడున్న మతశాఖలలో యేదియు లేదు. క్రీస్తు తరువాత కొన్ని వందల సంవత్సరముల వరకు మతశాఖల తత్వము ఆరంభం కాలేదు. తీగెలు లేకుండా ద్రాక్షావల్లి ఫలములు ఫలించి జీవము కలిగియుండలేదు. కొందరనుకొనుచున్నట్లుగా మతశాఖలు గనుక తీగలైతే అవి

ఉద్భవించిన కొన్ని శతాబ్దముల వరకు సంఘము తీగలు లేనిదై ఫలహీనమైనదై నిర్జీవము అయిన సంస్థ వలె యున్నదన్నమాట! అయితే తీగెలను గూర్చి చెప్పినప్పుడు అవి మతశాఖలని క్రీస్తు యొక్క ఉద్దేశము కాదనునది విధితమే.

రెండవదిగా, ఒకే ద్రాక్షావల్లి నుండి వందలకొలది, వేలకొలది తీగెలు వచ్చి, ఒక్కొక్క తీగె మీద వేర్వేరు ఫలములు ఫలించుట ప్రకృతి విరుద్ధము. అమెరికాలోనే 250 కంటే ఎక్కువ డినామినేషన్లున్నవి. ద్రాక్షావల్లి యొక్క ఒక తీగె గుమ్మడి కాయలు, మరొకటి దోసకాయలు, ఇంకొకటి ద్రాక్షాపండ్లు కాయునా? అట్టిది ప్రకృతి విరుద్ధము కాదా? అయితే ప్రకృతిలో ద్రాక్షావల్లి యొక్క ప్రతి తీగెలు ద్రాక్షా ఫలములను ఫలించును. అయినను నిజ ద్రాక్షావల్లియైన క్రీస్తులో యున్న ప్రతి తీగె ఒక డినామినేషనని చెప్పే వింత వర్ణనను అంగీకరిస్తారు. మతశాఖల తత్వాన్ని సమర్థించుటకు బైబిలులో ఎవనికి యేమి దొరుకదు. దేవుని దృష్టిలో చీలికలు పాపము. ఆదిమ సంఘము ఏకత్వము కలిగిన విశ్వాసుల సమాజము (యోహాను 17:20,23; 1కొరింథీ 1:10-13; 12:12-27; ఎఫెసీ 1:22,23; 4:3,6). అపోస్తలుల కాలములో క్రైస్తవులు నేడున్న మత శాఖలలో దేనిలోను సభ్యులు కారు. వారు కేవలము ప్రభువు సంఘ సభ్యులు. అందువలన అపొస్తలుడెవడును సంఘము యొక్క 'ఏ శాఖను' సంబోధించలేదు.

మూడవదిగా వివిధ డినామినేషన్లు తీగెలని క్రీస్తు వర్ణింపజేయలేరు. ఏలయనగా ఆయన వ్యక్తిగత నామవాచకమగు "మీరు" అను మాటలను వినియోగించారు. "ద్రాక్షావల్లిని నేను **తీగెలు మీరు**" అని ఆయన చెప్పారు. మరల ఎవడైనను (ఏ మనుష్యుడైనను) నాయందు నిలిచియుండని యెడల వాడు (ఆ మనుష్యుడు) అని ఆయన చెప్పారు. ద్రాక్షావల్లి నుండి వచ్చిన తీగెలన్నియు ఆయన శిష్యులని యేసు పలికారు. క్రీస్తు యొక్క శిష్యులు "సంఘ శాఖ' యొక్క సభ్యులు కారు. ప్రజలే క్రీస్తు యొక్క తీగెలు లేక కొమ్మలు.

"నేను ఫలాని మతశాఖలో సభ్యుడనని" కొందరు చెబుతారు. "నాలో నిలిచి యుండుడి" యని క్రీస్తు చెప్పారు. డినామినేషన్లులలో సభ్యులు కాకుండా మొదటి శతాబ్దములో ప్రజలు క్రీస్తు సంఘ సభ్యులుగా ఉండగలిగిన యెడల, అప్పుడది సరియైతే ఇప్పుడెందుకు సరికాదు? ఈనాడు ప్రజలు క్రొత్త నిబంధనను విశ్వసించి విధేయత చూపిన యెడల అది వారిని క్రైస్తవులుగాను క్రీస్తు శరీరములో సభ్యులుగాను

మాత్రమే తయారుచేయును. క్షేమకరమైన మార్గదర్శిగా క్రొత్త నిబంధన యుండగా, తాను క్రైస్తవుడను, క్రైస్తవుడనుగా మాత్రమే యుందునని మానవుడు నిశ్చయించుకొన వలెను. అతడు ఏ డినామినేషన్‌కు చెందకుండా సత్యాన్నంతటిని విశ్వసించి విధేయత చూపగలడు. అతడు అప్పుడు ఏ డినామినేషన్‌కు చెందకుండా రక్షింపబడి పరలోకమునకు వెళ్ళగలడు.

**ఫలించాలంటే క్రీస్తులో యుండాలి :** ఒకడు ఫలములు ఫలించాలంటే క్రీస్తుతో ప్రాముఖ్య మైన సంబంధము కలిగి యుండాలి. తీగె యొక్క ఫలించు శక్తి ద్రాక్షావల్లితో దానికి గల సజీవ సంబంధముపై ఆధారపడియుంటాది. అందువలన, "నాలో ఫలింపని ప్రతి తీగెను ఆయన తీసి పారవేయును; ఫలించు ప్రతి తీగె మరి ఎక్కువగా ఫలింపవలెనని దానిలోని పనికిరాని తీగెలను తీసివేయును" అని క్రీస్తు చెప్పారు. మరల, "నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు" అని ఆయన చెప్పారు. మనము ధ్యానించుచున్న వాక్యభాగములో క్రీస్తు "నాలో" అను మాటను 6 సార్లు వినియోగించారు.

మానవుడు క్రీస్తులో నున్నప్పుడే దేవుని కొరకు ఫలములు ఫలిస్తాడు. ఒకడు నైతికంగా ఎంతటి పవిత్రుడైననూ క్రీస్తు నుండి వేరై రక్షణ పొందలేడు.

క్రీస్తులో ఏకము కాకముందు కొర్నేలి నైతికంగా మంచివాడే గానీ అతడు రక్షింప బడలేదు (అపో.కా. 10:1-3; 11:14). రక్షణ క్రీస్తులో ఉన్నది. గనుక క్రీస్తుకు వెలుపల ఆత్మీయ జీవము లేదు (2తిమోతి 2:10). "మరి ఎవని వలనను రక్షణ కలుగదు" అని పేతురు చెప్పాడు (అపో.కా. 4:12). కుమారునిలో జీవమున్నది (1యోహాను 5:11-12). "నేనే మార్గమును, సత్యమును జీవమును, నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడు" అని క్రీస్తు చెప్పారు (యోహాను 14:6).

క్రైస్తవులు కాని వారు క్రీస్తుకు వెలుపల యుండి క్షేమముగానే యున్నామనుకొనుచూ మోసపోవుచున్నారు. ద్రాక్షావల్లి నుండి వేరై తీగె ఫలములను ఫలించలేదు. క్రీస్తుతో సత్సంబంధము కలిగిన వారే ఫలములు ఫలించగలరు. అట్లయితే ఒకడు క్రీస్తులోనికెట్లు ప్రవేశిస్తాడు? పౌలు దానికి జవాబిచ్చాడు: "క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి ఏలాగు లేపబడెనో అలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు మనము బాప్తిస్మము

వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడా పాతిపెట్టబడితిమి” (రోమా 6:4). మరల, క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు” (గలతీ 3:27).

పై వచనమును బట్టి ఒకడు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందేవరకూ యోగ్యమైన ఫలములు ఫలించలేడని గ్రాహ్యమగుచున్నది. ఒకడు క్రీస్తులోనైనా వుంటాడు లేదా ఆయనకు వెలుపలనైనా వుంటాడు. మానవులను క్రీస్తులోనికి తెచ్చుటకు బాప్తిస్మము దేవుడు నిర్ణయించిన మార్గము.

క్రీస్తులో యుండుట అనగా ఆయన సంఘములో యుండుట అని బైబిలు బోధించు చున్నది. సంఘమను శరీరమునకు క్రీస్తు శిరస్సైయున్నాడని పౌలు చెప్పాడు (కొలస్స 1:18). సంఘమను శరీరము (ఎఫెసి 1:23). గనుక క్రీస్తులో నుండుట యనగా ఆయన శరీరమయిన సంఘములో నుండుటయే. ఒకడు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందినప్పుడు అతడు గత పాపముల నుండి రక్షింపబడి ప్రభువుచే సంఘముతో చేర్చబడతాడు (అపో.కా. 2:47). ఒకడు క్రీస్తులోను, ఆయన సంఘములోను యున్నాడనుటలో అతడొక డినామినేషన్‌లో యున్నాడనుట కాదు. సంఘము రక్షింపబడిన దేవుని కుటుంబము.

క్రీస్తులో యుండుట అనగా ఆయన సంఘములో యుండుటతో సమానము గనుకను, ఫలించాలంటే ఒకడు క్రీస్తులో యుండాలి గనుకను, క్రీస్తు సంఘములో లేనివాడు దేవుని మహిమ కొరకు ఫలములు ఫలించలేడు (ఎఫెసి 3:21).

**ఫలిస్తూ యుండాలంటే క్రీస్తులో నిలిచియుండాలి :** జీవము కొరకు, ఫలించుట కొరకు శిష్యుడు క్రీస్తులో నిలిచియుండాలి. నా యందు మీరును, మీ యందు నా మాటలును నిలిచియుండాలని క్రీస్తు చెప్పారు. క్రీస్తులోనికి ప్రవేశించుట మాత్రము కాదు గాని ఆయనలో నిలిచియుండాలి కూడా. “ఎవడు నా యందు నిలిచియుండునో, నేను ఎవని యందు నిలిచియుందునో వాడు బహుగా ఫలించును”. ఆయనలో నిలిచి యుండకపోతే, ఫలహీనత వలన పారవేయబడుట సంభవించును. “నాలో ఫలింపని ప్రతి తీగెను ఆయన తీసి పారవేయును” (యోహాను 15:2).

తీగె యొక్క ప్రయోజనం ఫలించడం. ఫలింపని తీగె నరికివేయబడును. తీగెకును ద్రాక్షావల్లికిని యున్న సంబంధమే క్రీస్తుకును, క్రైస్తవునికి ఉన్నందున, క్రీస్తునందున్న వాడు ఫలించని యెడల అతడు పారవేయబడును. “ఎవడైనను నాయందు నిలిచి

యుండని యెడల వాడు తీగె వలె బయట పారవేయబడి యెండిపోవును. మనుష్యులు అట్టి వాటిని ప్రోగుచేసి అగ్నిలో పారవేతురు అవి కాలిపోవును". గనుక ద్రాక్షావల్లిలో యున్న తీగె పారవేయబడును. ఫలింపని తీగె బయట పారవేయబడి యెండిపోగలదు.

ఫలింపని తీగెలు ఎట్లు పారవేయబడి, ఎండిపోయి కాల్చబడునో అట్లే క్రీస్తు నుండి వేరుచేయబడిన వారి గతి యుండును. కాలాంతమందు క్రీస్తు "తన దూతలను పంపును. వారాయన రాజ్యములో నుండి ఆటంకములగు సకలమైన వాటిని దుర్నీతి పరులను సమకూర్చి అగ్నిగుండములో పడవేయుదురు. అక్కడ ఏడ్పును, పండ్లు కొరుకుటయు ఉండును" (మత్తయి 13:41,42).

మార్పు నొంది, దేవుని బిడ్డయైన వాడు నిత్యము నాశనము కావచ్చునని దీని యర్థము. క్రైస్తవుడైనవాడు పతనము కాలేడని వాదించేవారు, అతడెన్నడు ద్రాక్షావల్లిలో లేడని అంగీకరించాలి. క్రైస్తవులు క్రీస్తులో నిలిచియుండాలని బోధించు నిమిత్తము పౌలు ఇశ్రాయేలీయుల నుండి మంచి పాఠాన్ని ఉపదేశించాడు. "దేవుడు స్వాభావికమైన కొమ్మలను విడిచిపెట్టని యెడల నిన్నును విడిచి పెట్టడు. కాబట్టి దేవుని అనుగ్రహమును, కాఠిన్యమును అనగా పడిపోయిన వారి మీద కాఠిన్యమును నీవు అనుగ్రహ ప్రాప్తుడవై నిలిచియున్న యెడల నీ మీద నున్న దేవుని అనుగ్రహము చూడుము. అట్లు నిలువని యెడల నీవును నరికివేయబడుదువు" (రోమా 11:21,22).

క్రైస్తవుడు పడిపోయి చివరకు నిత్యనాశనము కాగలడని లేఖనములు బోధించు చున్నవి. వీటిలో కొన్నిటిని గమనించుము. క్రీస్తులో నుండి బొత్తిగా వేరైపోయి కృపలో నుండి తొలగిపోయిన వారిని గూర్చి పౌలు ఈలాగు చెప్పాడు: "మీలో ధర్మ శాస్త్రము వలన నీతిమంతులని తీర్చబడు వారెవరో వారు క్రీస్తులో నుండి వేరుచేయ బడి యున్నారు. కృపలో నుండి తొలగిపోయియున్నారు" (గలతీ 5:4). తనను గూర్చి చెప్పుకొనుచు, ఒకవేళ ఇతరులకు ప్రకటించిన తరువాత నేను భ్రష్టుడనై పోదునేమో అని నా శరీరమును పగలగొట్టి దానిని లోపరచుకొనుచున్నాను" అని పౌలు చెప్పాడు (1కొరింథీ 9:27). అంతేకాదు, పౌలు మిగిలిన క్రైస్తవులను కూడా వారు పడిపోకుండు నట్లు హెచ్చరించాడు. "తాను నిలుచుచున్నానని తలంచుకొనువాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెను (1కొరింథీ 10:12). ఒకడు పడిపోయే ప్రమాదము లేకపోతే ఈ హెచ్చరిక ఎందుకు?

క్రైస్తవులు దూతల కంటే భద్రముగా యున్నారా? దేవదూతలు పాపము చేసారని పేతురు చెప్పాడు : "దేవదూతలు పాపము చేసినప్పుడు దేవుడు వారిని విడిచిపెట్టక, పాతాళ లోకమందలి కటిక చీకటి గల బిలములోనికి త్రోసి తీర్పుకు కావలిలో ఉంచబడుటకు వారిని అప్పగించెను" (2పేతురు 2:4). లవొదికయ సంఘములో నులివెచ్చగా ఉన్నావు గనుక నేను నిన్ను నా నోట నుండి ఉమ్మివేయ నుద్దేశించుచున్నాను" అని ప్రభువు చెప్పారు (ప్రకటన 3:16). మరల, "జయించువాడు అలాగున తెల్లని వస్త్రములు ధరించుకొనును; జీవగ్రంథములో నుండి అతని పేరెంత మాత్రమును తుడుపు పెట్టక... అతని పేరు ఒప్పుకొందునని" ప్రభువు చెప్పుచున్నారు (ప్రకటన 3:5). ఒకని పేరు జీవగ్రంథములో ఎన్నడు లేకపోతే అది తుడుపు పెట్టబడదు. ఒకడు గత పాపముల నుండి రక్షింపబడక పోతే అ తని పేరు జీవగ్రంథములో ప్రవేశించదు. రక్షింపబడిన వాని పేరు ఆ గ్రంథములో ఎన్నడు ఉండదు. అయితే జయించని వారి పేర్లు ఆ గ్రంథము నుండి తుడుపు పెట్టబడునని ప్రభువు చెప్పుచున్నారు. అట్టివారు తీర్పులో నిత్య నాశనమొందుదురు. "ఎవని పేరైనను జీవగ్రంథమందు వ్రాయబడినట్లు కనబడని యెడల వాడు అగ్నిగుండములో పడవేయబడెను" (ప్రకటన 20:15). "యెవడు నా యెదుట పాపము చేసెనో వాని నా గ్రంథములో నుండి తుడిచివేయుదునని" యెహోవా దేవుడు మోషేతో అన్నాడు (నిర్గమ. 32:33).

విశ్వాసియైనవాడు విశ్వాస భ్రష్టుడు కాగలడని (1తిమోతి 4:1). విశ్వాస విషయమై ఓడ బద్దలైనవాని వలె కాగలడని (1తిమోతి 1:19). విశ్వాసము చెరుపుకోగలడని లేఖనములు బోధించుచున్నవి (2తిమోతి 2:18). అందువలననే మరణ పర్యంతము నమ్మకముగా యుండుము: నేను నీకు జీవకిరీట మిచ్చెదనని" బైబిలు చెప్పుచున్నది (ప్రకటన 2:10).

**క్రీస్తులో నిలిచియుండాలంటే విధేయత అవుసరం :** ఆత్మీయ ద్రాక్షావల్లి యగు క్రీస్తులో విధేయత చూపిస్తూ యుంటే గాని ఎవడును నిలిచియుండలేడు. "నాయందు మీరును, మీయందు నా మాటలును నిలిచి యుండిన యెడల మీకేది యిష్టమో అడుగుడి; అది మీకు అనుగ్రహింపబడునని" యేసు చెప్పారు (యోహాను 15:7). గనుక క్రీస్తు యొక్క మాటలకు లోబడుట ద్వారా ఒకడు, క్రీస్తులో నిలిచియుండును. నమ్మకమైన విధేయత వలన ఒకడు క్రీస్తులో నిలిచియుండును. "నేను నా తండ్రి ఆజ్ఞలు గైకొని

ఆయన ప్రేమ యందు నిలిచియున్న ప్రకారము మీరును నా ఆజ్ఞలను గైకొనిన యెడల నా ప్రేమయందు నిలిచియుందురు" అని యేసు చెప్పారు (యోహాను 19:10). "... కృపా సహితముగా మీ హృదయములలో దేవునిని గూర్చి గానము చేయుచు సమస్త విధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి" యని పౌలు క్రైస్తవులను హెచ్చరించాడు (కొలస్స 3:16).


ఒకడు క్రీస్తులో నిలిచియుంటేనే అతని ప్రార్థనలంగీకరించబడును. ఎవనిలో దేవుని వాక్యము నివసిస్తూ యుంటాదో అతని ప్రార్థనలకు జవాబు దొరుకును (యాకోబు 5:16). "మనమాయన ఆజ్ఞలను గైకొనుచు ఆయన దృష్టికి ఇష్టమైనవి చేయుచున్నాము గనుక, మనమేమి అడిగినను అది ఆయన వలన మనకు దొరుకును" (1యోహాను 3:22). గాని "ధర్మశాస్త్రము వినబడకుండ చెవిని తొలగించుకొనువాని ప్రార్థన హేయము" (సామెతలు 28:9). "ప్రభువు కన్నులు నీతిమంతుల మీదను, ఆయన చెవులు వారి ప్రార్థనల వైపునకు ఉన్నవి గాని ప్రభువు ముఖము కీడు చేయు వారికి విరోధముగా ఉన్నది" (1పేతురు 3:12).

**ఫలదాయకమైన జీవితము వలన దేవుడు మహిమ పరచబడును :** క్రైస్తవులందరు ఫలములను ఫలించుట వలన దేవుని మహిమపర్చుదురు. "మీరు బహుగా ఫలించుట వలన నా తండ్రి మహిమపరచబడునని" యేసు అన్నారు (యోహాను 15:8). తన బిడ్డలు ఆత్మీయ ఫలములను ఫలించాలని అపో. పౌలు ఇట్లు చెప్పారు "ఆత్మ ఫలమే మనగా ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచి తనము, విశ్వాసము, సాత్వికము, ఆశా నిగ్రహము; ఇట్టివాటికి విరోధమైన నియ మము ఏదియులేదు" (గలతీ 5:22,23). క్రైస్తవులు నమ్మకముగాను, ఆసక్తిపరులు గాను, వినయులుగాను, ప్రతిష్టించుకొనిన వారుగాను, విధేయత చూపుచు ప్రభువు కార్యా భివృద్ధి యందు ఎప్పటికిని ఆసక్తులైయుండాలి (1కొరింథీ 15:18).

**సంగ్రహము :** యోహాను 15:1–8లో చెప్పబడిన సుందర దృశ్యము క్రీస్తుకును ఆయన శిష్యులకును ఉన్న అత్యంత సన్నిహిత సంబంధమును చూపుచున్నది. దానిలో ఏడు పాఠములు గమనించుము.

1. దేవుడు ద్రాక్షావల్లి యజమాని.
2. ద్రాక్షావల్లి దాని తీగెలకు ఉన్న సంబంధము యెట్టిదో క్రీస్తుకు ఆయన శిష్యులకు ఉన్న సంబంధము అట్టిది.
3. ఆయా డినామినేషన్లు సంఘము యొక్క శాఖలు కావు.
4. ఎవడైనను ఫలములు ఫలించాలంటే క్రీస్తుతో ప్రాముఖ్యమైన సంబంధమును కలిగియుండాలి.
5. జీవము కొరకు ఫలము కొరకు శిష్యుడు క్రీస్తులోనే యుండాలి.
6. విధేయత చూపుచు యుంటేనే గాని ఎవడును క్రీస్తులో నిలచి యుండలేడు మరియు
7. ఫలములు ఫలించుట ద్వారా క్రైస్తవులు దేవుని మహిమపరతురు. నమ్మకమైన క్రైస్తవునిగా యుండుట కంటే శ్రేష్ఠమైన, ఆనందదాయకమైన, సంపూర్ణమైన జీవితం మరొకటి లేదు.

*– పెర్రీ కోతమ్*



# GOSPEL PREACHING ON TELEVISION & RADIO

**Telugu** :
Subhavartha Channel Sunday 6.00 p.m.
NIREEKSHANA Channel every Tuesday 3:00 p.m.
and every Wednesday at 7:30 a.m.
Aradhana Channel every Saturday 6:30 a.m.
Kanthi Channel : Everyday at 6:30 a.m. & 3:30 p.m.
Youtube & Facebook : 24 hrs. daily
click on : Satyavani Church of Christ
Speakers : Ricky, Ronnie & Joshua Gootam

**Hindi** :
Shubhasandesh Channel Sunday & Tuesday 7.00-7:30 p.m.
Every Friday night 8:00 to 8:30 p.m.
Speakers : Francis, Vinay & Sunny David
P.O. Box. 3815, New Delhi - 110049

**Malayalam** :
Jai Hind Channel Saturday 6.00-6:30 a.m.
Speaker : P.K. Varghese

**Tamil** :
Tamilan T.V. Tuesday 9.30 - 9.45 p.m
Sunday 6:45 - 7:00 p.m.
Holy Cross T.V. Sunday 6.30 - 6.45 a.m. (Only in Puducherry)
King of Glory T.V. Sunday 6.15 - 6.30 a.m. (in Tirunelveli Dist)
Speakers : Philemon & Kingsley
Nambikkal T.V. Tuesday 6:30 - 7.00 a.m, Friday 7.30 - 8 a.m.
Speaker : Rajanayagam
Nambikkal T.V. Saturday 8.00 - 8:30 p.m.
Joy TV Wednesday 6:00 - 6.30 p.m.
Heaven TV Sunday 6:30 - 7:00 p.m.
Speaker : Arjunan

**TAMIL RADIO PROGRAMS FROM SRI LANKA RADIO**
**Sunday to Wednesday 5.30 - 5.45 p.m.**
**Speakers : Douglas & P.R. Swamy**
**Saturday 5.30 - 5.45 p.m., Speakers : Arjunan**

Please write to these addresses for
Bible correspondence courses, Magazines,
and other Christian Literature in your language.

All of these Programmes are sponsored
by
CHURCH OF CHRIST

Sharon KKD